www.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

సోమవారం 14- 4 - 2025 | సంపుటి : 21 | సంచిక : 207 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## అంతా మీ చేతుల్లోనే..

**మాజీ మంత్రి కేటీఆర్**



తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి లాంటి మోసపూరిత నేతను నమ్మి తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర ప్రజల చేతిలో చిప్ప పెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు.. ఆదివారం మల్కాజిగిరిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

2వ పేజీలో..

TV3 CHANNEL

ట్రాఫిక్ పోలీసుల అత్యుత్సాహం..

## నిండు ప్రాణం బలి

3లో.

## 30 రోజుల్లో దేశాన్ని వీడండి..

**అమెరికా హెచ్చరిక**




**వాషింగ్టన్, (నినాదం):** అమెరికాలో ఎక్కువకాలం నివసిస్తున్న విదేశీ జాతీయులు తప్పనిసరిగా ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకోవాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూ రిటీ హెచ్చరికలు జారీ చేసింది. "అమె రికాలో 30 రోజులకు మించి నివసిస్తున్న వారు కచ్చితంగా ఫెడరల్ గవర్నమెంట్ వద్ద రిజిస్టర్ చేయించుకోవాలి. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే.. నేరం కింద పరిగణించి అపరాధ రుసుం, జైలు శిక్షలు విధిస్తారు. అందుకే ఇప్పుడే సొంతంగా వెళ్లి పోండి" అని ఎక్స్‌లో సందేశం ఉంచింది. "సొంతంగా అమెరికాను వీడటమే ఉత్తమమైన మార్గం. మీ సామాను సర్దుకొని విమానం ఎక్కండి. మీకు ఎటువంటి నేర నేపథ్యం లేకపోతే అమెరికాలో సంపాదించుకొన్న సొమ్మును దాచుకొని బయల్దేరండి" అని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ వెల్లడించింది.

2

## పండగ వేళ..

### విరుచుకుపడ్డ రష్యా.. 20 మందికిపైగా మృతి!



**ఉక్రెయిన్:** ఉక్రెయిన్ పై రష్యా మరోసారి విరుచుకుపడింది. సుమీ నగరంపై జరిపిన క్షిపణుల దాడిలో 20 మందికిపైగా మృతి చెందారు. స్థానిక తాత్కాలిక మేయర్ ఆర్టెమ్ కొబ్జార్ ఈ వివరాలను వెల్లడించారు. మట్టల ఆదివారం సందర్భంగా స్థానికులంతా ఒకచోట చేరిన వేళ రెండు క్షిపణి దాడులు జరిగాయని తెలిపారు. పండగ వేళ మహా విషాదం చోటుచేసుకుందని సామాజిక

2

తితిదేపై వైకాపా నేత

## భూమన అసత్య ప్రచారం

హోంమంత్రి అనిత

5



మంగళగిరి ప్రజల ప్రేమను

## ఎప్పటికీ మరిచిపోలేను

**మంత్రి లోకేశ్**



అమరావతి: మంగళగిరిలో ఏడాదిలో 3 వేల మందికి ఇంటి పట్టాలు ఇచ్చినట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 'మన ఇల్లు- మన లోకేశ్' తొలి దశ చివరి రోజు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇక్కడి పేదలకు రూ.వెయ్యి కోట్ల విలువైన భూమి ఇచ్చినట్లు చెప్పారు. ఈ ప్రాంత ప్రజల ప్రేమను ఎప్పటికీ మరిచిపోలేనన్నారు. మంగళగిరి.. అన్ని రంగాల్లో ముందుండేలా చూసే బాధ్యత తనదని పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మిస్తామన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము సొంత నిధులతో 26 కార్యక్రమాలు చేపట్టామని గుర్తుచేశారు.

"మంగళగిరి అభివృద్ధికి తీసుకొచ్చే జీవోలు రాష్ట్రమంతటికీ పనికొస్తున్నాయి. మంగళగిరి-తెనాలి మధ్య పీపీపీ మోడ్‌లో తొలి 4 లేన్ల రోడ్డు నిర్మించనున్నాం. ఇక్కడ కృష్ణా నది వెంట రూ.300 కోట్లతో రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేయనున్నాం. త్వరలోనే మహానాడు కాలనీ రిటైనింగ్ వాల్ పనులు ప్రారంభిస్తాం. జూన్ నుంచి భూగర్భ డ్రైనేజ్, గ్యాస్, విద్యుత్ ప్రాజెక్టు పనులు చేపడతాం. ఇళ్ల పట్టాలకు

## గోరంట్లను అలా ఎలా వదిలేశారు



**అమరావతి, (నినాదం):** పోలీసు సిబ్బందిపై దాడికి పాల్పడిన కేసులో నిందితుడు, వైకాపా మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను శుక్రవారం గుంటూరు కోర్టులో హాజరుపరిచే సమయంలో కొందరు పోలీసులు వ్యవహరించిన తీరుపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. దీనిపై విచారణకు గుంటూరు సౌత్ డీఎస్పీ భానోదయను నియమించారు. మాధవ్‌ను జీజీహెచ్‌లో వైద్య పరీక్షలకు తీసుకెళ్లినప్పుడు అక్కడ ఆయన ఫోన్‌లో మాట్లాడినా బందోబస్తు సిబ్బంది అభ్యంతరం చెప్పలేదు. మీడియా ముందు ప్రవేశపెట్టేందుకు ముసుగు వేసుకోవటానికి నిరాకరించి తనకే ముసుగు వేస్తారా? అంటూ పోలీసులపై కన్నెర్ర చేశారు. కోర్టు వద్ద పోలీసు వాహనంలోంచి దిగి నేరుగా న్యాయస్థానంలోకి వెళ్లిపోయారు. ఇవన్నీ పోలీసుల వైఫల్యమేనని ఉన్నతాధికారులు ప్రాథమికంగా నిర్ధారించుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ రోజు బందోబస్తు విధుల్లో ఉన్న సీఐ, ఎస్సైలు, సిబ్బంది నుంచి డీఎస్పీ భానోదయ వాంగ్మూలాలు నమోదు చేశారు.



కస్టడీలో ఉన్న వ్యక్తికి మరో వైకాపా నాయకుడు ఫోన్ తీసుకొచ్చి ఇచ్చినా అక్క డున్న పోలీసులు పట్టించుకో కపోవడానికి కారణాలేంటి? ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారో ఆరా తీశారు. మాజీ సీఎం జగన్ సతీమణి భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్‌కుమార్‌ను పోలీసులు గురువారం అరెస్టు చేసి ముఖానికి ముసుగు వేసి మీడియా ముందు హాజరుపరచగా.. ఎస్పీ సతీష్‌కుమార్ వివరాలు వెల్లడించారు. మాధవ్‌ను మీడియాకు చూపకుండానే రిమాండ్ చేయడంపై

➤ 2వ పేజీలో..

ఢిల్లీ సీఎం భర్త అనధికారికంగా

## ప్రభుత్వాన్ని నడుపుతున్నారు..

అతిశీ ఆరోపణలు

02



**న్యూఢిల్లీ, (నినాదం):** ముఖ్యమంత్రి రేఖాగుప్తా భర్త మనీశ్ గుప్తాపై ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మాజీ సీఎం అతిశీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన అనధికారికంగా ప్రభుత్వాన్ని నడుపుతు న్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు అధికారులతో సమావేశమైన ఫొటోను అతిశీ ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

## మందు బాబులకు పర్మిట్ రూమ్

రోడ్డుపైన.. ఇళ్లు.. చేల వద్ద మద్యపానం

స్థానికులు, అధికారుల నుంచి అభ్యంతరం

మందుబాబుల అవస్థలు

ముందుగా గ్రామాల్లో సిట్టింగ్ రూమ్

తర్వాత పట్టణాల్లో ఏర్పాటు



**అమరావతి, (నినాదం):** మందు బాబులకు మందు తాగడమే పెద్ద సమస్య. వైన్ షాపులో దర్జాగా కొనుగోలు చేస్తారు. అక్కడ తాగడానికి నిబంధనలు అడ్డం. రోడ్డు పక్కనో.. చేల వద్దనో తాగుదామంటే బహిరంగ మద్యపానం నేరం. మందు బాబులకు ఇక ఇలాంటి అవస్థలు ఉండవు. మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూమ్‌లో దర్జాగా పెగ్ బిగించవచ్చు. ప్రభుత్వ అనుమతితో పర్మిట్ రూమ్‌లకు రంగం సిద్ధమైంది. త్వరలో అందుబాటులోకి రానున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. భీమవరం : మద్యం షాపుల వద్ద పర్మిట్ రూమ్‌లు లేకపోవడం వల్ల మందుబాబులు ఇబ్బందులు పడుతున్నారు. మద్యం కొనుగోలు చేసి రోడ్డు పక్కన, పంట పొలాలు, నివాసాల మధ్యలో సేవిస్తూ స్థానికులను ఇబ్బందులకు గురిచేయడం సర్వసాధారణంగా మారింది. కొన్ని మద్యం దుకాణాల్లో నిబంధనలకు వ్యతిరేకంగా పర్మిట్ రూమ్‌లు నిర్వహిస్తున్నా మందు బాబులకు ఇబ్బందులు తప్పడం లేదు. మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూమ్‌లకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. గత ప్రభుత్వం కూడా సిటింగ్ రూమ్‌లు లేకపోవడం, నాసిరకం మద్యం విక్రయా లతో చాలా మంది అనారోగ్యం పాలయ్యారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం క్వాలిటీ మద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినప్పటికీ సిటింగ్ రూమ్‌లు లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నా మని మందుబాబులు వాపోతున్నారు.

2లో..

. సిటింగ్ రూమ్‌లు లేక పోవడంతో మద్యం కొనుగోళ్లపైనా ప్రభావం చూపుతోంది. ప్రభుత్వం ఆదాయం కోల్పోతుందని అధికారులు చెబుతున్నారు. సిటింగ్ రూమ్‌లు ఇస్తే మద్యం అమ్మకాలు ఇంకా పెరిగే అవకాశం ఉంటుందని కూడా చెబుతున్నారు.

జిల్లాలో 193 మద్యం దుకాణాలు

జిల్లాలో 193 మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. వేలంద్వారా మద్యం దుకాణాల లైసెన్సులు కేటాయించారు. అప్పట్లోనే సిట్టింగ్ రూమ్‌లకు పర్మిషన్ ఇచ్చి ఉంటే జిల్లాలో సుమారు రూ.10 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చేదని తెలుస్తుంది. దుకాణానికి వచ్చి సిటింగ్ రూమ్‌ల ఏర్పాటుకు రూ.5 లక్షలు ధరగా గతంలోనే ప్రభుత్వం నిర్ణయించింది. కానీ సిటింగ్ రూమ్‌లు ఇవ్వడానికి సంశయించారు. కానీ మందుబాబుల్లో వ్యతిరేకతతోపాటు మద్యం అమ్మకాలు మందకొడిగా సాగడంతో గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. కొద్దిరోజుల్లోనే సిటింగ్ రూమ్‌ల ఏర్పాటుకు ప్రయత్నాలు శరవేగంగా సాగుతున్నాయి.

బార్ యజమానుల వ్యతిరేకత

మద్యం దుకాణాల వద్ద సిటింగ్ రూమ్‌లు ఏర్పాటు చేస్తే బార్‌కు వచ్చేవారి సంఖ్య తగ్గుతుందని బార్ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం దుకాణాల్లో ధర తక్కువ ఉండడంతోపాటు తినుబండారాలు అందుబాటులో ఉండడం వల్ల బార్ల వైపు

➤ 2వ పేజీలో..

## ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా..

### సీఎం చంద్రబాబు భరోసా

02



**అమరావతి, (నినాదం):** గత ప్రభుత్వ బాధితుడైన ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటామని, ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు మార్గం చూపిస్తామని టీడీపీ శ్రేణులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. పల్నాడు జిల్లా , మాచర్ల నియోజకవర్గం , ఆత్మకూరు గ్రామానికి చెందిన ఎస్సీ కుటుంబాలు ఉండవల్లి నివాసంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో ఆదివారం సీఎం చంద్రబాబుని కలిశారు. వీరంతా వైసీపీ ప్రభుత్వం లో పార్టీకి అండగా ఉంటూ వైసీపీ నేతల

## వక్ఫ్‌పై బెంగాల్‌లో ఘర్షణలు..

### ముగ్గురి మృతి

ముర్షిదాబాద్‌లో కాలిపోయిన బస్సు



**కోల్‌కతా, (నినాదం):** వక్ఫ్ (సవరణ) చట్టంపై పశ్చిమ బెంగాల్‌లో పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పలుచోట్ల ఇవి హింసాత్మ కంగా మారాయి. ముస్లింల ఆధిపత్య ముర్షిదాబాద్ జిల్లాలో పరిస్థితి తీవ్రంగా ఉంది. అక్కడ ఇద్దరు ప్రాణాలు కోల్పో యారు. వీరిద్దరూ తండ్రీకొడుకులు. గుర్తుతెలియని వ్యక్తులు తమ ఇంట్లోకి చొరబడి, అన్నీ దోచుకుని, వెళ్లిపోయేముందు వీరిని పొడిచి చంపారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. మరో ఘటనలో సజూర్‌మోరె వద్ద 21 ఏళ్ల యువకుడు తుపాకీ కాల్పుల్లో గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు.

2

వనజీవి రామయ్య జీవితం

## స్ఫూర్తిదాయకం

**మంత్రి పొంగులేటి**

06

బిల్డర్ల సమస్యలు పరిష్కరించేందుకు

## సిద్ధంగా ఉన్నాం..

### మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



**నిర్మాణ రంగం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. బిల్డర్ల సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.ఆదివారం నిర్వహించిన 'సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్' వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఉత్తమ్ హాజరయ్యారు. పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు.**

**- హైదరాబాద్,(నినాదం)**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "హైదరాబాద్ అభివృద్ధికి బిల్డర్లు కృషి చేయాలి. నగరంలో మౌలిక సదుపా యాల కల్పనకు కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఔటర్ రింగ్‌రోడ్డు, కృష్ణా-గోదావరి జలాల తరలింపు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అయ్యాయి. ఈఅభివృద్ధిని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకు పోతుంది. ప్రజారవాణా కోసం మెట్రోను అభివృద్ధి చేస్తున్నాం. హైదరా బాద్‌ను మరో సిలికాన్ వ్యాలీగా తీర్చిదిద్దుతాం. పెట్టుబడులకు అనుకూలంగా ఫ్యూచర్ సిటీని తీసుకొస్తున్నాం. మూసీ ప్రక్షాళన చేపట్టి పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్‌కు మేం మరింత భరోసా ఇస్తున్నాం. మరింత లాభాలు వచ్చేలా అభివృద్ధి చేస్తాం. పెట్టుబడులు వస్తున్నాయి.. మరిన్ని భవనాలు నిర్మించండి. ప్రభుత్వంలో బిల్డర్స్ ఎప్పటికీ భాగస్వాములుగానే ఉంటారు. ప్రభుత్వ అభివృద్ధిలో మీ పాత్ర ఎప్పటికీ ఉంటుంది. ప్రజా ప్రభుత్వం వెన్నుదన్నుగా ఉంటుంది" అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.



బాణసంచా తయారీ కేంద్రంలో

## అగ్నిప్రమాదం..

### 8మంది మృతి..ఆరుగురికి తీవ్ర గాయాలు

**అనకాపల్లి, (నినాదం):** అనకాపల్లి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణసంచా తయారీ కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం సంభవించడంతో ఎనిమిది మంది మృతి చెందారు. ఈ ఘటనలో మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితుల్లో ఎక్కువమంది తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటకు చెందినవారు ఎక్కువమంది ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు.

**మృతుల కుటుంబాలకు రూ.15లక్షల పరిహారం**

5లో..

**మృతుల వివరాలు ఇవీ..**

మృతి చెందిన వారిలో అప్పికొండ తాతబాబు (50), సంగరాతి గోవింద్ (45),దాడి రామలక్ష్మి (38), దేవర నిర్మల (36), పురం పాప (40), గుంపిన వేణుబాబు (40), శానవెల్లి బాబురావు(56) చదలవాడ మనోహర్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వీరంతా బాణాసంచా తయారీ కేంద్రంలో కూలి పనికి వచ్చినట్లు తెలుస్తోంది. ఘటనా స్థలిని అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్ పరిశీలించారు. క్షతగాత్రుల కుటుంబాలకు ధైర్యం చెప్పారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయన.. క్షతగాత్రులను మెరుగైన చికిత్సకోసం కేజీహెచ్‌కు తరలించాలని

2లో..

అభివృద్ధి పైసలన్నీ

## కేంద్రానివే

2లో..



- ఇన్నాళ్లు మంచి బియ్యం ఇయ్యకుండా ప్రజలను మోసం చేసింది మీరు కాదా
- కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్ లో కేంద్ర లబ్దిదారులతో భేటీ
- ఊరంతా తిరుగుతూ కేంద్ర పథకాలను వివరించిన బండి సంజయ్

## అవినీతి క్యాన్సర్ లాంటిది

**జర్నలిస్టులు అవినీతిపై కలం ఎక్కుపెట్టాలి**

**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ**

3లో..

# వెయ్యి మంది యువతతో అక్కడి నుంచే పాదయాత్ర

హైదరాబాద్, (నినాదం): మీకు ఉద్యోగాలు వచ్చాయి కానీ నిరుద్యోగులకు ఎందుకు రాలేదు అని కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశ్నించారు. యువ, విద్యార్థి సన్నాహక సమావేశంలో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన.. గులాబీ జెండాకు గుండె గులాబీలు, యువ విద్యార్థులేనని అన్నారు. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు బోగస్ అని, ఆరు వేల ఉద్యోగాలు కూడా భర్తీ చెయ్యకుండా 55 వేల ఉద్యోగాలు భర్తీ అని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

2లక్షల ఉద్యోగాలు ఇస్తా అని నిరుద్యోగ యువతను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ.. కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ చూపి నిరుద్యోగులను వాడుకొని వదిలిపెట్టారని వ్యాఖ్యానించారు. ఎన్నికలు అయిపోయాక కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల గుండెల మీద తన్నుతున్నది అని, ఓడ దాటే దాకా ఓడ మలన్న ఓడ దాటిన



తర్వాత బోడి మల్లన్న అన్నట్లు ఉంది కాంగ్రెస్ తీరు అని దుయ్యబట్టారు. ఆనాడు నిరుద్యోగుల కోసం ప్రొఫెసర్ కోదండరాం , రియాజ్ , బాల్మూరి వెంకట్ ), మురళి , రేవంత్ రెడ్డి అశోక్ నగర్ లో కోచింగ్ సెంటర్లు చుట్టూ తిరిగారు.. బస్సు యాత్రలు చేశారని గుర్తు చేశారు.

అంతేగాక రాహుల్ గాంధీ ని అశోక్ నగర్ కు తీసుకొచ్చి ప్రామిస్ లు చేయించారని, వారికి మాత్రం ఉద్యోగాలు వచ్చాయి.. నిరుద్యోగులకు రాలేదని, ఈ రోజు ఎందుకు మీ గొంతులు మూగబోయాయి అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్ కు వచ్చి రెండు లక్షల ఉద్యోగాలు ఏడాదిలో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని, 15 నెలలు పూర్తి అయినా ఎందుకు జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వలేదని అడిగారు. రాహుల్ గాంధీకి నిరుద్యోగుల బాధలు కనపడడం లేదా వినపడడం లేదా? నిరుద్యోగ భృతి ఉట్టి మాటే అయ్యిందా అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక పార్టీ కి యువత కీలకమని, సిద్దిపేట నుండి పార్టీ రజతోత్సవ సభకు వెయ్యి మంది యువత, విద్యార్థులతో పాదయాత్ర చేస్తామని అన్నారు. సిద్దిపేట నుండి చేసే పాదయాత్ర సిద్దిపేట 25ఏళ్ల గులాబీ జెండాకు స్ఫూర్తి అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

## 30 రోజుల్లో దేశాన్ని వీడండి..

ఇలాంటి వారు విమాన టికెట్ సొమ్మును భరించలేకపోతే.. రాయితీ ఇచ్చేందుకు అమెరికా ఏర్పాట్లు చేసింది. ఈ నిబంధనలు పాటించకపోతే తక్షణమే దేశం నుంచి పంపిచేస్తామని పేర్కొంది. అంతేకాదు.. ఫైనల్ ఆర్డర్ అందుకొన్న వారు ఒక్క రోజు అధికంగా ఉంటే రోజుకు 998 డాలర్ల ఫైన్, సొంతంగా వెళ్లిపోకపోతే 1,000 నుంచి 5000 డాలర్ల ఫైన్ విధించనున్నారు. జైలు శిక్షను కూడా విధించే అవకాశం ఉందని. వారికి భవిష్యత్తులో చట్టపరమైన మార్గంలో కూడా అమెరికాలోకి ప్రవేశం లభించదని చెప్పింది. ఈ నిర్ణయం నేరుగా హెచ్1బీ, విద్యార్థి పర్మిట్లపై ఉండేవారికి వర్తించదు. కానీ, సరైన అనుమతులు లేకుండా అమెరికాలో ఉండిపోయే వారిపై మాత్రం దీనిని కచ్చితంగా అమలు చేయనున్నారు. ఎవరైనా హెచ్1బీ వీసాపై వచ్చి ఉద్యోగం కోల్పోతే.. వారు నిర్ణీత సమయం దాటి అమెరికాలో ఉంటే మాత్రం చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. విద్యార్థి, హెచ్1బీ వీసాదారులు అమెరికా చట్టాలు సూచించిన అన్ని నిబంధనలు కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది.

## బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం..

ఆదేశించారు. కోటవురట్ల మండల కేంద్రానికి మూడు కి.మీల దూరంలో ఈ విషాదం చోటుచేసుకుంది. తారాజువ్వల తయారీకి పేరొందిన ఈ కర్మాగారంలో బాణసంచా తయారు చేస్తున్న సమయంలో భారీ పేలుడు చోటుచేసుకుంది. ఈ పేలుడు ధాటికి నిర్మాణం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. క్షతగాత్రుల్లో ఒకరిద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఘటనా స్థలం వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పేలుడు సమయంలో పరిశ్రమలో 15మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది, ఈ ఘటనపై కలెక్టర్ విజయకృష్ణన్ విచారణకు ఆదేశించారు.

**సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి**
కోటవురట్ల మండలంలో విషాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హోంమంత్రి అనిత, కలెక్టర్, ఎస్పీలతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. బాధితుల ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని సీఎంకు అధికారులు వివరిం చారు. మరోవైపు, ఈ ఘటనపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని నర్సీపట్నం ఆర్డీవోను ఆదేశించారు. నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిని ఆయన అప్రమత్తం చేశారు. బెడ్లు, వెంటిలేటర్లు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

**పవన్ తీవ్ర విచారం**
కోటవురట్ల ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. హోంమంత్రి అనితతో ఫోన్‌లో మాట్లాడి ఈ ఘటనపై ఆరా తీశారు. పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన హోంమంత్రి అనిత**
బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు ఘటనపై ఏపీ హోంమంత్రి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అగ్ని మాపక సిబ్బందిని ఆమె అప్రమత్తం చేశారు. బాణసంచా పరిశ్రమ వద్దకు బయల్దేరిన ఆమె.. ఘటనాస్థలాన్ని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి లోకేశ్**
బాణసంచా పరిశ్రమలోఅగ్నిప్రమాదం ఘటనపై మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించడం దురదృష్టకరమన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలన్న ఆయన.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలి పారు.

## కాలయాపన ఇంకెన్నాళ్లు?..

హైదరాబాద్,(నినాదం)ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యల్లో పురోగతి లేదని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రమాదం జరిగి 50 రోజులైనా ప్రభుత్వ నిర్లక్ష్యం బాధాకరమని.. టన్నెల్ వద్ద కుటుంబ సభ్యుల ఆవేదన అరణ్య రోదనగా మిగిలిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం 8 మంది కుటుంబాల్లో విషాదం నింపిందని చెప్పారు. బాధితులను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. "కాంగ్రెస్ నాయకులు పబ్లిసిటీ కోసం టన్నెల్ వద్దకు వెళ్లి రావడం తప్ప ఇప్పటి వరకు చేసిందేం లేదు. ఒకసారి సమీక్ష చేయడం తప్ప చిత్తశుద్ధితో పరిష్కార మార్గం కోసం ప్రయత్నించింది లేదు. సహాయక బృందాలను సమన్వయం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. నిర్ణయాలు తీసుకోవడంలో తీవ్ర ఆలస్యం జరిగింది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి చరిత్రలో నిలిచిపోయే అప్రతిష్ఠ. ఇంకెన్ని రోజులు కాల యాపన చేస్తారు? లోపల చిక్కుకున్న ఆరుగురి పరిస్థితేం టి? కూటి కోసం, కూలీ కోసం తెలంగాణకు వచ్చి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను రాష్ట్ర ప్రభు త్వం ఆదుకోవాలి. తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యు లకు అండగా నిలవాలి. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరపాలి. వాస్తవాలను రాష్ట్ర ప్రభుత్వం బయటపెట్టాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## పండగ వేళ..

మాధ్యమాల వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ మౌలిక సదుపాయాలపై దాడుల నిలిపివేతకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిన తాత్కాలిక ఒప్పందాన్ని ఉల్లంఘించారని రష్యా, ఉక్రెయిన్ అగ్ర దౌత్యవేత్తలు పరస్పరం ఆరోపించుకున్న వేళ దాడులు చోటుచేసుకున్నాయి. బెర్లిన్‌లా విభజిద్దామా.. ఉక్రెయిన్‌పై అమెరికా ప్రతిపాదన సుమీ నగరంపై దాడులను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా ఖండించారు. సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకున్నారని, ఈ దాడుల్లో నివాస భవనాలు, విద్యాసంస్థలు, కార్లు వంటివి ధ్వంసమయ్యాయని మండిపడ్డారు. పదుల సంఖ్యలో పౌరులు మృతి చెందారని చెప్పారు. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు స్పందించాలని డిమాండ్ చేశారు. మాస్కో సరిగ్గా ఇటువంటి ఉగ్రచర్యలనే కోరుకుంటోందని, యుద్ధాన్ని లాగుతోందని ఆరోపించారు. రష్యాపై ఒత్తిడి లేకుండా.. శాంతి స్థాపన అసాధ్యమన్నారు. మాస్కో విషయంలో చర్చలు ఎప్పుడూ క్షిపణులు, వైమానిక దాడులను నిలువరించలేకపోయాయని, ఓ ఉగ్రవాదితో ఏ విధంగా వ్యవహరిస్తారో.. రష్యా పట్ల అటువంటి వైఖరి అవసరమన్నారు.

## భూభారతి చట్టం, పోర్టల్ 14న జాతికి అంకితం

తన జన్మ ధన్యమైందన్నారు.

రాష్ట్రంలో తొలుత మూడు జిల్లాలలోని మూడు మండలాలలో ప్రయోగాత్మకంగా భూ భారతి చట్టాన్ని అమలు చేయబోతున్నాం. ఈ మూడు మండలాలలో వచ్చిన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని జూన్ 2వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. భూభా రతి చట్టం 2029 శాసనసభ ఎన్నికలకు మా కు రిఫరెండమని గతంలో శాసనసభలోనే ప్రక టించడం జరిగిందని,ఇప్పుడు కూడా మరో మారు స్పష్టం చేస్తున్నానని తెలిపారు. భూము లపై రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా రైతాం గానికి ఒక భరోసా, భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ చట్టం రూపొందించాం. గతంలో మాదిరిగా రాత్రికి రాత్రే ఇద్దరు వ్యక్తులు కలిసి చట్టాన్ని రూపొందిస్తే మా ప్రభుత్వం ప్రజల అభిప్రా యాలకు అనుగుణంగా రైతులు మేధా వులు నిపుణులతో చర్చించి చట్టాన్ని రూపొందించాం. గతంలో చెప్పినట్లుగానే భూ భారతి అమలు లోకి వచ్చిన తర్వాత ధరణి ముసుగులో జరి గిన భూ అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తామని తెలిపారు.

ఒకే సారి పోర్టల్‌లో ప్రవేశించవద్దు
ఒకేసారి భూ యజమానులు తమ భూమి వివరాలు తెలుసుకునేందుకు పోర్టల్‌ను సందర్శించవద్దని మంత్రి పొంగులేటి విజ్ఞప్తి చేశారు. దీనివలన మొత్తం పోర్టల్ ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. అంతేగాక కొంతమంది ఉద్దేశ పూర్వకంగా పోర్టల్‌ను స్టక్ చేయాలని భావిస్తే తగు చర్యలు తీసుకోవాలంటే ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు అధికా రుల ను ఆదేశించారని మంత్రి తెలిపారు. కేంద్రప్ర భుత్వ ఎన్ఐసి ఆధ్వర్యంలో నిర్వహించే పోర్టల్ లో ఆధునిక అంశాలను జోడిస్తూ అత్యాధునిక వెర్షన్‌ను ప్రజలకు అందించే ప్రయత్నాలు గు తున్నాయి. రిజిస్ట్రేషన్లకు ఆటంకం లేకుండా పోర్టల్ అభివృద్ధి సాగుతుంది. వచ్చేనెల మొద టివారంలో గ్రామ రెవెన్యూ పాలనా అధికారు లను అమలులోకి తెస్తాం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించాం. గతంలో ధరణిని తీసుకువచ్చిన సమయంలో దాదాపు 4నెలలపాటు రిజిస్ట్రేషన్లు నిలిపిం చేశారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా క్రమ క్రమంగా పోర్టల్‌ను అభివృద్ధి చేస్తున్నాం.

రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం, పోర్టల్ అమలుకు సంబంధించి ఎంపిక చేసిన ప్రయోగాత్మక గ్రామాలలో స్వయంగా తాను పర్యటిస్తానని మంత్రి పొంగులేటి వెల్లడించారు. అదేవిధంగా సంబంధిత మంత్రులు కూడా పర్యటిస్తారని తెలిపారు. అదేవిధంగా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులు నిర్వహిం చేందుకు నిర్ణయించాం. భూభారతిలో ఎమ్మార్వో స్థాయి నుంచి సిసిఎల్ వరకు సుమారు ఐదు స్థాయిలలో భూ సమస్యల పరిష్కారానికి వీలుగా అధికారాలు వికేంద్రీకరణ చేశాం. అంతేగాక ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల సంఖ్య ఆధారంగా ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తాం. తర్వాత కాలంలో సమస్యలు తగ్గితే ట్రిబ్యు నల్స్‌ను కుదిస్తాం. ధరణిలో గతంలో ఉండే 33 మాడ్యూల్స్‌ను ఆరు మాడ్యూల్స్‌కు తగ్గిం చామని దీనివలస అందరికీ ఈ పోర్టల్ సులభ తరంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, రెవెన్యూ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ సీసీఎల్ఏ కార్యదర్శి మకరంద్ సహా పలువురు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## అంతా మీ చేతుల్లోనే..

హైదరాబాద్, (నినాదం): కాంగ్రెస్ ప్రభుత్వం , సీఎం రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం మల్కాజిగిరిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి లాంటి మోసపూరిత నేతను నమ్మి తీవ్రంగా నష్టపోయారని అన్నారు. పాపం అని కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే.. రాష్ట్ర ప్రజల చేతిలో చిప్ప పెట్టారని విమర్శిం చారు. 'రేవంత్ రెడ్డి చెప్పిన అవాస్తవ, అసంబద్ధ హామీలు నమ్మి ప్రజల జీవితాలను సంక్షోభంలోకి నెట్టుకున్నారని అన్నారు. "ఒక్క సారి మోసపోతే అది మోసగాడి తప్పు, కానీ పదేపదే మోసపోతే అది మన తప్పవుతుంది. కాబట్టి ఈసారి ఎలాంటి ఎన్నిక వచ్చినా కాంగ్రెస్‌ను తిప్పికొట్టాలి" అని ప్రజలను సూచించారు.

GHMCఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పండి :
"ఒకే తప్పును మళ్లీ చేయొద్దు. GHMCతో పాటు రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తిరస్కరించండి" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రం మొత్తం దారుణంగా వెనుకబడుతున్నా, ఒక్క రేవంత్ రెడ్డి మాత్రం ఆనందంగా ఉన్నట్టు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. రేవంత్ పాలన వలన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలే అసంతృప్తిగా ఉన్నారు. ఇక ప్రజల పరిస్థితి చెప్పనవసరం లేదు. ఇది వాళ్ల విఫల పాలన ఫలితమే" అని అన్నారు.

మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రజల మధ్య తిరుగుతూ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తారని కేటీఆర్ ప్రశంసించారు. "డంపింగ్ యార్డ్ వంటి కీలక సమస్యలపై పోరాడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన వ్యక్తం



చేస్తున్నారు. మంచి నాయకుడిని గెలిపిస్తే, మంచి మార్పు సాధ్యమవుతుందని ఆయన నిరూపించారన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధిచెప్పే సమయం
ఎన్నిక ఏదైనా, సందర్భం ఏదైనా ఈసారి ప్రజలు కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఆత్మ, తెలంగాణ స్వభిమానం కాపాడాలంటే, భరోసా నలుగురికీ కలిగించగల పార్టీ ఒక్కటే ఉంది అది భారత రాష్ట్ర సమితి అని పేర్కొన్నారు. సిల్వర్ జూబ్లీ ఉత్సవాల విజయవంతానికి కేటీఆర్ పిలుపునిచ్చారు. "ఈ నెల 27న పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం. ఒక పార్టీగా 25 సంవత్సరాల ప్రయాణం ఎలాంటి మైలురాయో ప్రతి కార్యకర్తకు అర్థమవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇది రెండవ ఘనత సాధించిన పార్టీగా మన గర్వం" అని కేటీఆర్ తెలిపారు. సభకు ముందు భారీ ర్యాలీ నిర్వహించి కేటీఆర్‌కు కార్యకర్తలు స్వాగతం పలికారు. కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు నేతలు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

## అబివృద్ధి పైసలన్నీ కేంద్రానివే



కరీంనగర్, ఏప్రిల్ 13(నినాదం న్యూస్): రేషన్ షాపుల ద్వారా పేదలకు బియ్యం మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ "నేను అడుగుతున్నా మీరు పేదలకు ఇచ్చే బియ్యం విషయంలో కిలోకు రూ.10లు మాత్రమే ఖర్చు చేస్తున్నారు. కానీ మోదీ ప్రభుత్వం కిలోకు రూ.37లు ఖర్చు చేస్తోంది. ఇందులో ఎవరు గొప్ప అని ప్రశ్నించారు. నరేంద్ర మోదీ ఇస్తున్న పైసలతో ఇంతకాలం మంచి బియ్యం ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సన్న బియ్యం ఇస్తూ, మొత్తం ఖర్చంతా మాదేనని కాంగ్రెస్ చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. మీరు చెబుతున్నదే నిజమైతే రేషన్ బియ్యం కోసం కేంద్రం ఇస్తున్న పైసలు మాకు అక్కర్లేదు. మేమే కిలోకు రూ.50లు ఖర్చు పెట్టి పేదలకు సన్నబియ్యం అందిస్తామని కేంద్రానికి లేఖ రాసే దమ్ముందా అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. మేం అడుగుతున్నదేంది రేషన్ షాపులవద్ద ప్రధాని ఫోటో పెట్టాలని కోరుతున్నాం. పేదలకు అందిస్తున్న బియ్యంలో కేంద్రం వాటా ఉందని చెప్పమంటున్నాం. ఇదేమైనా తప్పా?"అని ప్రశ్నించారు. బీజేపీ చేపట్టిన 'గావ్ చలో' కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు ఉదయం కరీంనగర్ రూరల్ మండలంలోని జూబ్లీనగర్ లో పర్యటించారు. పాలనలో రేవంత్ రెడ్డి సర్కార్ కేసీఆర్ పాలనను మించిపోతోంది. ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. 6 గ్యారంటీల ఊసే లేదు. మహిళలకు రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తానని మాట తప్పారు. రైతులకు, నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదు. ఇదేందని అడిగితే అప్పులైనయ్... ఎవరూ నమ్మడం లేదని బుకాయిస్తున్నడు. అప్పులైన సంగతి ఎన్నికలకు ముందు తెలియదా తెలిసి కూడా హామీలిచ్చి ప్రజలను మోసం చేశారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతోంది. స్మశాన వాటికలు, రైతు భరోసా కేంద్రాలు, వీధి దీపాలు సహా చివరకు మొక్కలు నాటేందుకు అయ్యే పైసలన్నీ కూడా మోదీ ప్రభుత్వమే ఇస్తోంది. కాబట్టి దయచేసి మోదీని మరువొద్దన్నారు.

## వరుస ప్రమాదాల నేపథ్యంలో ఆ జిల్లాలో బర్న్ హాస్పిటల్.. హెూం మంత్రి అనిత కీలక ప్రకటన

బాణాసంచా పేలుడు ప్రమాద ఘటనలో గాయపడిన క్షతగాత్రులను ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు. దీనికి సంబంధించిన ఫోటోలను ఆమె ట్విట్టర్ లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె.. వరుస అగ్ని ప్రమాదాలపై స్పందిస్తూ.. జిల్లాలో బర్న్ ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించి ఎనిమిది మంది చనిపోగా.. మరో 18 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను అగ్నిమాపక సిబ్బంది నర్సీపట్నం ఆసుపత్రి, కేజీహెచ్ ఆసుపత్రులలో చేర్పించారు. దీంతో ఈ ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించేందుకు ఎంపీ సీఎం రమేష్ తో కలిసి హెూంమంత్రి అనిత వెళ్లారు. ముందుగా నర్సీపట్నం ఆసుపత్రి లో బాధితులను కలిసిన అనిత.. అనంతరం కేజీహెచ్ ఆసుపత్రి కి వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె దుఖంలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చే ప్రయత్నం చేశారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీసిన ఆమె.. ఐదుగురు క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించే విషయంలో ప్రాధాన్యత



తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన ఒక్కొక్కరినీ పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని, త్వరలోనే క్షేమంగా బయటకి తిరిగి వస్తారని ధైర్యం బాధితులకు ధైర్యం చెప్పారు. అనంతరం అనిత మాట్లాడుతూ.. విశాఖ పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీ తో పాటు అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా , ఇతర పరిశ్రమల్లో చోటుచేసుకుంటున్న వరుస భారీ ప్రమాదాల నేపథ్యంలో అనకాపల్లి జిల్లా లో బర్న్ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాగా ఈ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబా లకు ప్రభుత్వం రూ.15 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించగా.. కేంద్ర ప్రభుత్వం తరుపున ప్రధాని మోదీ మృతుల కుటుం బాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేలు ప్రకటించారు.

## వక్ఫ్‌పై బెంగాల్‌లో ఘర్షణలు.. ముగ్గురి మృతి

శంషేర్‌గంజ్‌లోని ధులియాన్‌లో ఇద్దరిపై కాల్పులు జరిగాయి. రెండ్రోజుల ఘటనలకు సంబంధించి 118 మందిని అరెస్టు చేశారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ– కేంద్రమే నిరసనకారుల ప్రశ్నలకు జవాబు చెప్పాలని 'ఎక్స్' వేదికగా స్పష్టంచేశారు. రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలుచేయబోమని పునరుద్ఘాటించారు. మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి రోడ్లను దిగ్బంధించారు. భద్రతా సిబ్బందిపై రాళ్లతో దాడులు చేశారు. నిషేధాజ్ఞలు విధించడంతోపాటు ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేశారు. కొన్నివర్గాల్లో గందరగోళాన్ని కలిగించేలా అవాంఛనీయ శక్తులు ప్రయత్నిస్తున్నాయని భాజపా ఆరోపించింది.

**కేంద్ర బలగాలను మోహరించండి: హైకోర్టు**
హింసాత్మక ఘటనలపై కలకత్తా హైకోర్టులో శాసనసభ విపక్షనేత సువేందు అధికారి పిటిషన్ దాఖలు చేశారు. శనివారం సెలవైనా అత్యవసర విచారణ జరపడానికి జస్టిస్ సౌమెన్ సేన్ నేతృత్వంలో ప్రత్యేక ధర్మాసనాన్ని ప్రధాన న్యాయమూర్తి నియమించారు. ముర్షిదాబాద్ జిల్లాలో కేంద్ర బలగాలను మోహరించాలని ఈ ధర్మాసనం ఆదేశించింది. పరిణామాలపై తాము కళ్లు మూసుకోలేమని జస్టిస్ సౌమెన్ సేన్ వ్యాఖ్యానించారు. వివరాలను నివేదించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించారు. సకాలంలో సరైన నిర్ణయం వెలువరించిందంటూ ఈ తీర్పును గవర్నర్ సి.వి.ఆనందబోస్ ఆహ్వానించారు.

## తితిదేపై వైకాపా నేత భూమన అసత్య ప్రచారం: హెూంమంత్రి అనిత

అమరావతి, (నినాదం): తితిదేపై వైకాపా నేత భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని హెూంమంత్రి అనిత అన్నారు. తిరుమల గోశాలలో ఆవులు చనిపోయాయంటూ ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అసత్య ప్రచారాలతో తితిదే ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. గోశాలలో 260 మంది సిబ్బంది గోసంరక్షణ పనులు చేస్తున్నారనీ పేర్కొన్నారు. సుమారు 2,668 ఆవులకు జియోట్యాగ్ చేసి పర్యవేక్షిస్తున్నారని వివరించారు. "కరుణాకరరెడ్డి తితిదే ఖజానాను దారి మళ్లించి కమీషన్లు కొట్టేశారు. తిరుమల కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించింది ఆయనే. ఏడుకొండలను 5 కొండలుగా మార్చేందుకు భూమన కుట్ర చేశారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని అనిత తెలిపారు.

## దిల్లీ సీఎం భర్త అనధికారికంగా ప్రభుత్వాన్ని నడుపుతున్నారు..

న్యూఢిల్లీ, (నినాదం): దిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా భర్త మనీశ్ గుప్తాపై ఆమ్ ఆద్మీ పార్టీ నేత, మాజీ సీఎం అతిశీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన అనధికారికంగా ప్రభుత్వాన్ని నడుపుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు అధికారులతో సమావేశమైన ఫొటోను అతిశీ ఎక్స్ వేదికగా పంచుకున్నారు.'దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్త భర్త మనీష్ గుప్తా పలువురు అధికారులతో సమావేశమయ్యారు. గ్రామాల్లో సర్పంచిగా మహిళ ఎన్నికైతే ప్రభుత్వ విధులను ఆమె భర్తే చూసుకుంటారని మనం గతంలో వినేవాళ్లం. ఈ సందర్భంగా దిల్లీలో విద్యుత్ కోతలు, ప్రైవేటు పాఠశాలల ఫీజులు పెరిగిపోవడానికి కారణం ఆయా శాఖల్లో సీఎం ప్రమేయం లేకపోవడమేనా? అని ప్రశ్నించారు.

## అలా ఎలా వదిలేశారు?

విమర్శలొచ్చాయి. ఇదే సమయంలో స్పెషల్ బ్రాంచి డీఎస్పీ సీతారామయ్యను శనివారం ప్రభుత్వం ఆకస్మికంగా బదిలీ చేసి డీజీపీ వద్ద రిపోర్టు చేయాలని ఆదేశించింది. మరోవైపు కొత్తపేట పోలీసులు జీజీహెచ్‌కు వెళ్లి శుక్రవారం మాధవ్‌కు వైద్య పరీక్షలు నిర్వహించిన ప్రాంతాల్లో ఉన్న సీసీ ఫుటేజీలను సేకరించారు. భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కిరణ్‌కుమార్‌ను గుంటూరుకు తరలిస్తున్న సమాచారం వైకాపా అనుకూల పోలీసు అధికారుల ద్వారానే మాధవ్‌కు అంది ఉంటుందని పోలీసు వర్గాల్లోనే చర్చ నడుస్తోంది.

11 మంది పోలీసులపై వేటు
వైకాపా మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు ఎస్కార్ట్‌గా ఉన్న 11 మంది పోలీసులపై సస్పెన్షన్ వేటు పడింది. వీరంతా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు విచారణలో వెల్లడైంది. సస్పెన్షన్‌కు గురైన వారిలో అరండల్‌పేట సీఐ వీరాస్వామి, పట్టాభిపురం, నగరంపాలెం ఎస్సైలు రాంబాబు, రామాంజనేయులు, ఏఎస్సైలు ఆంథోని, ఏడుకొండలు, నగరంపాలెం స్టేషన్‌కు చెందిన ఐదుగురు కానిస్టేబుళ్లు, అరండల్‌పేటకు చెందిన ఒక కానిస్టేబుల్ ఉన్నారు.

## మంగళగిరి ప్రజల ప్రేమను ఎప్పటికీ మరిచిపోలేను

రెండు వారాల్లో రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు రెండేళ్లలో అమ్ముకునే హక్కు కల్పిస్తాం" అని లోకేశ్ తెలిపారు. మరోవైపు మంగళగిరిలో 100 పడకల ఆసుపత్రికి నారా లోకేశ్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేశ్ పాల్గొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు దీని నిర్మాణం చేపట్టారు. అత్యాధునిక వసతులతో ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించారు. అనంతరం టిడ్కో నివాసాల వద్ద దివిస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సురక్షిత తాగునీటి పథకాన్ని లోకేశ్ ప్రారంభించారు. ప్రజలకు మేలు చేయాలనే తపనకు లోకేశ్ నిదర్శనం: మంత్రి అనగానిపేదలకు ఇంటి పట్టాల పంపిణీని రాష్ట్రమంతటా అమలు చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గెలిపించిన ప్రజలకు మేలు చేయాలనే తపనకు మంత్రి లోకేశ్ నిదర్శనమని చెప్పారు. కుప్పం, మంగళగిరి అభివృద్ధికి సీఎం చంద్రబాబు, లోకేశ్ పోటీ పడుతున్నారని పేర్కొన్నారు.

## మందు బాబులకు పర్మిట్ రూమ్

ఎవరూ చూడరని చెబుతున్నారు. బార్‌లలో క్వార్టర్‌కు రూ. 30 నుండి రూ. 50 వరకు అదనంగా వసూలు చేయడం వల్ల మందుబాబులు ఎక్కువ శాతం మద్యం దుకాణాల వైపే చూస్తారని చెబుతున్నారు. కొద్ది రోజుల్లో బార్‌ల లైసెన్స్‌లు గడువు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం బార్‌ల లైసెన్స్‌ల ఫీజులు తగ్గించి వారికి న్యాయం చేసే అవకాశం ఉంటుందన్న ఆశాభావం కూడా వ్యక్తమవుతుంది.

ముందుగా గ్రామాల్లో అనుమతి..
బార్‌ల నిర్వాహకుల సమస్యను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ముందుగా గ్రామీణ ప్రాంత మద్యం దుకాణాలకు సిటింగ్ రూమ్ అనుమతి ఇవ్వనున్నట్లు సమాచారం. కొంత కాలం అనంతరం పట్టణాలకు కూడా సిటింగ్ రూమ్‌లు ఏర్పాటు చేసే విధంగా ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. సిటింగ్ రూమ్‌ల ఏర్పాటుకు అన్ని దుకాణాలకు ఒకేవిధంగా రూ.5 లక్షలు చొప్పున లైసెన్స్ ఫీజు ఉంటుందా.. లేక గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు వేర్వేరు ఫీజులు ఉంటాయా అనే స్పష్టత లేదు. సిటింగ్ రూమ్‌ల ఏర్పాటు కోసం కసరత్తు ప్రారంభమైందనే తెలుస్తుంది.

వరుస సెలవులతో జాప్యం
వరుస సెలవుల వల్ల పర్మిట్ రూమ్‌ల ఏర్పాటు ఆలస్యమైంది. వారం రోజుల్లో సిటింగ్ రూమ్‌ల ఏర్పాటుకు ఉత్తర్వులు రానున్నాయి. గతంలో ఈ ప్రతిపాదన ఉన్నప్పటికీ మంత్రివర్గం నిర్ణయాల వల్ల ఏర్పాటు ఆలస్యమైంది. సిటింగ్ రూమ్‌లు లేకపోవడం వల్ల మద్యం సేవించేవారు ఎక్కడబడితే అక్కడ సేవించి ప్రజలను ఇబ్బందులకు గురిచేసేవారు. ఆ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం త్వరలోనే సిటింగ్ రూమ్‌ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంది.

## పతీ కార్యకర్తకు అండగా ఉంటా..

దాడుల కు గురైన బాధితులకు ఎమ్మెల్యే జూలకంటి చంద్రబాబుకు తెలియజేశారు. ఈ సందర్భంగా బాధితులు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వారు పడ్డ కష్టాలను సీఎంకు వివరించారు. అలాగే వైసీపీ నేతలు తమతో పాటు తమ ఇళ్లపై దాడులు చేసి ఆర్థికంగా దెబ్బతీశారని వాపోయారు. బాధితుల కష్టాలు విన్న సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పార్టీ కోసం పోరాడిన ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వైసీపీ నేతలు ధ్వంసం చేసిన ఇళ్లకు మరమ్మతులు చేయిస్తామని, ఇల్లు లేనివారికి స్థలం కేటాయించి ఇంటిని నిర్మించి ఇస్తామని చంద్రబాబు చెప్పారు. అంతేగాక ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అయ్యే మార్గం చూపిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

## పోలీసులే కాదు.. ఆయనకు

అమరావతి, (నినాదం): ఐటీడీపీ మాజీ కార్యకార్త కిరణ్ అరెస్ట్ నేపథ్యంలో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ హల్ చల్ చేసిన విషయం తెలిసిందే. అయితే మాధవ్ వ్యవహారంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని పోలీస్ ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. 11 మంది పోలీసులను సస్పెండ్ చేశారు. అయితే ఈ వ్యవహారంలోనూ సీఎం చంద్రబాబు మాజీ మంత్రి పేర్ని నాని తప్పుబట్టారు. ఆయనపై విమర్శలు కురిపించా రు. మచిలీపట్నం వైసీపీ కార్యాలయం )లో ఆయన మాట్లాడుతూ కార్యకర్తల మెప్పుకోసమే పోలీసులను సస్పెండ్ చేశారని విమర్శించారు. అధికారులను వాడుకుని వదిలేయడం చంద్రబాబుకు సర్వసాధారణమేనని ఎద్దేవా చేశారు. ఎస్సై,సీఐలు ఒకసారి ఆలోచించుకోవాలని సూచించారు. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌ను నమ్ముకుంటే పోలీసులకు ఏ గతి పడుతుంటే కళ్లారా చూశామని విమర్శించారు. హుందాతనం మరిచిన రెడ్ బుక్ రచయిత లోకేశ్, అడ్రస్ లేని పవన్ కల్యాణ్‌ను చూసుకుని రెచ్చిపోతే పోలీసులకు తిప్పలు తప్పవని హెచ్చరించారు. చంద్రబాబు ఎవరికైనా ఎర వేస్తారని, బలి చేస్తారని విమర్శించారు. అధికారి, బంధువు, పోలీసు, కార్యకర్త ఎవరైనా చంద్రబాబు ఒకటేనని పేర్ని నాని ఎద్దేవా చేశారు.

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI**

OS No. 942 OF 2023

Between: -
S.Ravi Kiran
...Plaintiff

AND

S. Chetan Kiran
...Defendant

To,
S. Chetan Kiran S/o Late S. Adinarayana,Age: about 37 years, Occ: Jobless,R/o 1-30-138, Kanajiguda, Thirumalagiri, 500015

Whereas the above-namedPlaintiff has instituted a suit forPartitionand other consequential reliefsagainst Defendant, along with IA No. 383 of 2025 in Os No. 942 of 2023, over the Suit Schedule Property i.e., Res. House Bearing No. 1-30-130(Old No. 30/27), in Sy. No. 386, admeasuring 150.13 Sq. Yds, or 125.50 Sq. Meters, situated at Kanajiguda, Alwal Mandal, Medchal- MalkajgiriDistrict, Telangana, before the Hon'ble Junior Civil Judge; Medchal-MalkajgiriDistrict at Malkajgiriposted on 02/05/2025 for your appearance at 10:30 AM in the above Court. If you fail to appear in person or through a pleader on that day, the Hon'ble court will proceed in the above case in your absence.

**//BY ORDER OF THE COURT//**

O. JOEL PRIYADARSHAN
Advocate
Office: Ground Floor,
22-137, R. K. Nagar,
Malkajgiri, 500047


# పేదోడి గుండెకు భరోసా ఏది.?

- ప్రభుత్వాస్పత్రిలో గుండె జబ్బుకు లభించని వైద్యం
- గుండెపోటు పేరుతో దోచుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులు



**కోదాడ,(నినాదం):** జీవికి ఆయు పట్టు గుండె. గుండె అనేది మనుషుల ఆయుషు నిర్ణయించే ప్రధాన అవయవం. ఇలాంటి గుండెకు ప్రభుత్వాస్పత్రిలో వైద్యం లేదని చెప్పొచ్చు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో, నల్లగొండ ప్రధాన ప్రభుత్వాస్పత్రి, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిల్లో గాని,ఉన్న మెడికల్ కళాశాలలోగాని గుండె వైద్య నిపుణులు ఎవరు కూడా ప్రత్యేకంగా లేరు. నల్లగొండ జిల్లాలో జిల్లా ప్రధాన ఆస్పత్రితో పాటు మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవఖానాలు, ఉప కేంద్రాల ద్వారా రోగులకు సేవలు అందిస్తున్నారు.

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆరోగ్య కేంద్రాలు ఇలా..**

నల్లగొండ జిల్లాలో 34 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 257 పల్లె దవఖానాలు, 96 ఉప కేంద్రాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 171 పల్లె దవఖానాలు,82 ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 21 ప్రాథమికఆరోగ్య కేంద్రాలు, 166 పల్లె దవఖానాలు, 81 ఆరోగ్య ఉప కేంద్రాలు పనిచేస్తున్నాయి.. వీటితోపాటు నియోజకవర్గాల్లో వంద పడకల ఆస్పత్రులు, 30 పడకల కలఆసు ఆస్పత్రులు రోగులకు సేవలు అందిస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మండల స్థాయిలో నియోజక వర్గస్థాయిలో జిల్లా స్థాయిలో వందలాదిమంది రోగులు ప్రభుత్వాస్పత్రులకు వైద్య నిమిత్తం వచ్చి పోతున్నారు. గుండెకు సంబంధించిన వ్యాధితో వచ్చినవారికి సివిల్ సర్జన్ డాక్టర్లు పరీక్షించి చికిత్స చేస్తున్నారు.

**అందుబాటులోని వైద్య పరీక్షలు..**

ఈసీజీ,టుడికో, టిఎంటి, టిఆర్ఓపి, ఎంజో గ్రామ్ సంబంధించిన పరీక్షలు చేయాల్సిన ఉంటుంది. కేవలం ప్రభుత్వాస్పత్రిలో ఎక్రే, ఈసీజీ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. నల్గొండ ప్రభుత్వాస్పత్రిలో టుడికో ఉన్నప్పటికీ కార్డియాలజిస్ట్ లేకపోవడంతో వృథాగా ఉన్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు

**గుండెపోటు పేరుతో దోచుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులు..**

ప్రభుత్వాస్పత్రిలో గుండె చికిత్సకు సంబంధించిన వైద్య పరీక్షలు అందుబాటులో లేకపోవడంతో చాతిలో నొప్పి వచ్చిన,వందలాదిమంది పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రభుత్వాస్పత్రికి వైద్యం కోసం నిత్యం వస్తున్నప్పటికీ ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలో గాని ప్రధాన ఆస్పత్రిలోగాని గుండె నిపుణుల పోస్ట్ నేటి వరకు మంజూరు కాలేదు. రాష్ట్రాలు మారినా రాజులు మారినా రాజ్యాలు మారినా ప్రభుత్వ చికిత్సలో గుండెకు సంబంధించిన ప్రత్యేక వైద్యులు లేరు. కరోన మహమ్మారి ప్రబలి తగ్గుముఖం పట్టిన తర్వాత ప్రతి పది మరణాల్లో ఎనిమిది మంది గుండెపోటుతో మరణిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుత ప్రజల ఆహారపు అలవాటుతో పని ఒత్తిడి, శారీరక శ్రమ తగ్గిపోవడం బయటి ఆహార పదార్థాలను ఎక్కువగా తినడం కారణంగా గుండె వ్యాధి లక్షణాల తో ఎక్కువమంది ఆస్పత్రులకు వెళు తున్నారు.కండ్లు తిరిగిన, నడిచేటప్పుడు ఆయాసం వచ్చిందని వైద్యుల దగ్గరికి వెళితే వైద్య పరీక్షల పేరిట ప్రయివేటు ఆస్పత్రులు దోచుకుంటున్నారు. అవసరం లేకపోయినప్పటికీ కొన్ని ల్యాబ్లలో ఆయా ఆస్పత్రులతో ఒప్పందం చేసుకొని తప్పుడు రిపోర్ట్ ఇస్తూ బలవంతంగా గుండెకు సంబంధించిన చికిత్సచేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.


**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారి దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని 09 ఏప్రిల్, 2025న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1. భూపేందర్ సింగ్ సర్దార్ తండ్రి లేట్ సర్దార్ టేక్ సింగ్, వయస్సు: 43 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ గురునానక్ సెంట్రింగ్ సప్లై, అత్తాపూర్, హైదరాబాద్, నివాసం: ఇం.నెం. 4-9-137/5, సిక్స్ చౌని, హుడా కాలనీ, ముష్క్ మహల్, అత్తాపూర్, హైదరాబాద్-500048, ఫోన్: 6305094506. 2. సర్దార్ ప్రీతి కౌర్ భర్త సర్దార్ భూపేందర్ సింగ్, వయస్సు: 28 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 4-9-137/5, సిక్స్ చౌని, హుడా కాలనీ, ముష్క్ మహల్, అత్తాపూర్, హైదరాబాద్-500048, ఫోన్: 9398181553. 3. సర్దార్ కాశ్మీర్ సింగ్ తండ్రి సర్దార్ బల్బీర్ సింగ్, వయస్సు: 62 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి (బిల్డర్), నివాసం: ఇం.నెం. 4-9-217/4/భాగము, సిక్ చౌని, హైదర్‌గూడ, రాజేంద్రనగర్, అత్తాపూర్, హైదరాబాద్ -500048, ఫోన్: 8328224936. | రూ. 42,29,485/- (రూపాయలు నలభై రెండు లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల ఎనభై ఐదు మాత్రమే) |

స్థిరాస్తి యొక్క వివరణ: KRKHATF2303290001 - స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి యజమాని పేరు: భూపేందర్ సింగ్ సర్దార్ తండ్రి లేట్ సర్దార్ టేక్ సింగ్, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 29.03.2023, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 3266/2023, రాజేంద్రనగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ సర్కిల్, అత్తాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 337/8లో 100 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 83.6 చ॥మీ॥ల విస్తీర్ణములోని 100.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (ఎ.సి.సి) కలిగిన ఇం.నెం. 4-9-137/5 (పిటిఐ నెం. 1060435842) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారు, దక్షిణం: 20'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: ఇం.నెం. 4-9-281/1/ఎ/1, పడమర: ఇం.నెం. 4-9-286.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: అత్తాపూర్
తేది: 09.04.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# అబద్దాల పునాదుల మీద కాంగ్రెస్ పార్టీ నిర్మాణం

- రాష్ట్రంలో రేవంత్ రెడ్డి తప్ప ఎవరూ సంతోషంగా లేరు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మల్కాజిగిరిలో గులాబీ కార్యకర్తల భారీ ర్యాలీ





**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్13(నినాదం న్యూస్):** ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లా (ఎలుకతుర్తి ) లో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రాజతోత్సవ మహాసభను విజయవంతం కోసం మల్కాజిగిరి నియోజకవర్గం లక్ష్మి సాయి గార్డెన్స్ లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశం జరిగింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకులు బిఆర్ఎస్ లో చేరారు. మల్కాజిగిరి డివిజన్ నుండి హేమంత్ పటేల్, మిత్రబృందం గోపాల్ సింగ్, బంటి, అల్వాల్ డివిజన్ నుండి అరవింద్, మౌలాలి డివిజన్ నుండి సునంద రావు, వినాయక్ నగర్ డివిజన్ నుండి రాము, గౌతమ్ నగర్ డివిజన్ నుండి సీతా శంకర్ యాదవ్ తదితరులు తమ అనుచరులతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచితమైన స్థానం కలిపిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ 15 నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని, అబద్దాలు పునాధుల మీద నిర్మించిన కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో కుప్ప కూలిపోతుందని, ప్రజలు మరో సారి మోసపోవద్దని పిలుపునిచ్చారు. అదే విధంగా మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి మంచి మనసున్న నాయకుడని, ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న, చిన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైతే ఎమ్మెల్యే తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా ఏకంగా డ్రైనేజ్ కాలువలో కూర్చొని ధర్నా చేసి సమస్యను పరిష్కరించారని అదే విధంగా మచ్చ బొల్లారం హిందూ స్మశానవాటికలో అక్రమంగా చెత్త డంపింగ్ యార్డు నిర్వహిస్తున్న సంఘటనలో ప్రజలతో కలిసి చెత్తలోనే అయిదు గంటలు కూర్చుని ధర్నా చేసి సమస్యను రాష్ట్ర వ్యాప్తంగా తెలియజేసి చివరికి అక్రమ నిర్మాణాలను నిలిపివేసే విధంగా పోరాటం చేసిన గొప్ప నాయకుడన్నారు. నియోజకవర్గ సమస్యల పై తనదైన శైలిలో పోరాటం చేస్తూ.. శాసనసభలో కూడా స్థానిక సమస్యలపై గళం వినిపిస్తున్న దమ్మున్న నాయకుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా తన బాధ్యతలను కంకణబద్ధుడై నిర్వహిస్తున్నాడని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కలిపిస్తానని, పార్టీలో చేరడమే కాదు పార్టీ ప్రతిష్టను మరింత పెంచేలా సమిష్టిగా కృషి చేయాలని గత పదిహేను నెలలుగా నియోజకవర్గంలోని ప్రతి సమస్య పై పూర్తి అవగాహనతో పరిష్కారానికి కృషి చేస్తున్నానని చెప్పారు. ప్రభుత్వ భూములను కబ్జా నుండి కాపాడగలిగామని, ముఖ్యంగా డిఫెన్స్, రైల్వే చక్ర బంధంలో ఉన్న మల్కాజిగిరి నియోజకవర్గానికి ట్రాఫిక్ సమస్య నుండి శాశ్వత విముక్తి కలిగిస్తానని, వాజపేయి నగర్ రైల్వే క్రాసింగ్ వద్ద పద్మావ్యూహం లాంటి ట్రాఫిక్ సమస్య త్వరలో తీరుతుందని ఆర్ యు బి నిర్మాణానికి రైల్వే శాఖ నుండి అధికారిక ఆమోదం లభించిందన్నారు. ఆర్కె పురం ఫ్లైఓవర్ పై అదనంగా నాలుగు లైన్ల పని త్వరలోనే ప్రారంభం అవుతుందని, మిగతా అన్ని రైల్వే సంబంధిత పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ప్రజలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ యం బి సి చైర్మన్ నందికంటి శ్రీధర్ రాగిడి లక్ష్మా రెడ్డి, కార్పొరేటర్లు సునీత రాము యాదవ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, కరంచంద్, మంజుల గౌడ్,మాజీ చైర్మన్ సూర్య నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురామ్ రెడ్డి, జెఏసి వెంకన్న, మురుగేశ్ అమీనుద్దిన్ రాము యాదవ్, ఖలీల్, చిన్న యాదవ్, ఉపేందర్ బైరు అనిల్ డిల్లీ పరమేష్, భాగ్యానంద్, సత్తయ్య, రఫీక్, వీరేశం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
BAJAJ FINSERV
నమోదిత కార్యాలయం: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబయి, పూణె రోడ్, అకుర్డి, పూణె-411035
బ్రాంచ్ అడ్రస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, 1 12 84 1 హ్యాపీ స్టోర్ పైన, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, వినియక్ నగర్, నిజామాబాద్, తెలంగాణ-503001

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8 (1)తో చదువబడుతూ అనుబంధం-4 ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్ఎల్) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల లోపుగా సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలను కోరుతూ రిజిస్టర్డ్ పోస్ట్ ("నోటీస్") ద్వారా డిమాండ్ నోటీస్ జారీ చేయడమైనది.

సదరు రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8తో చదువబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినచో బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి క్రింద తెలిపిన మొత్తము మరియు అంగీకరించిన రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| క్ర. సం. | రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు), తనఖాదారు(లు) /హామీదారు(ల) పేరు | ఆస్తి వివరణ ఆస్తి షెడ్యూల్ | సెక్షన్ 13(2) క్రింద నోటీసు తేది మరియు సెక్షన్ 13(2) క్రింద నోటీసులోని మొత్తము మరియు స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1. | LAN: P561PBL7952085 దాక్షాయణి గోల్డ్ స్మిత్ ప్రొప్రైటర్ నాంపెల్లి రామ్‌కుమార్ నివాసం: షాప్ నెం. 23, చెన్నై కాంప్లెక్స్, భైంసా, ఆదిలాబాద్- 504103, తెలంగాణ మరియు నివాసం: ఇంటి మున్సిపల్ నెం. 1-3-55, అసెస్‌మెంట్ నెం. 1096000593, పంజేష్ గల్లి, భైంసా కోడ్ నెం. 1916018, భైంసా రెవెన్యూ మండలం భైంసా జిల్లా ఆదిలాబాద్-504103 | రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్ మరియు రిజిస్ట్రేషన్ ఉప జిల్లా భైంసా- 504103, నిర్మల్ జిల్లా, భైంసా రెవెన్యూ మండలం, మున్సిపాలిటీ పరిధి క్రింద భైంసా కోడ్ నెం. 1916018, పంజేష్ గల్లి వద్ద అసెస్‌మెంట్ నెం. 1096000593, మున్సిపల్ ఇ.నెం. 1-3-55తో ఆర్‌సిసి రూఫ్ కలిగిన గృహము యావదాస్తితో పాటు సమాంతర కామన్ వాటా (విస్తీర్ణము 2132.25 చ.అ.లు). సరిహద్దులు: తూర్పు: శ్రీమతి భూమాబాయి భర్త గన్‌పత్ రావు పటేల్ గృహము, పడమర: దారి, ఉత్తరం: శ్రీమతి సుగుణ భర్త సంపత్ సార్ గృహము, శ్రీమతి అనసూయబాయి భర్త శివదాస్ గృహము మరియు శ్రీ గంగాసింగ్ తండ్రి రఘ్నాసింగ్ మరియు ఇతరుల ఖాళీ ప్రదేశము, దక్షిణం: రోడ్డు | 10.01.2025 రూ. 50,17,439/- (రూపాయలు యాభై లక్షల పదిహేడు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది మాత్రమే) స్వాధీనతా తేది: 08.04.2025 |
| 2. | నాంపెల్లి సాహిత్య కేరాఫ్ నాంపెల్లి రామ్‌కుమార్ ఆమె తండ్రి గడ్డం రాములు | | |
| 3. | నాంపల్లి రామ్‌కుమార్ తండ్రి నరేందర్ నాంపల్లి నివాసం: 1-4-42 భోయిగల్లి హనుమాన్ గుడి దగ్గర, భైంసా నిర్మల్ భైంసా ఆదిలాబాద్ తెలంగాణ-504103 | | |

తేది: 08.04.2025
ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్



IN THE COURT OF THE HON'BLE III ADDL JR. CIVIL JUDGE CUM III ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS.
At: MALKAJGIRI
IN
O.S. No. 308 of 2025

Between: -
Smt Chappidi Kanaka navya & Others
.... Plaintiffs
AND
The Mandal Revenue Officer, Malkajgiri Mandal
All Concerned
......Defendant 1& 2

To,
Whom so ever it may Concerned,
Whereas the Plaintiffs has filed the above said suit for Declaration Legal status praying this Hon'ble court to declare the Plaintiffs No.1 to 3 as Legal Heirs of Chappidi Karthick who died intestate on 15-12-2023. That the above said suit is posted on 08-05-2025 at 10:30. A.M. before the above said Hon'ble court. If any Person or persons are having any interest, right or any objections they shall appear before the said Hon'ble Court by person or through Advocate, failing which the matter will be decided on merits.

(By the Order of the Court)

Sd/-Address:
A PANDU RANGA RAO
MALKAJGIRI
HYDERABAD
PHONE NO: 9059786323



**IN THE COURT OF THE HON'BLE I ADDL JR. CIVIL JUDGE CUM I ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS.**
**At: MALKAJGIRI**
IN
O.S. No. 282 of 2025

Between:
Smt Vasu Charitha & Others
....... Plaintiffs
AND
The Mandal Revenue Officer, KapraMandal

All Concerned
...Defendant 1& 2

To,
Whom so ever it may Concerned,
Whereas the Plaintiffs has filed the above said suit for Declaration Legal status praying this Hon'ble court to declare the Plaintiffs No.1 to 3 as Legal Heirs of Gottam Sathya Narender Reddy who died intestate on 07-01-2024. That the above said suit is posted on 02-05-2025 at 10:30. A.M. before the above said Hon'ble court. If any Person or persons are having any interest, right or any objections they shall appear before the said Hon'ble Court by person or through Advocate, failing which the matter will be decided on merits.

**(By the Order of the Court)**
Sd/-Address:
A PANDU RANGA RAO
MALKAJGIRI
HYDERABAD
PHONE NO: 9059786323


# వెస్టీజ్ అవార్డులు పొందిన కేవీఆర్ టీం సభ్యులు

- అభినందించిన సుబ్బయ్య సెట్టి



**కొడంగల్, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో జరిగిన వెస్టీజ్ అవార్డులు ప్రధానోత్సవం కార్యక్రమంలో యుసిడి డైరెక్టర్ కె.వెంకట్రాములు టీం సభ్యులు పాల్గొని అవార్డులు అందుకున్నారు. స్టార్ డైరెక్టర్‌గా బుచ్చయ్య, గోల్డ్ డైరెక్టర్ లు గా కె.అలవేలు,గోపాల్, నరసింహ, సిల్వర్ డైరెక్టర్ లుగా అమృత, విఠల్, వెంకటయ్య,గోవిందమ్మ, బ్రౌంజ్ డైరెక్టర్‌లుగా రాములు,విఠల్, విఠలయ్య, చెన్నప్ప, కవిత తదితరులు అవార్డులు అందుకున్నారు. ఈసందర్భంగా అవార్డులు పొందిన అందరినీ వెస్టీజ్ కంపనీ విఎంసిఎం మెంబర్ సుబ్బయ్య సెట్టి అభినందించారు. వెస్టీజ్ సిస్టంలో పనిచేస్తూ ఆర్థికం, ఆరోగ్యం, ఆనందం పొందుతూ, మరెందరికో వెస్టీజ్ ను పరిచేస్తుండడం గొప్ప విషయమన్నారు. ఈసమాజంలో ఎలాంటి పనిఒత్తిడి లేకుండా, సమయపాలన లేకుండా, స్వేచ్ఛాయుతంగా అదనపు ఆదాయం, ఆరోగ్యం పొందడం కేవలం వెస్టీజ్ లో మాత్రమే ఉందన్నారు.డైరెక్ట్ సెల్లింగ్ మార్కెటింగ్ లో వెస్టీజ్ ముందంజలో ఉందని అన్నారు. అవార్డులు పొందిన వారు తమ టీంలీడర్ యూసిడి డైరెక్టర్ కె.వెంకట్రాములు కు కృతజ్ఞతలు తెలిపారు. కంపనీ సిస్టంను ఎప్పటికప్పుడు తమకు పరిచయం చేస్తూ, వారి సూచనలను పాటిస్తూ పార్ట్ టైం గా పని చేసిన తమను గోల్డ్, సిల్వర్, బ్రౌంజ్ డైరెక్టర్ లుగా నిలబెట్టారని గుర్తుచేశారు. ఈసందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించారు.

# అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా..
# పోస్టర్ ఆవిష్కరణ



**హైదరాబాద్, ఏప్రిల్13(నినాదం న్యూస్):** తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి సమక్షంలో తార్నాకలోని డిప్యూటీ మేయర్ నివాసంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోతే శ్రీలత మాట్లాడుతూ, అగ్నిమాపక శాఖ పాత్ర ఎంతో ముఖ్యమైనదని.. ప్రతిఒక్కరూ అగ్ని ప్రమాదాల నియంత్రణ, అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. ప్రజలు అగ్నిమాపక నియమాలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చైతన్యవంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఓ రామకృష్ణారెడ్డి, ఎల్.ఎఫ్. గోవింద్, ఫైర్ మాన్ రాజారెడ్డి, విజయభాస్కర్, రమేష్, ఉపేందర్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే, అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా నిర్వహించబోయే ప్రత్యేక కార్యక్రమాల వివరాలను ఈ సందర్భంగా వెల్లడించారు. వీటిలో స్కూల్స్, కాలేజీల్లో అవగాహన సెమినార్లు, మాక్ డ్రిల్స్, ప్రజలకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు ముఖ్యమైనవని తెలిపారు.

# ఎంట్రన్స్ కమాన్‌కు భూమిపూజ



**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయిరాం ఎంక్లేవ్ కాలనీలో ముఖద్వార ఎంట్రన్స్ కమాన్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ హాజరై, భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అమీన్ పూర్ మున్సిపాలీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని,మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని , పట్టణాలు, మున్సిపాలిటీలు అభివృద్ధి చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్మని, సంక్షేమ పథకాల అమలులో మన రాష్ట్రం దేశానికే దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# అవినీతి క్యాన్సర్ లాంటిది


- జర్నలిస్టులు అవినీతిపై కలం ఎక్కుపెట్టాలి
- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ




**అల్వాల్, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** అవినీతి క్యాన్సర్ లాంటిదని, జర్నలిస్టులు అవినీతిపై కలం ఎక్కు పెట్టాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని చార్మినార్ ప్రాంతీలో వున్నా ఉర్దూ ముస్కాన్ ఆడిటోరియంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్‌యూజె (ఐ) జాతీయ స్థాయి సమావేశం రాష్ట్ర టిజెఏ అధ్యక్షుడు రమణ రావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హర్యానా గవర్నర్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్య దేశంలో జర్నలిస్ట్ ల పాత్ర ప్రధానమైందన్నారు. వార్తను వార్తలాగే రాయాలి తప్ప మసాలా వేసి లేనిది వున్నట్లు క్రియేట్ చేయొద్దని అన్నారు. కులం, మతం, ప్రాంతీయ బేధం పాత్రికేయుల్లో ఉండరాదని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని, జర్నలిస్ట్ ల రాయితీ పాసుల గురించి మరోసారి కేంద్ర సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకొని వెళ్తాము అన్నారు. అనంతరం ఎన్ యూజే (ఐ)ఎన్నికల అధికారి ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ....ఎన్ యూ జే (ఐ)ఎన్నికలు సాఫిగా ప్రశాంత వాతావరణంలో జరగడం, ఎన్నికలకు దేశ నలుమూలల నుండి వచ్చిన జర్నలిస్టులు సహకరించినందుకు సంతోషం వ్యక్తం చేసారు. ఎన్ యూ జే (ఐ)నూతన అధ్యక్షులు శివాజీ సర్కార్ మాట్లాడుతూ... జర్నలిస్ట్ ల రైల్వే రాయితీ పాసుల గురించి, కేంద్రానికి మరో సారి వినతి పత్రం సమర్పిస్తాం అన్నారు. టోల్ గెట్ లో జర్నలిస్టులకు మినహాయింపు గురించి సంబంధిత శాఖ కేంద్ర మంత్రితో మాట్లాడుతాం అన్నారు. జర్నలిస్ట్ ల పై దాడులపై ప్రత్యేక దృష్టి పెడ్తామ్ అన్నారు. ఈ సమావేశంలో ఎన్ యూ జే (ఐ) సెక్రెటరీ జనరల్ రవి మీనాక్షి సుందరం, ఎన్ యూ జే (ఐ) ఉపాధ్యక్షులు, టీజేఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉక్కల్కర్ రాజేందర్ నాథ్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్ గుప్తా, టిజెఏ ప్రతినిధులు ఖాసీమ్ అలీ, ఎం ఏ. గౌరీ, ఖలీల్ అహమ్మద్, సంపత్, ఎన్ సీ పీ ఎల్ డైరెక్టర్ ఎం. ఏ. సత్తార్, ఎన్ యూ జే ప్రతినిధులు డి. రాజలింగం, భానుప్రకాష్, శివ ప్రసాద్, బీ ఎస్ ఎస్ శశితో పాటు నూతనంగా ఎంపికైన ఎన్ యూ జే(ఐ)33మంది ప్రతినిధులు, దేశ నలుమూలాల నుండి వచ్చిన జర్నలిస్టులు, టీజేఏ జిల్లాల యూనిట్ ప్రతినిధులు హాజరయ్యారు.

# ట్రాఫిక్ పోలీసుల అత్యుత్సాహంతో..
# నిండు ప్రాణం బలి

- ఐడిపీఎల్ చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** ట్రాఫిక్ పోలీసుల అత్యుత్సాహం ఓ నిండు ప్రాణాన్ని బలిగొన్న సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్ రోడామేస్త్రి నగర్ లో నివసించే జోషి బాబు కార్పెంటర్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం జోజీ బాబు, తన ద్విచక్ర వాహనం పై షాపూర్ నగర్ నుండి బాలానగర్ వైపు వెళ్తుండగా, ఐడిపియల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రహదారి పై వాహనాల తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ జోషి బాబు వాహనాన్ని అడ్డగించి, నిలపాలని సూచించాడు. వాహనాన్ని ఆపకుండా వెళ్తున్న జోషి బాబు చొక్కాను కానిస్టేబుల్ పట్టి లాగటంతో జోషి బాబు అదుపు తప్పి కింద పడి పోయాడు. అదే సమయంలో వెనుక నుండి వచ్చిన ఆర్టీసి బస్సు జోజి బాబు తల పై నుండి వెళ్ళటంతో, తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే మృతి చెందాడు. ట్రాఫిక్ పోలీసులు నిర్లక్ష్యం వల్ల మృతి చెందటంతో మిగితా వాహనదారులు జోషి బాబు మృతికి ట్రాఫిక్ కానిస్టేబుల్ కారణమంటూ ఆందోళనకు దిగి రోడ్డు పై బైఠాయించారు. ట్రాఫిక్ పోలీసులు పై దాడికి యత్నించారు. ఆందోళన వల్ల నాలుగు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్థంభించడంతో, పెద్ద సంఖ్యలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన చేస్తున్న వారి పై లాఠీచార్జ్ చేశారు. బాలానగర్ అడిషనల్ డీసీపీ సత్యనారాయణ సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన స్థలంలోని సీసీ కెమెరా పరిశీలించి, మృతికి కారణమైన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించిన పోలీసులు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి గొల్లపూడి

## ఏప్రిల్ 14 గొల్లపూడి మారుతీరావు జయంతి సందర్భంగా..



గొల్లపూడి మారుతీరావు పరిచయం అక్కరలేని పేరు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయనలో ఉన్న ప్రతిభ అనన్య సామాన్యం. సంపాదకుడు, వ్యాఖ్యాత, పాత్రికేయుడు, సినిమా మాటల రచయిత గాను నటుడిగాను సుపరిచితుడు. తెలుగు సాహిత్యాభివృద్ధికి ఆయన కృషి సాటి రానిది. సినిమాల్లోకి రాకముందు నాటకాలు, కథలు, నవలలు రాశారు. రేడియో ప్రయోక్తగాను, అసిస్టెంట్ స్టేషను డైరెక్టరు గా, 'ఆంధ్ర ప్రభ' (దినపత్రిక) ఉపసంపాదకుడిగా పనిచేశారు. సినిమా రంగంలో ఆయన మొట్ట మొదటి రచన 'డాక్టర్ చక్రవర్తి'కి ఉత్తమ రచయితగా నంది అవార్డుతో బాటు మూడు నందులు అందుకున్నారు. తెలుగు సాహిత్యంపై ఆయన వ్రాసిన పరిశోధనాత్మక రచనలు, నాటకాలు విశ్వ విద్యాలయాల్లో పాఠ్యాంశాలుగా ఉన్నాయి. గొల్లపూడి మారుతీ రావు 1939 ఏప్రిల్ 14 న విజయనగరంలో ఒక మధ్యతరగతి కుటుంబంలో అన్నపూర్ణ, సుబ్బారావులకు జన్మించారు. సి.బి.ఎం. ఉన్నత పాఠశాల, ఎ.వి.ఎన్ కళాశాల, ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ఆయన విద్యాభ్యాసం సాగింది. ఆయన మ్యాథమేటిక్ భౌతిక శాస్త్రములో బి.ఎస్‌సి (ఆనర్స్) చేశారు.


మారుతీరావు 1959లో ఆంధ్రప్రభ దినపత్రిక ఉపసంపాదకునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. 1960 జనవరి 13వ తేదీ చిత్తూరు లో పత్రిక మరో ఎడిషన్ ప్రారంభించినపుడు, సంపాదక వర్గంలో పనిచేశారు. తరువాత రేడియోలో ట్రాన్స్‌మిషన్ ఎగ్జిక్యూటివ్ గా ఎంపికై, హైదరాబాదుకు మారారు. ఆకాశవాణి విజయవాడలో కూడా పనిచేశారు. పదోన్నతి పొంది, సంబల్పూర్ వెళ్లారు. తరువాత చెన్నై, కడప కేంద్రాలలో కార్యక్రమ నిర్వాహకునిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1981లో ఆకాశ వాణి కడప కేంద్రం ఉప డైరెక్టరుగా పదోన్నతి పొందారు. అరవై సంవత్సరాల వరకు పనిచేసి, అసిస్టెంట్ స్టేషను డైరెక్టర్ హోదాలో పదవీ విరమణ చేశారు. విద్యార్థి దశలో ఉండగానే పలు నాటకాలలో విభిన్న పాత్రలు పోషించి మెప్పించారు. భమిడి పాటి రాధాకృష్ణ రచించిన 'మన స్వతంత్రం' నాటకం ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ... ఆ అసోసియేషను కు బి.వి.గిరి అధ్యక్షుడు. చైనా ఆక్రమణ పై తెలుగులో మొట్ట మొదటి నాటకం రచించి, చిత్తూరు, మదనపల్లె, నగరి లలో ప్రదర్శించగా వచ్చిన సుమారు యాభై వేల రూపాయల నిధులను ప్రధాన మంత్రి రక్షణ నిధికి ఇచ్చారు. మారుతీరావు రాసిన తొలి కథ 'ఆశాజీవి'. చైనా విప్లవంపై తెలుగులో వచ్చిన మొట్టమొదటి నాటకం 'వందే మాతరం'ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ ప్రచురించింది. నాటి విదేశీ వ్యవహా రాల శాఖ మంత్రి పి.వి. నరసింహా రావు దానికి ఉపోద్ఘాతం రాశారు. 1959, డిసెంబరు 16న 'రాగరాగిణి' అనే నాటకం అప్పటి ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎదుట ప్రదర్శింప బడింది.

తెలుగు నాటక రంగం మీద ఆయన వ్రాసిన వ్యాసాల పరంపర ను ఆంధ్ర విశ్వ విద్యాలయం లోని థియేటర్ ఆర్ట్స్ విభాగంలో పాఠ్య పుస్తకంగా నిర్ణయించారు. ఆయన రాసిన 'కళ్ళు' నాటకం ఉస్మానియా విశ్వవిద్యాలయం మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ విద్యార్థులకు పాఠ్యపుస్తకం. ఆయన రచనల మీద పరిశోధనలు చేసి, ఎం.ఫిల్, మరియు డాక్టరేట్లు సాధించిన వారు కూడా ఉన్నారు. 1963లో 'డాక్టర్ చక్రవర్తి' చిత్రానికి స్క్రీన్ ప్లే రాశారు. మారుతీరావుకు అది మొదటి సినిమా. తొలి ప్రయత్నం లోనే ఉత్తమ కథా రచన కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నంది అవార్డు లభించింది. ఉత్తమ కథా రచయితగా, స్క్రీన్ ప్లే రచయిత గా, సంభాషణల రచయితగా, నటుడిగా ఐదు నందుల్ని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆయన అందుకున్నారు. 1975లో కళ్ళు నాటకానికి ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. ఈ నాటకాన్ని నేషనల్ బుక్ ట్రస్ట్ అన్ని భారతీయ భాషల్లోకి అనువ దించారు. ఇదే నాటకం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. తెలుగు సాహిత్యం వారికి పాఠ్యపుస్తకం గా ప్రతిపాదించారు. 2017లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే కళారత్న పురస్కారం. బుల్లితెర పై ఈటీవీ నిర్వహిస్తున్న 'ప్రతిధ్వని' కార్యక్రమానికి మొదట్లో వ్యాఖ్యా తగా వ్యవహరించి, అన్ని రంగాల కు చెందిన ప్రముఖులను ఇంటర్వ్యూ చేశారు. ఈటీవీ నిర్వహించిన 'మనసున మనస్సై' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. జెమిని టీవీ నిర్వహించిన 'ప్రజా వేదిక', మాటీవీ నిర్వహించిన 'వేదిక', దూరదర్శన్, హైదరాబాద్ ప్రసారం చేసిన 'సినీ సౌరభాలు' మొదలైనవి ఆయన నిర్వహించిన ప్రజాదరణ పొందిన కార్యక్రమాలు. 'ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ' నిర్వహించిన అనేక పోటీల్లో జ్యూరీ సభ్యుల్లో ఒకరిగా వ్యవహ రించారు. జాతీయ చలన చిత్ర అభివృద్ధి మండలి స్క్రిప్ట్ పరిశీలన విభాగంలో పనిచేశారు. గొల్లపూడి 80వ ఏట 2019 డిసెంబర్ 12న మరణించారు.

– రామ కిష్టయ్య సంగనభట్ల...
9440595494

# పడతి చేసే పొదుపు... భవిష్యత్ బాటకు వెలుగు

## ఏప్రిల్ 14 మహిళా పొదుపు దినోత్సవం సందర్భంగా..




పొదుపు చాలా మంచి అలవాటు.. ఆదా చేసిన డబ్బు ఏదైనా అత్యవసర వైద్య పరిస్థితి వంటి కఠినమైన సమయాల్లో ఉపయోగించ బడుతుంది. పెట్టుబడి ద్వారా ఎక్కువ డబ్బును సృష్టించడానికి కూడా దీనిని ఉపయోగించవచ్చు. నేటి మహిళ కుటుంబ ఆదాయంలో భాగస్వామిని అవుతున్నది. అటు తాను ఎంచుకున్న జీవనాధారం లోనూ, ఇటు ఇంట్లోనూ తన బాధ్యతలను ఎంతో సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నది. అయితే చాలా మంది మహిళలు పొదుపు, మదుపుల విషయంలో అంత ఆసక్తి కనబరచడం లేదనేది నగ్న సత్యం.

పొదుపు అంటే వచ్చే ఆదాయంలో ఖర్చులు పోను మిగిలిన దానిలో కొంత భవిష్యత్ అవసరాలకు వెనుకేసుకునే డబ్బు అనుకునేవి గత రోజులు . పొదుపు చేసాక మిగిలిందే ఖర్చు చేయాల్సిన పరిస్థితులు నేడు. పొదుపే భవిష్యత్తులో ప్రణాళిక వేసుకున్న అవసరాలకు, అంచనాలో లేని, ఆకస్మికంగా వచ్చిపడే అవసరాలకు, అలాగే రిటైర్మెంట్ జీవితానికి... ఇలా చాలా సందర్భాల్లో ఆదుకుంటుంది.

పొదుపు, మదుపు... ఒకటేనని అపోహకు తావివ్వకుండా ఈ రెంటి మధ్య చాలా వ్యత్యాసం ఉందని గుర్తెరుగాలి. సాధారణంగా బ్యాంకు, పోస్టాఫీసుల్లో సేవింగ్ అకౌంట్, ఫిక్స్డ్ డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, ఈపిఎఫ్, పిపిఎఫ్, సేవింగ్ సర్టిఫికెట్స్... ఇవన్నీ పొదుపు వర్గంలోకి వస్తాయి. ఇక వివిధ కంపెనీ వాటాలు, మ్యూచువల్ ఫండ్స్ వగైరాల్లో పెట్టే పెట్టుబడిని పొదుపు అనే కన్నా మదుపు అనడం సమంజసం. అలాగే ఎక్కువ వడ్డీ ఆశతో బిచాణా ఎత్తేసే కంపెనీలు, స్కీములలో పెట్టేది కూడా పొదుపు కాదు. పదవీ విరమణ తరువాత, లేదంటే ఇతరత్రా పెద్ద మొత్తంలో డబ్బు చేతికి అందినప్పుడు దాన్ని ఏక మొత్తంలో ఖర్చు పెట్టేయకుండా శేష జీవితం సజావుగా గడపడం కూడా పొదుపు లాంటిదే. అయితే క్రమం తప్పకుండా నిర్ణీత, ఆపై మొత్తం నిరంతరం పక్కన పెడుతూ ఉండే ప్రక్రియనే నిజమైన పొదుపు అని అనాలి.

మనలో చాలా మందిలో పొదుపు అనగానే 'పిసినారి' తనం తో పోల్చుతారు. కానీ పొదుపు అనేది త్యాగం. వచ్చిన ఆదాయాన్నంతా ఖర్చు పెట్టేస్తే అప్పులు తప్పవు. అలాగే ఆదాయానికి మించి ఖర్చు చేసే తత్వం అలవాటుగా మారే ప్రమాదం లేకపోలేదు. అలా కాకుండా మన ఆదాయాన్ని బట్టి మన అవసరాలను అదుపులో పెట్టుకుని ఎంతోకొంతైనా సరే డబ్బు వెనకేసుకోవడం అలవర్చుకోవాలి. ఇందులో భాగంగా అనవసరం అనుకున్న ఖర్చులను తగ్గించుకోవడమో, కొన్ని సుఖాలను, సరదాలను త్యాగం చేయడమో చేయాలి. ఈ పొదుపుతో ఇంకాస్త డబ్బు ఆర్జించినట్టే అవుతుంది. అయితే పొదుపు విషయంలో కఠినం అనిపించినా నిర్ణయాత్మకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఇతర ఖర్చుల ఒత్తిడికి తలొగ్గి, పొదుపు చేయాల్సిన మొత్తాన్నీ వ్యయం చేస్తే ఇక పొదుపు కొనసాగదు. అందుకే చేతికి డబ్బు రాగానే పొదుపు చేయాలనుకున్న మొత్తాన్ని ముందు పొదుపు చేసి, వెహికిల్ లోన్, హౌజింగ్ లోన్, క్రెడిట్ కార్డ్ వగైరా పేమెంట్లు ఉన్నట్లైతే అవి కూడా కట్టేసి ఆ తరువాతే మిగతా ఖర్చులు పెట్టాలి.

మహిళల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు నిర్వహిస్తున్నాయి. ఆడపిల్లలకు పిపిఎఫ్ తరహాలో సుకన్య సమృద్ధి యోజన గత సంవత్సరం అందుబాటులోకి వచ్చింది. దాదాపు అన్నీ బ్యాంకుల్లో మహిళలకు వివిధ సదుపాయాలను కల్పిస్తున్నాయి. వీరు నిర్వహించే సేవింగ్ అకౌంట్ లకు మినిమమ్ బ్యాలన్స్ అంటూ లేకపోవడం, లావాదేవీలకు సర్వీస్ ఛార్జీలు మినాహాంచడం, ఎక్కువ వడ్డీ అందించడం, ఇన్సురెన్స్ కల్పించడం మొదలైన ప్రయోజనాలు అందిస్తున్నాయి. వీరికి ప్రత్యేకంగా వివిధ అవసరాలకు, వ్యాపారాలకు లోన్స్ ఇవ్వడమే కాకుండా వడ్డీలో కూడా రాయితీలు ఇస్తున్నారు.

దుస్తులు, గృహోపకరణాలు వగైరా కొనుగోళ్లవిషయంలో అనవసరపు ఢాంబికాలకు పోకుండా అవసరంమైనవేమిటో చూసుకోవాలి. రోజువారి ఖర్చులను నిత్యావసరాలు, అదనపు ఖర్చులు, ఆస్పత్రి, మందులు... ఇలా రాసి పెట్టుకోవాలి. ఈ చిట్టా మన ఆదాయవ్యయాలను ప్రతిబింభించేలా ఉండాలి. ఐదేళ్లకు చేసిన పొదుపు, గృహ రుణాల చెల్లింపులు, పిల్లల స్కూల్ ఫీజులు, ఇన్సూరెన్స్ ప్రీమియంలు, మందులు, ఆస్పత్రి ఖర్చులు, స్వచ్ఛంధ సంస్థలకు ఇచ్చే విరాళాలు... వీటిపై ఇన్‌కం టాక్స్ మినహాయింపు ఉంటుంది. ఇదికాక ప్రత్యేకంగా మహిళలకు అదనంగా ఇన్‌కం టాక్స్ పరిమితి ఉంటుంది. ఆధునిక మహిళలకు ప్రత్యేకంగా పలు ఇన్సురెన్స్ కంపనీలు మెడికల్ పాలసీలను అందిస్తున్నాయి. ఇన్సురెన్స్ ఉన్నా నగదు రహిత చికిత్స పొందనియెడల సదరు సంస్థలనుంచి పరిహారం పొందడానికి ఆస్పత్రి, మందుల బిల్లులు సకాలంలో పొందుపరచాల్సి ఉంటుంది. అనారోగ్యాలు, అకస్మిక ప్రయాణాలను ఊహించలేం. ఇవి మినహా రాబోయే ఆర్థిక అవసరాలకు ముందుగానే బడ్జెట్ తయారు చేసుకోవాలి. పొదుపు, మదుపుల పై చక్కని అవగాహన కలిగి తదనుగుణంగా వ్యవహరించాలి. అయితే మన సేవింగ్, ఇన్వెస్ట్మెంట్ లకు ఒక లక్ష్యం తప్పక ఉండాలి. అలాగే భవిష్యత్ అవసరాల ప్రాధాన్యత క్రమం తప్పకూడదు. ఒక్కొక్క అవసరానికి తగ్గట్టుగా పొదుపులో, మదుపులో ఒక్కో వ్యూహం ఎన్నుకోవాలి. వాటిని తరచూ సమీక్షించడం మరవద్దు. ఏతావతా క్రమం తప్పకుండా నిరంతరం పొదుపు చేయడం, పొదుపును కూడా అనివార్యమైన ఓ ఖర్చుగా పరిగణించి, తప్పనిసరిగా పొదుపు చేయడం చాలా కీలకం అని గుర్తించాలి.

– రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

• చీకటి పల్లెల్లో
వెలుగులు నింపిన సూర్యుడు

> బాబాసాహెబ్‌గా ప్రసిద్ధి చెందిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత చరిత్రలో ఒక స్మారక వ్యక్తి. భారత రాజ్యాంగ ప్రధాన శిల్పి నుండి అణగారిన కులాల కోసం సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం పోరాటం వరకు, భారత సమాజానికి ఆయన చేసిన అపారమైన కృషిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 న భారతదేశంలో అంబేద్కర్ జయంతిగా జరుపుకుంటున్నాం. డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ ప్రారంభ జీవితం మరియు విద్య సామాజిక న్యాయం యొక్క విజేతగా మరియు భారత రాజ్యాంగ ప్రధాన నిర్మాతగా ఆయన భవిష్యత్తుకు పునాది వేసింది.

అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో మహర్ కులంలో జన్మించారు. సాంప్రదాయకంగా తక్కువ స్థాయి గ్రామ సేవకులుగా ఉండే కులంలో జన్మించిన ఆయన బాల్యంలో కుల వివక్ష యొక్క కఠినమైన వాస్తవాలు ఆయనను బాధించాయి. బాల్యంలో సామాజిక బహిష్కరణ మరియు అవమానాలను ఎదుర్కొన్న అనుభవం కుల వ్యవస్థ యొక్క అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడాలనే లోతైన సంకల్పాన్ని ఆయనలో కలిగించింది.

### రాజ్యాంగ నిర్మాణంలో సహకారం..

భారత రాజ్యాంగం మరియు దాని ముసాయిదా ప్రక్రియ తరచుగా అంబేద్కర్‌కు పర్యాయపదంగా పరిగణించబడతాయి. ఆయనను తరచుగా భారత రాజ్యాంగ పితామహుడిగా పిలుస్తాం రాజ్యాంగ సభ సభ్యులలో అత్యంత ప్రసిద్ధుడు. అంబేద్కర్ నిర్వహించిన పదవులు, అసెంబ్లీలో ఆయన జోక్యం మరియు ప్రసంగాల కారణంగా



భారత రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియలో కీలక వ్యక్తి అయ్యాడు . ఆయన అసెంబ్లీ యొక్క అత్యంత కీలకమైన కమిటీకి, డ్రాఫ్టింగ్ కమిటీకి చైర్మన్‌గా మరియు ఇతర ముఖ్యమైన కమిటీలలో సభ్యుడిగా ఉన్నారు. ప్రపంచ దేశాలకు మన రాజ్యాంగం ఆదర్శంగా ఉండడానికి అంబేద్కర్ గారి కృషి ఎనలేనిది.

### డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దళిత హక్కుల రక్షకుడు

విదేశాల్లో చదువు పూర్తి చేసిన తర్వాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 1920ల ప్రారంభంలో భారతదేశానికి తిరిగి వచ్చారు. ఆ సమయంలో భారతీయ సమాజాన్ని పీడిస్తున్న సామాజిక అన్యాయాలు భీమ్‌రావ్ రామ్‌జీని కుల వివక్ష నిర్మూలన మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం ప్రయాణం ప్రారంభించేలా చేశాయి.బాబాసాహెబ్ జీవిత కథ ఈ లక్ష్యం చుట్టూ తిరుగుతుంది. తగినంత రాజకీయ ప్రాతినిధ్యం మాత్రమే అంటరానివారి సామాజిక స్థితిని సంస్కరించగలదని ఆయన అభిప్రాయ పడ్డారు. కాబట్టి, ఆయన తన వార్తాపత్రికలు, సామాజిక-సాంస్కృతిక వేదికలు మరియు సమావేశాల ద్వారా అంటరానివారిని నిర్వహించడం ప్రారంభించాడు. 1924లో, డాక్టర్ భీమ్‌రావు దళితులలో విద్యను ప్రోత్సహించడం మరియు వారి సామాజిక-ఆర్థిక స్థితిని మెరుగుపరచడం లక్ష్యంగా బహిష్కృత హితకారిణి సభ (బహిష్కృత హితకారిణి సమాజం)ను స్థాపించారు. దళితుల ఆందోళనలను వినిపించడానికి ఆయన "మూక్ నాయక్" (నిశ్శబ్ద నాయకుడు), " బహిష్కృత భారత్ " (బహిష్కృత భారతదేశం) మరియు సమానత్వ జనతా వంటి అనేక పత్రికలను కూడా ప్రారంభించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో జరిగిన మొదటి ప్రధాన ప్రజా ఉద్యమాలలో ఒకటి 1927లో జరిగిన మహద్ సత్యాగ్రహం , ఇది మహారాష్ట్రలోని మహద్‌లోని ప్రజా చెరువు నుండి నీటిని ఉపయోగించుకునే దళితుల హక్కులను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. అదేవిధంగా, 1930లో కాలారామ్ ఆలయ ఉద్యమం హిందూ దేవాలయాలలోకి ప్రవేశించే దళితుల హక్కును పొందేందుకు ప్రయత్నించింది.

### రాజకీయ జీవితం..

అనేక దశాబ్దాల పాటు సాగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజకీయ ప్రయాణంలో శాసన సభ్యుడిగా, పార్టీ నాయకుడిగా, భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ సభ్యుడిగా మరియు స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. అధికారిక రాజకీయాల్లోకి తన మొదటి ముఖ్యమైన అడుగుగా, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 1936 లో దళితులు మరియు శ్రామిక వర్గాల ప్రయోజనాలను సూచించడానికి ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించారు. ఆ పార్టీ 1937 బాంబే ప్రెసిడెన్సీ ఎన్నికలలో పోటీ చేసి కొంత విజయాన్ని సాధించింది, బాబాసాహెబ్‌ను ఒక ముఖ్యమైన రాజకీయ వ్యక్తిగా స్థాపించింది.

### స్వతంత్ర భారతదేశపు తొలి న్యాయమంత్రి...

1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశ మొదటి న్యాయ మంత్రిగా నియమితులయ్యారు . ఈ హోదాలో, ఆయన చేసిన అత్యంత ముఖ్యమైన కృషి హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టడం , ఇది హిందూ వ్యక్తిగత చట్టాన్ని క్రోడీకరించి, సంస్కరించడానికి మరియు వ్యక్తిగత విషయాలలో మహిళలకు సమాన హక్కులు కల్పించడానికి ప్రయత్నించింది. అయితే, ఈ బిల్లును పార్లమెంటు ఆమోదించలేకపోయింది, దీని ఫలితంగా బాబాసాహెబ్ 1951లో నెహ్రూ మంత్రివర్గం నుండి రాజీనామా చేయాల్సి వచ్చింది.

### బౌద్ధమతంలోకి మారడం..

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన కెరీర్ ప్రారంభంలోనే బౌద్ధమతం పట్ల ఆసక్తిని పెంచుకున్నాడు, సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం తన అన్వేషణలో వివిధ తత్వాలు మరియు మతాలను అన్వేషించాడు. 1935 లో , యోలా (నాసిక్)లో జరిగిన అణగారిన వర్గాల ప్రాంతీయ సమావేశంలో, ఆయన మొదటిసారిగా బహిరంగంగా ఇలా ప్రకటించారు. "నేను హిందూ మతంలో జన్మించాను, కానీ నేను హిందువుగా చనిపోను". 1956 అక్టోబర్ 14 న , నాగ్‌పూర్‌లో జరిగిన ఒక భారీ బహిరంగ కార్యక్రమంలో డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ అధికారికంగా బౌద్ధమతంలోకి మారారు . ఆయన నిర్ణయం కేవలం వ్యక్తిగత ఆధ్యాత్మిక ఎంపిక మాత్రమే కాదు, హిందూ కుల వ్యవస్థను తిరస్కరించే లక్ష్యంతో కూడిన రాజకీయ మరియు సామాజిక చర్య కూడా. ఇక్కడి నుండి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన జీవితాంతం బౌద్ధమతాన్ని వ్యాప్తి చేయడానికి గడిపారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మతమార్పిడి భారతీయ సమాజం మరియు రాజకీయాలపై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఇది దళితులలో బౌద్ధమతంలోకి మారడానికి ఒక సామూహిక ఉద్యమాన్ని రేకెత్తించింది , దీనిని దళిత బౌద్ధ ఉద్యమం అని పిలుస్తారు, ఇది నేటికీ కొనసాగుతోంది. ఆయన జీవితంలో చివరి సంవత్సరాల్లో, ఆయన ఆరోగ్యం మరింత దిగజారింది, మరియు ఆయన డిసెంబర్ 6, 1956న మరణించారు. ఆయన జన్మదినాన్ని 'అంబేద్కర్ జయంతి'గా ప్రభుత్వ సెలవు దినంగా జరుపుకుంటాం. తన మరణానంతరం 1990లో భారతరత్న అవార్డు లభించింది.



జాజుల దినేష్
పొలిటికల్ సైన్స్ లెక్చరర్,
నాగార్జున ప్రభుత్వ కళాశాల
(నల్గొండ)
సామాజిక విశ్లేషకులు..
ఎం.ఏ. ఏంఎడ్, సెట్,
పిజిడిసిఏ.
9666238266

# రాజీపడని పోరాటయోధుడు అంబేద్కర్..


నవబుద్ధుడు నవభారత దర్శకుడు, గొప్ప విద్యావేత్త , మేధావి, రాజీపడని పోరాటయోధుడు, రాజ్యాంగ పిత, అందరి బంధువు, ఆధునిక మనువు, సమసమాజ స్వాప్నికుడు, సమ సమాజ స్థాపకుడు, భారత సమాజానికి పరిచయం అక్కరలేని మహోన్నత వ్యక్తి అంతర్లేని సమాజం కోసం తన జీవితాన్ని ధారపోసిన ఉత్తముడు, అన్ని వర్గాల ప్రజలు అభిమానించి గౌరవించే వ్యక్తులలో ఆయన ఒకరు ఆయనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. ముఖ్యంగా సామాజిక తరగతుల అభివృద్ధికై ఆయన చేసిన మొదటి పోరాటం కులం మతం పైన. భారత సమాజంలో కులం యొక్క పునాదులు ఎంత బలంగా ఉన్నాయో అంబేద్కర్ గుర్తించారు. కులం మతం యొక్క సంబంధాలు ఈ సమాజాభివృద్ధి పై వాటి పాత్రను తెలుసుకున్నాడు. దాన్నుంచి పాఠాలు నేర్చుకుని అనుభవాలను విశ్లేషించి చెప్పారు. కుల మతాలలోని ఉన్న కుళ్ళునంత ఎండగట్టాడు. భారత సమాజాన్ని పట్టి పీడిస్తున్న మన వాదాన్ని తగలబెట్టాలని నిలువెత్తు చాటి మనువాదం నుంచి విముక్తి పొందడమే మార్గమని ఆ దిశగా నడిపించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్. అంబేద్కర్ ఇప్పటి మధ్యప్రదేశ్లోని మహర్ కులం లో 1891 సంవత్సరం ఏప్రిల్ 14న భీమాబాయి ,రాంజీ సక్ పాల్ దంపతులకు జన్మించారు. ఆయన మొదటి నుంచి ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారు. అంబేద్కర్ ఆరేళ్ల అప్పుడే తల్లి భీమాబాయి నీ కోల్పోయాడు. ఊహ తెలియని వయసు నుంచే అనేక కష్టాలు చూసి చూశాడు.అంబేద్కర్ తండ్రి రాంజీ ఉద్యోగం విరమణ చేశారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా చదువుపై ఉన్న మక్కువను మాత్రం అంబేద్కర్ చంపుకోలేదు. పాఠశాలలో ఇతర కులాలకు చిన్న పిల్లలకు దూరంగా ఓ గోనె పట్టా వేసుకొని పాఠాలను శ్రద్ధగా విని విజ్ఞానవంతుడయ్యాడు. చిన్నతనంలోనే అంటరానితనం ఎలా ఉంటుందో స్వయంగా అనుభవించాడు. ఓ రోజు మరో ఊరు నుంచి ఎడ్లబండిపై ప్రయాణిస్తుంటే బండి తోలేవాడు వీరిని తక్కువ కులం అని బండి నుంచి దించేశాడు. అలాగే కుళాయి నుంచి నీళ్లు తాగుతుంటే ఇతర కులస్తులు దండించిన తీరు అంబేద్కర్ ను వేదనకు గురిచేసింది. చిరుప్రాయంలోనే అవమానాలను చీదరింపులు ఎలా ఉంటాయో ఆ పసి హృదయాన్ని కి అర్థమైంది. అంబేద్కర్ లో చదువుకోవాలనే తపన అంటరాని గుర్తించిన ఓ బ్రాహ్మణుడు అన్నం పెట్టి ఆదరించాడు. విజ్ఞానాన్ని అందించాడు. ఆ గురువు పేరు ను తన పేరులో మొదటగా చేర్చుకుని గురువుని గౌరవించాడు అంబేద్కర్. లండన్ సిటీ లైబ్రరీలోని పుస్తకాలు బ్రిటిష్ మ్యూజియం లోని ప్రపంచంలో ఎక్కడ దొరకని పుస్తకాలను చదివిన వారిలో కారల్ మార్క్స్ మొదటి వ్యక్తి కాగా రెండో వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కావడం గమనార్హం. కొలంబియా లండన్ విశ్వవిద్యాలయాల నుంచి పి హెచ్ డి, డీఎస్సీ ,పట్టాలు అందుకున్నాడు. ఉన్నత విద్య అభ్యసించిన అంబేద్కర్ పై ఆధిపత్య పెత్తందారి వర్గాలు అసూయతో అక్కసు వెళ్లగక్కాయి. అంబేద్కర్ నిరంతర అధ్యయన శీలి. అందుకే తొలుత ఉన్న అభిప్రాయాలను తర్వాత కాలంలో మార్చుకున్నాడు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా



నడుస్తున్న ప్రజా ఉద్యమాలను బలపరుస్తూ పోరాటయోధుల అక్రమ కేసులను తీసుకొని వాదించాడు. అనేకమంది యోధులను కుట్రకేసులో బలికాకుండా చేయటంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిది. దళితుల్ని చైతన్యం చేయటం కోసం దళిత విముక్తి సంఘాన్ని 1924 సంవత్సరంలో ఏర్పాటు చేశారు. మహారాష్ట్రలోని మహర్ లోని చౌదరి చెరువులో ఆధిపత్య కులాలకే హక్కు ఉండేది. అట్టడుగు వర్గాల ప్రజలు ముఖ్యంగా దళితులకు ఆ చెరువులో నీళ్లు తాగే అవకాశం లేదు. దీంతో దళితుల్ని చైతన్యపరిచి వేలాది మందితో ఊరేగింపుగా వెళ్లి మహార్ చౌదరి చెరువులో నీళ్లను తాగారు. దీంతో ఈ సంఘటన ఆ రోజుల్లో పెను సంచలనాన్ని సృష్టించింది. ఫలితంగా అంబేద్కర్ ఆధిపత్య వర్గాల నుంచి అగ్రహారానికి గురయ్యాడు. ఆయన ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే ను గురువుగా చెప్పుకున్నాడంటే ఆయన గొప్పతనాన్ని నేటి సమాజం అర్థం చేసుకోవచ్చు. 1927 డిసెంబర్ 25న అంబేద్కర్ మనుస్మృతి ని దహనం చేయడం పెద్ద దుమారం రేపింది. అంబేద్కర్ సంపాదకత్వంలో ముక్ నాయక్ పక్షపత్రిక నడిచింది. 1927 సంవత్సరంలో బహిష్కృత భారతి మరాఠీ పక్ష పత్రిక ప్రారంభించాడు. కులాన్ని ఉపయోగించి విలువైన రచనల్ని అందించాడు. ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ని 1936 సంవత్సరంలో స్థాపించాడు. కమ్యూనిస్టులను బల పరచాల్సిన అవసరాన్ని గుర్తించి బొంబాయ్ నియోజకవర్గంలో డాంగే కమ్యూనిస్టు నాయకులతో కలిసి ఎన్నికలలో పాల్గొన్నాడు. బొంబై కౌన్సిల్ లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన గళాన్ని వినిపించాడు. ఆ కౌన్సిల్ లో మంత్రుల జీతభత్యాలు పెంచాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో దాన్ని అంబేద్కర్ తీవ్రంగా వ్యతిరేకించాడు. ప్రభుత్వం అంటే ప్రజల డబ్బు కు ధర్మకర్తల లాంటి వారన్నాడు. ప్రజల డబ్బును ఇష్టా రీతిగా ఖర్చుచేయడం తగదని నాయకులను సూచించడం. రూపాయలు ఐదు వందలకు బదులుగా 75 నిర్ణయిస్తే సముచితంగా ఉంటుందని అంబేద్కర్ స్పష్టం చేశాడు. కార్మిక కర్షక సమస్యలను సభల్లో లేవనెత్తి చర్చకు పెట్టాడు. దేశంలోని లక్షలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచాలని అణిచివేయబడుతున్న వారిని అభివృద్ధిలోకి తీసుకురావాలని కోరుకున్నాడు. నీ నిచ్చిన్న మెట్ల కులవ్యవస్థను సమూలంగా నిర్మూలన చేయడం కోసం అనేక వర్గాలను అన్వేషించాడు. రిజర్వేషన్లు సంక్షేమ పథకాలు కులాంతర వివాహం సహపంక్తి భోజనాలు భూములను జాతీయ లాంటి తదితర అంశాలను సూచించాడు. ఎర్రవాడ జైలులో గాంధీ నిరాహార దీక్ష ప్రారంభించినప్పుడు మహాత్ములు వస్తుంటారు పోతుంటారు కానీ అంటరానివారు మాత్రం అంటరానివారు గానే మిగిలి పోతున్నారు.... అని నిలువెత్తు చాటిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్. దళిత హక్కుల కోసం సామాజిక హోదా కోసం ఆయన ఎన్నో పోరాటాలు నిర్వహించారు. స్వాతంత్రం అనంతరం ఏర్పడిన ఏడుగురు సభ్యుల రాజ్యాంగ రచన కమిటీకి అంబేద్కర్ చైర్మన్ గా ఉన్నాడు. రాజ్యాంగ రచనలో సింహభాగం అంబేద్కర్ కృషే." రాజ్యాంగం ఎంత ఉన్నతమైందో అది అమలు కానప్పుడు చెత్త బుట్టలో పడేసిన చిత్తు కాగితంతో సమానమేనని అనగలిగాడు అంబేద్కర్. రాజ్యాంగ అమలు పై ఆయన అనుమానాలు వ్యక్తం చేశాడు. 1951 ఫిబ్రవరి 5న అంబేద్కర్ ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందలేదు. కాంగ్రెస్కు సభలో మెజార్టీ ఉన్న ఆ బిల్లు ఆమోదం పొందక పోవడంతో అంబేద్కర్ ఆవేదనకు చెందాడు. బిల్లు ఆమోదం లభించినందుకు నిరసనగా న్యాయశాఖ మంత్రి పదవిని రాజీనామా చేశాడు. "మహిళలు సాధించిన ప్రగతినే.... నేను దేశప్రగతికి కొలమానంగా భావిస్తానని" ప్రకటించిన మహోన్నత వ్యక్తి స్త్రీ పక్షపాతి అంబేద్కర్. "హిందువుగా పుట్టడం నా చేతుల్లో లేకపోయినా హిందువుగా మాత్రం చనిపోనని " చెప్పిన ఆయన 1956 అక్టోబర్ 14న నాగపూర్లో బౌద్ధ మతాన్ని స్వీకరించాడు. బౌద్ధం స్వీకరించి రెండు నెలలు గడవకముందే 1956 డిసెంబర్ 6న భారత సభ్య సమాజం నుంచి ఆ మహానుభావుడు భౌతికంగా దూరం అయ్యాడు." ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ, ది బుద్ధ అండ్ హిజ్ ధర్మ, కుల నిర్మూలన, శూద్రులు అంటే ఎవరు, అస్పృశ్యులు అంటే ఎవరు, బుద్ధుడు ధర్మం, ఇలాంటి ముఖ్య రచనలు వారివి. భారత ప్రభుత్వం ఆయన చేసిన సేవకు గుర్తింపుగా 1991 సంవత్సరంలో భారతరత్న అవార్డును ప్రకటించి గౌరవించింది. భారత రాజ్యాంగ కర్తగా ఆయన ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదిగి ఒదిగిన తీరు మంత్రముగ్దులను చేస్తుంది. కులం మతం పట్ల ఈ సమాజం గమనం పట్ల ఆయనకున్న అవగాహన ఆచరణ అనగారిన జనాలను ఆలోచింపచేస్తోంది. ఆ ఆలోచనే వారిని సామాజిక ఉద్యమాల వైపు మళ్ళిస్తుంది. నేటి తరం లో ఉన్న యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన సిద్ధాంతాలను అనుసరిస్తూ ముందుకు నడవడమే నేటి సమాజంలో ఉన్న యువత ముఖ్యం లక్ష్యంగా తీసుకోవాలి...

– నరేష్ జాటోత్
రాజనీతి శాస్త్రం అతిథి అధ్యాపకుడు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రామన్నపేట
8247887267

# ఎన్ని ఉదయాలు ఉరితీసినా..!



సూర్యుడు పక్కమీంచి లేచే సరికే
వారు దూది పింజల్ని దువ్వుతుంటరు
పోగులను రాట్నంపై మెల్లగా వడుక్కుంటూ
వారు జీవితపు దారుల్ని ఎతుక్కుంటరు
పరువుకు కేరాఫ్ గా నిల్చిన పద్మశాలీలు
జగతికి జానెడు గుడనిచ్చి మానాలకు
ఇతిహాసపు పురుషుడై ఇంపుగా నిలుస్తడు.

కండలను కర్గిస్తూ కండెలను చుడ్తూ
వరి కంకిలా మొగ్గం పై వంగిపోయి
బట్ట సాగుతుంటే బాధలన్నీ మర్చిపోతడు
ముఖంలో నిండు వెన్నెలలు పూయకున్నా
పండుగలకు కన్నీళ్ల ను పొంగించుకుంటూ
చీరలపై మాత్రం చిత్రాల సింగిడిని గీస్తడు.

పొట్లిపోయ్న వాసాలు చిట్లిపోయ్న ఎనగర్రలు
గూనిపోయ్న గోడలు పగిలిపోయ్న పెంకులు
శీకుడుపట్టిన బనీన్లు శిల్లులు పడ్డ లుంగీలు
ఒకవైపు ఆకలి మంటలు మరో వైపు అప్పుల
కుప్పలు ఇదీ నేటి నేతన్న గుండెను పిండే దుస్థితి
ఇదీ నడుస్తున్న చరిత్ర గతి.

అగ్గిపెట్టెలో పట్టే చీరను నేసి కీర్తి శిఖరంఎక్కినా
ఏలికలు మాటల పల్లకిలో ఊరేగించినా
ఇప్పుడు గ్లోబలైజేషన్ ఊడలు దిగి నేతన్న
ఊపిరిని ఊదేసింది ఉన్న ఊర్ని కన్న వార్ని
ఇడ్శిపెట్టి గియాల నేతన్న పట్నంలో పెద్ద మాల్
లకు కర్ర పట్టుకొని పెద్ద కాప్లదారుడైండు.

పాడెకైనా పాపకైనా దేవుడికైనా దానవుడికైనా
నేతన్న చెయ్యే తిరగాలి. మగువల అందాలకైనా
అవని బంధాలకైనా నేతన్నే పెద్ద డైరెక్టర్
ఎన్నుకున్న ఏలికలే పన్నుల బండ కేసి
బాదుతుంటే పోగులే నేతన్న పేగులను
వేలాడదీస్తున్నాయి. ఎన్ని ఉదయాలు నేతన్న ను
ఉరితీసినా కొత్త పొద్దు కోసం ఎదురుచూస్తూనే
ఉంటాడు.

– తాటిపాముల రమేశ్ (తార)
వరంగల్
7981566031

# కుల వివక్ష చీకట్లను చిదిమిన సూరీడు అంబేద్కర్

1928లో సాధారణంగా ప్రారంభమైన డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ జయంతిని నేడు దేశ విదేశీ స్థాయిలో "భామ్ జయంతి" లేదా "సమానత్వ దినం" పేరుతో కూడా భారీ స్థాయిలో నిర్వహించడం సముచితంగా ఉన్నది. 14 ఏప్రిల్ 1891 రోజున మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇండోర్ సమీప మోహ్ గ్రామంలోని దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ స్వతంత్ర భారత చరిత్రలో చెరగని సంతకం చేసే స్థాయికి ఎదిగారు. చిన్నతనం నుంచే పాఠశాలలో కుల వివక్ష ఎదుర్కొంటూనే అత్యంత చురుకైన విద్యార్థిగా ఎదుగుతూ, ముంబాయి ఎల్ఫిన్‌స్టన్ కాలేజీలో చదివి, అమెరికన్ కొలంబియా విశ్వవిద్యాలయం, యూకె లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో రెండు డాక్టరేట్లు పొందిన తొలి దళిత భారతీయుడిగా కీర్తి గడించారు.

### భారత రాజ్యాంగ పితామహుడు..

భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా అందించిన విశిష్ట సేవలతో పాటు జూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకుడిగా, ఎకానమిస్ట్‌గా, సామాజిక కార్యకర్తగా, ముంబాయి లా కళాశాల ప్రిన్సిపల్‌గా, ప్రొఫెసర్‌గా డా: భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ చేసిన కృషి అనన్యసామాన్యం, అభినందనీయం. స్వతంత్ర భారత తొలి కెబినెట్‌లో న్యాయ శాఖమంత్రిగా తన ముద్రను పరిచయం చేసిన అంబేద్కర్ సామాజిక సేవకుడిగా కుల వివక్ష, అంటరానితనం, దళిత అణగారిన వర్గాల మహిళలకు విద్య ద్వారా సాధికారత సాధన, సామాజిక సమానత్వ సాధన, మానవ హక్కుల పరిరక్షణ లాంటి పలు ఉద్యమాలను ముందుండి నడిపారు. 29 ఆగష్టు 1947న భారత రాజ్యాంగ రచన కమిటీకి చైర్మన్‌గా నియమింపబడిన అంబేద్కర్ రాజ్యాంగ రచన పూర్తి చేసి 26 నవంబర్ 1949న నాటి రాజ్యాంగ అసెంబ్లీ అంగీకారం తెలపడం, అది 26 జనవరి 1950 నుంచి అమలులోకి రావడం మనకు తెలుసు. 1990లో మరణానంతరం భారత రత్న పురస్కారం పొందిన అంబేద్కర్ మేధో సంపత్తి అపారం.

### అసాధారణ సామాజిక కార్యకర్త అంబేద్కర్..

భీమ్ జయంతి శుభ గడియల్లో అంబేద్కర్ చేసిన సామాజిక విలక్షణ కృషికి ప్రతిరూపంగా సామాజిక సమన్యాయం, పౌర స్వేచ్ఛ పరిరక్షణ, సోదరభావం, మానవ హక్కుల సంరక్షణ లాంటి అంశాలను సుసాధ్యం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసి "బాబాసాహెబ్" అంటూ గౌరవంగా పిలువబడ్డారు బ్రాహ్మణ సమాజానికి వ్యతిరేకంగా సమానత్వ సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేయడానికి "బహిష్కృత్ హితకరిని సభ" అనే కుల రహిత సమాజ స్థాపన ఉద్యమానికి నాయకత్వం వహించారు. దేవాలయాల్లో ప్రవేశాల నిషేధాలు, పూజారుల ప్రవర్తనకు వ్యతిరేకంగా గళం విప్పడం, కుల వ్యవస్థను ఎదిరిస్తూ మానవ హక్కుల స్థాపనకు ఎనలేని కృషి చేశారు.

– డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037.

# అనకాపల్లి విషాదం..

## - మృతుల కుటుంబాలకు రూ.15లక్షల పరిహారం



**అనకాపల్లి, ఏప్రిల్13 (నినాదం న్యూస్) :** అనకాపల్లి జిల్లాలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన అగ్నిప్రమాదం ఘటనలో ఎనిమిది మంది మృతి చెందడం తీవ్ర విషాదం నింపింది. కొటవురట్ల మండలం కైలాసపట్నంలో జరిగిన ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. అగ్నిప్రమాదంలో మరణించిన ఒక్కొక్కరికీ రూ.15లక్షలు చొప్పున ఆయా కుటుంబాలకు పరిహారంగా అందించనున్నట్లు హౌంమంత్రి అనిత వెల్లడించారు. అగ్నిప్రమాదం ఘటన గురించి తెలుసుకున్న హౌంమంత్రి అనిత హుటాహుటిన అక్కడికి వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా హౌంమంత్రి అనిత మాట్లాడుతూ.. అనకాపల్లి అగ్నిప్రమాదంపై స్థానికులు, అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టారన్నారు. ప్రమాదంలో ఎనిమిది మంది మృతిచెందగా.. ఏడుగురికి గాయాలయ్యాయన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. అగ్నిప్రమాదంపై సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేశ్ ఆరా తీశారన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరుగుతుందని చెప్పారు. బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఇలాంటి ఘటనలు జరిగితే రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు చొప్పున పరిహారం ఇచ్చేదని.. సీఎం చంద్రబాబు మానవతా దృక్పథంతో ఇచ్చిన ఆదేశాలతో రూ.15 లక్షల పరిహారం ప్రకటిస్తున్నట్లు అనిత వెల్లడించారు.

# జగన్ అక్రమాలన్నీ బయటకు తెస్తా..

## - అందుకే రాజకీయాల్లోకి వస్తున్నా : రిటైర్డ్ ఐపీఎస్



**కోనసీమ జిల్లా, ఏప్రిల్13 (నినాదం న్యూస్) :** రిటైర్డ్ ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావు సంచలన ప్రకటన చేశారు. తాను రాజకీయ రంగ ప్రవేశం చేయాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. రాజకీయాల్లోకి ఎప్పటికైనా రావడం అవసరం అనిపించిందని, అందుకే నేటి నుంచి రాజకీయాల్లోకి వస్తున్నట్లు తెలిపారు. మెరుగైన సమాజం కోసం పాటుపడేందుకే వస్తున్నానని, అంతేకానీ పదవులు ఆశించి మాత్రం కాదని వెల్లడించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు, వ్యక్తిగత కక్షలు లేవని చెప్పారు ఏబీ వెంకటేశ్వర్లు. అయితే జగన్ అక్రమాలను మాత్రం కచ్చితంగా బయటకు తెస్తానని పేర్కొన్నారు. కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం ఠాణేలంక గ్రామంలోని కోడికత్తి శ్రీను కుటుంబాన్ని పరామర్శించారు ఏబీవీ. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.."జగన్ అరాచకాలు ఒక్కొక్కటిగా బయటకు తెస్తాం. ఆంధ్రప్రదేశ్‌లో కోడికత్తి శ్రీను లాంటి జగన్ బాధితులు వందలు, వేలల్లో ఉన్నారు. వాళ్లందరికీ నా వంతు సహాయం చేసి వారి కష్టాలు, కన్నీళ్లు తుడిచేందుకు ప్రయత్నిస్తా. జగన్ ప్రభుత్వంలో అక్రమాలు, అన్యాయాలను అందరి సహాయంతో బయటపెడతా. నా ప్రయత్నాన్ని, ప్రయాణాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరుతున్నా. నేను అందరికీ అందుబాటులో ఉంటా. జగన్ గురించి ఏం చెప్పాలనుకున్నా 7816020048 వాట్సాప్ నంబర్‌కి సమాచారం పంపొచ్చు. కోడి కత్తి శ్రీనుకు న్యాయం జరగాలి. అతనిపై టెర్రరిస్టులపై పెట్టే కేసులు పెట్టారు. అధికారం ఉపయోగించి పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ఉపయోగించారు. ఆరేళ్లపాటు బెయిల్ రాకుండా చేసి శ్రీను జీవితాన్ని అంధకారం చేశారు. ఇలాంటి బాధితులకు చేతనైనంత సాయం చేస్తా. వారిని తిరిగి నిలబెట్టేందుకు ప్రయత్నిస్తా. సండూర్ పవర్‌తో మొదలైన జగన్ మోహన్ రెడ్డి అక్రమ ఆర్థిక సామ్రాజ్యం నేడు లక్షల కోట్లకు చేరింది. రూ.25 కోట్లతో జగన్ కొన్న సెకండ్ హ్యాండ్ సండూర్ పవర్‌లోకి వందల కోట్ల అనుమానాస్పద నగదు విదేశాల నుంచి వచ్చింది. డబ్బంతా ప్రజలదే.. జగన్ కష్టపడి సంపాదించింది కాదు. జగన్, అతని అనుచరులు దోచుకున్న సొమ్మును చట్టపరంగా బయటకు కక్కేలా పోరాటం చేయాలి. ఆయన అక్రమాస్తులపై కేసులన్నీ లాజికల్ కంక్లూషన్?కి రావాలి. నాకు, జగన్?కు ఉన్న వివాదాల ఎకౌంటు క్లోజ్ అయిపోయింది. జగన్ చేయాల్సింది చేశారు.. నేను చేయాల్సిన పోరాటం నేను చేశా. ఇక ఇది కొత్త అధ్యాయమని" చెప్పారు.

# ట్రంప్ సుంకాలు ఆర్థిక వృద్ధిని దెబ్బతీస్తాయి



**అమరావతి, ఏప్రిల్13 (నినాదం న్యూస్) :** ట్రంప్ సుంకాలు వాణిజ్య యుద్ధానికి దారితీస్తాయని.. లేకుంటే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక విపత్తు లేదా మాంద్యం వస్తుందని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు తెలిపారు. చాలా మంది ముఖ్యంగా ప్రభుత్వ వర్గాల నుంచి ట్రంప్ సుంకం భారతదేశాన్ని ప్రభావితం చేయదని భావిస్తున్నారని చెప్పారు. భారతదేశం వృద్ధి ప్రారంభమైనప్పుడు ప్రోత్సాహకరంగా లేదా కుంటుపడదని.. దాని రాష్ట్రాల విరాళాలు నిస్సందేహంగా ప్రభావితం కావచ్చని ఎందుకంటే వారి ఆర్థిక వృద్ధి పడిపోతుందని యనమల రామకృష్ణుడు తెలిపారు. అమెరికా టారిఫ్‌ల ప్రభావం మరింత నిరుద్యోగం, అధిక ద్రవ్యోల్బణాన్ని సృష్టించే అవకాశం ఉందని యనమల రామకృష్ణుడు అన్నారు. ఈ రెండూ సాధారణ ప్రజలకు ఆదాయం లేదా తక్కువ ఆదాయం, వారి జీవన పోరాటం మరింత క్లిష్టమైనదని.. వారి జేబుల్లో పొదుపు ఉండదని చెప్పారు. అందువల్ల ప్రభుత్వాలు, ప్రజలపై ఆర్థిక ఒత్తిడి అనివార్యమైనప్పుడు వాటిని పోషించడానికి ప్రభుత్వ వ్యయం పెరుగుతుందని.. ఎందుకంటే తక్కువ వృద్ధి, తక్కువ ఆదాయాలు ప్రజల అంచనాలు పెరుగుతాయని యనమల రామకృష్ణుడు అన్నారు. ప్రభుత్వంపై అప్పుల భారం, వ్యక్తిగత రుణాలు ఈనాటి ఆర్థిక పరిస్థితిని మరింత కుంగదీస్తున్నాయని యనమల రామకృష్ణుడు చెప్పారు. షేర్ మార్కెట్ల ఆకస్మిక పతనం ప్రజల పెట్టుబడులను తినేస్తుందని అన్నారు. ట్రంప్ టారిఫ్ ట్రంపెట్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపిస్తోందని చెప్పారు. దీని ప్రభావం భారత రాష్ట్రాల (ఏపీతో సహా) ఆర్థికాభివృద్ధి ప్రమాదం ఎంతో దూరంలో ఉండకపోవచ్చని అన్నారు. ప్రభుత్వాలు సరైన మార్గంలో పరిస్థితిని పరిష్కరించడానికి తమ ప్రయత్నాన్ని వర్తింపజేస్తే, ఇది స్వచ్ఛ భారత్ మొదలైన దర్శనాల మొత్తం అమలుకు సహాయపడుతుందని.. లేకుంటే గందరగోళాన్ని పెంచుతుందని యనమల రామకృష్ణుడు వెల్లడించారు.

# సొంత నియోజకవర్గంలో మరో హామీకి నారా లోకేష్ శ్రీకారం

**అమరావతి, ఏప్రిల్13 (నినాదం న్యూస్) :** మంగళగిరిలో ఓడిపోయిన తర్వాత తాను ఈ నియోజకవర్గ ప్రజలకు మరింత దగ్గరయ్యానని మంత్రి నారా లోకేష్ తెలిపారు. యువగళం పాదయాత్రలో మరో హామీకి మంగళగిరి నియోజకవర్గంలో లోకేష్ అంకురార్పణ చేశారు. మంగళగిరి నియోజకవర్గం చిన్న కాకానిలో వంద పడకల ఆస్పత్రికి మంత్రి నారా లోకేష్ ఇవాళ భూమి పూజ చేశారు. చిన్న కాకాని వద్ద 7.35 ఎకరాల్లో 52.20 కోట్ల వ్యయంతో ఆస్పత్రి నిర్మాణం జరుగనుంది. దేశంలోనే అత్యున్నత ఆస్పత్రిగా నిర్మాణం చేయనున్నారు. ఏడాదిలోగా ఆస్పత్రి నిర్మాణాన్ని పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి నారా లోకేష్ గడువు విధించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి లోకేష్ మాట్లాడారు. 1984లో 30 పడకల ఆస్పత్రి కోసం దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శంకుస్థాపన చేశారని మంత్రి నారా లోకేష్ తెలిపారు. యువగళం పాదయాత్రకు వచ్చినప్పుడు స్థానికులు 30 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా చేయాలని తనను కోరారని చెప్పారు ప్రైవేట్ హాస్పిటల్‌కు దీటుగా 100 పడకల ఆస్పత్రి ఉంటుందని స్పష్టం చేశారు. రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. హాస్పిటల్‌లో డీహైడ్రేషన్ సెంటర్‌ను కూడా ఇందులో కలుపుతామని మంత్రి నారా లోకేష్ చెప్పారు. మంగళగిరి పానకాల స్వామి గుడిని కూడా మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. త్వరలో ఆ పనులు కూడా ప్రారంభం అవుతాయని తెలిపారు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. 2019లో ఓడిపోయినప్పుడు తనను చాలామంది కించపరిచే విధంగా మాట్లాడారని అన్నారు. మంగళగిరి ప్రజలు దానికి ధీటుగా తనను గెలిపించి సమాధానం ఇచ్చారని తెలిపారు. అన్ని రంగాల్లో మంగళగిరి నెంబర్ వన్ స్థానంలో ఉండాలనేది తన లక్ష్యం మని ఉద్ఘాటించారు. స్వచ్ఛ మంగళగిరి లక్ష్యంగా అందరం పనిచేయాలని సూచించారు. మంగళగిరిలో చాలామంది హైపర్ టెన్షన్ డయాబెటిక్స్‌తో బాధపడుతున్నారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.



**మంగళగిరిలో ఇంటి పట్టాల పంపిణీ...**
మంగళగిరిలో మన ఇల్లు - మన లోకేష్ తొలిదశ కార్యక్రమానికి ఇవాళ చివరి రోజు.

మూడువేలమంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ తొలిదశ కార్యక్రమాన్ని ఈ రోజుతో మంత్రి నారా లోకేష్ పూర్తి చేయనున్నారు. తాడేపల్లి మహానాడు ప్రాంతానికి చెందిన 478 మందికి, డ్రైవర్స్ కాలనీకి చెందిన 119 మందికి ఇళ్ల పట్టాలను మంత్రి లోకేష్ ఆదివారం నాడు పంపిణీ చేయనున్నారు. సలాం సెంటర్‌కు చెందిన 92 మందికి, ఉండవల్లి సెంటర్‌కు చెందిన 85మందికి, సీతానగరానికి చెందిన – 48 మందికి ఇళ్ల పట్టాలను లోకేష్ పంపిణీ చేయనున్నారు. పద్మశాలీ బజార్‌కు చెందిన 9మందికి, ఉండవల్లికి చెందిన ఒక్కరికీ ఇళ్ల పట్టాలను లోకేష్ ఇవ్వనున్నారు. ఇవాళ మొత్తంగా 832 మంది లబ్ధిదారులకు శాశ్వత ఇంటి పట్టాలను నారా లోకేష్ చేతుల మీదుగా అందజేయనున్నారు. ఈరోజుతో మొత్తం మూడువేల మంది లబ్ధిదారులకు ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమాన్ని లోకెష్ పూర్తిచేయనున్నారు. లబ్ధిదారులకు సొంత ఖర్చులతో బట్టలు, పసుపు కుంకుమ పెట్టి, భోజనాలు ఏర్పాటు చేసి ఉచితంగా పట్టాలను లోకేష్ అందజేస్తున్నారు.

# మరో 30 వేల ఎకరాల భూ సమీకరణకు రంగం సిద్ధం

**అమరావతి, ఏప్రిల్13 (నినాదం న్యూస్) :** రాజధాని అమరావతి పునర్ నిర్మాణానికి కూటమి సర్కార్ సన్నద్ధమవుతోంది. ఆ క్రమంలో రాజధాని భవిష్యత్తు అవసరాలను దృష్టి పెట్టుకొని ముందుకు వెళ్లాలని యోచిస్తోంది. ప్రస్తుతం 29 గ్రామాల్లోని 33 వేల ఎకరాల భూమిని రైతుల నుంచి రాజధాని కోసం.. ప్రభుత్వం ల్యాండింగ్ పూలింగ్ ద్వారా సేకరించింది. అయితే రాజధాని అమరావతి భవిష్యత్తు అవసరాలను దృష్టి పెట్టుకొని మరో 30 వేల ఎకరాలకు పైగా భూమి సమీకరణకు వెళ్లాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అమరావతి కోసం మరో 44 వేల ఎకరాల భూమి సమీకరణకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. తూళ్లురు, అమరావతి, తాడికొండ, మంగళగిరిలో ఈ భూ సమీకరణ చేపట్టనున్నట్లు సమాచారం. అయితే రాజధాని ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ఇప్పటికే కేంద్రం ఓకే చెప్పింది. దీనికి తోడు రాజధాని గ్రామాలను తాకుతూ.. ఇన్నర్ రింగ్ రోడ్డు సైతం రానుంది. ఈ రెండింటికి మధ్య తాడికొండ, తూళ్లురు, అమరావతి మండలాల్లోని కొన్ని గ్రామాల్లో రైల్వే ప్రాజెక్టులతోపాటు ఇతరు ప్రాజెక్టల కోసం ఇక్కడి భూముల కొంత భాగాన్ని ల్యాండ్ పూలింగ్ కిందకు తీసుకు రావాలని భావించినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వం ముందుగా తమను ఒక దారికి తీసుకు వచ్చిన తర్వాత విస్తరణకు వెళ్లితే బావుంటుందనే అభిప్రాయం రాజధాని రైతుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే రాజధానిలో సమస్యలు ఉన్నాయని.. వాటి పరిష్కారంపై దృష్టి సారించాలని వారు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర విభజనతో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ దేశ చిత్ర పటంలో నిలిచిపోయింది. అదే సమయంలో ఏపీ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కూటమి ఘన విజయం సాధించింది. దీంతో చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం రాష్ట్ర రాజధాని కోసం అన్వేషణ ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తం అన్ని ప్రాంతాలకు సమాన దూరంలో రాజధాని ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో గుంటూరు జిల్లా తూళ్లురు, వెలగపూడి పరిసర గ్రామాలతోపాటు మరో 27 గ్రామాలతో రాజధాని



నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. ఆ క్రమంలో రాజధాని నిర్మాణం కోసం వేలాది ఎకరాలను ఆయా ప్రాంతాల్లోని ప్రజలను, రైతులను ఒప్పించి ప్రభుత్వం తీసుకుంది. అలా రాజధాని అమరావతి నిర్మాణం ప్రారంభమైంది. ఇంతలో ఎన్నికలు వచ్చాయి. 2019లో ఓటర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. దీంతో వైఎస్ జగన్ ప్రభుత్వం కొలువు తీరింది. గతంలో ప్రతిపక్ష నాయకుడిగా రాజధాని అమరావతికి అసెంబ్లీలో మద్దతు ప్రకటించిన వైఎస్ జగన్.. అదే అసెంబ్లీలో ముఖ్యమంత్రిగా మూడు రాజధానులంటూ కీలక ప్రకటన చేశాడు. దీంతో రాజధానికి భూములు ఇచ్చిన రైతుల్లో అలజడి ప్రారంభమైంది. ఆ అలజడి.. ఐదేళ్ల పాటు సాగింది. ఇక 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత కానీ రైతుల్లో ఆ అలజడి తగ్గలేదంటే అతిశయోక్తి కాదన్నది సుస్పష్టం. అలా చంద్రబాబు సారథ్యంలో మళ్లీ రాజధాని అమరావతి పునర్ నిర్మాణానికి అడుగులు పడ్డాయి. దీంతో ముందు తమ సమస్యలు పరిష్కరించి.. ఆ తర్వాత రాజధాని విస్తరణ చేపడితే బావుంటుందనే అభిప్రాయం ఆ ప్రాంతా రైతులు, ప్రజలల్లో వ్యక్తమవుతోంది.

# భూమనపై టీటీడీ బోర్డ్ చైర్మన్ సంచలన వ్యాఖ్యలు

**తిరుపతి, ఏప్రిల్13 (నినాదం న్యూస్) :** తిరుపతి గోశాలలో వందలాది గోవులు మరణించాయంటూ ప్రచారం నిర్వహిస్తున్న వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిపై టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు నిప్పులు చెరిగారు. ఆదివారం తిరుపతిలో బీఆర్ నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. హిందూ వ్యతిరేక అయిన భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ బోర్డ్ చైర్మన్‌గా పని చేయడం దురదృష్టకరమన్నారు. ఆయన హిందువే కాదు.. ఆయనవన్నీ వేషాలేనంటూ భూమన కరుణాకర్ రెడ్డిపై మండిపడ్డారు. ఆయన.. తన పిల్లలకు ఏ సంప్రదాయంలో వివాహం చేశాడో అందరికీ తెలుసునన్నారు. ఐదారు నెలల తమ పాలనలో టీటీడీలో గతంలో ఏమేమి జరిగిందో చూశామని చెప్పారు. అన్నింటిలోనూ భూమన కరుణా కర్ రెడ్డి కమిషన్లు దండుకొన్నారన్నారు. ఆయన ఈ పదవి నుంచి దిగి పోతూ.. రూ.1600 కోట్ల ఇంజనీరింగ్ వర్క్స్‌కు ఆర్డర్ ఇచ్చారని ఈ సందర్భంగా బీఆర్ నాయుడు వివరించారు. ఈ వర్క్స్ పొందిన వారి నుంచి కరుణాకర్ రెడ్డి 8 నుంచి 10 శాతం మేర కమిషన్ తీసుకున్నాడని విమర్శించారు. ఇంకా చెప్పాలంటే భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ బోర్డ్ చైర్మన్‌గా పని చేయలేదు.. కమీషన్ల చైర్మన్‌గా పని చేశాడని వ్యంగ్యంగా పేర్కొన్నారు. కమీషన్ లేకుండా ఆయన ఏ పని చేయలేదని కుండు బద్దలు కొట్టారు. ప్రతి దాంట్లో కమీషన్ తీసుకున్న వ్యక్తి భూమన కరుణాకర్ రెడ్డి అని.. అలాంటి వ్యక్తి భూమిపైనే పుట్టకూడదని ఆ దేవదేవుడు శ్రీవెంకటేశ్వర స్వామిని తాను ప్రార్థిస్తున్నానని చెప్పారు. దేవుడు సొమ్ము తిన్నవాడు.. ఇంత వరకు బతికి బట్టకట్టలేదన్నారు. దేనికైనా టైం రావాలని.. భగవంతుడు కచ్చితంగా శిక్షిస్తాడని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. కరుణాకర్ రెడ్డికి భయం, భక్తి రెండూ లేవన్నారు. ఒళ్లు దగ్గర పెట్టుకొని బతికితే మంచిదని భూమన కరుణాకర్ రెడ్డిని బీఆర్ నాయుడు



హెచ్చరించారు. కరుణాకర్ రెడ్డికి చుక్కలు చూపిస్తా.. మాములుగా ఉండదని ఈ సందర్భంగా ఆయన వార్నింగ్ ఇచ్చారు. గోవుల మృతిపై తప్పుడు ప్రచారం చేయడం వెనుక తొక్కిసలాటలో సస్పెండ్ అయిన హరినాథ్ రెడ్డి ఉన్నాడన్నారు. తనకు తెలిసి తొక్కిసలాట ఘటనలో హరినాథ్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి కుట్ర కూడా ఉండవచ్చని ఆయన సందేహం వ్యక్తం చేశారు. గోవులపై దుష్ప్రచారం చేస్తున్న భూమన కరుణాకర్ రెడ్డిపై కేసులు పెడతామన్నారు. ఇతర మతస్థులపై ఇలా పడమని.. ఆ తర్వాత వాళ్ల సంగతి ఏమవుతుందో చూడమంటూ భూమన కరుణాకర్ రెడ్డికి సూచించారు. తాము తక్కువగా కనిపిస్తున్నామా? రాజకీయంగా పోరాడాలనుకుంటే రాజకీయాలు చేయొచ్చునని భూమనకు బీఆర్ నాయుడు తెలిపారు. తనతో పెట్టుకొంటే పర్సనల్‌గా వస్తానన్నారు. టీటీడీని అభాసుపాలు చేయడం ద్వారా రాజకీయాలు చేయడం తగదని భూమన కరుణాకర్ రెడ్డికి బీఆర్ నాయుడు సూచించారు. టీటీడీ నిర్లక్ష్యం వల్ల తిరుపతిలోని గోశాలలో వందలాది గోవులు మరణించాయని తిరుపతి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్ నేత భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. దీనిపై విచారణ జరపాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. అంతేకాకుండా.. గతంలో జగన్ ప్రభుత్వం అమలు చేసిన మంచి పథకాలను కూటమి ప్రభుత్వం తుడిచేస్తోందని ఆయన ఆరోపించారు. మరోవైపు గోశాలలో గోవులు మరణించాయంటూ అందుకు సంబంధించిన చిత్రాలను సోషల్ మీడియా సాక్షిగా పోస్ట్ చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే టీటీడీ బోర్డు స్పందించింది. ఇది పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేసింది. స్వామి వారి భక్తుల మనోభావాలను దెబ్బ తీసేందుకు ఈ ప్రయత్నాలు జరుగుతోన్నాయంటూ టీటీడీ శుక్రవారం అధికారిక ప్రకటన ద్వారా స్పష్టం చేసింది.

# శ్రీపాద రావు అడుగు జాడల్లో నడుస్తాం

## - రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

**మంథని ఏప్రిల్ 13 (నినాదం న్యూస్) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు అడుగు జాడల్లో నడుస్తాం అని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం శ్రీపాదరావు 26వ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణం లోని శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీపాద రావు చూపెట్టిన బాటలో నడవాలని సీనియర్ల సూచనలు సలహాల మేరకు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నాం అన్నారు. విద్య వైద్య కు ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీపాద రావు చెప్పిన మాటల స్ఫూర్తితో, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. వర్ధంతి కార్యక్రమంలో మంత్రి తనయుడు అనిరుద్ శ్రీపాద ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంథని లో శ్రీపాద రావు వర్ధంతి కార్యక్రమంలో శ్రీపాద రావు మనువడు, మంత్రి శ్రీధర్ బాబు కుమారుడు అనిరుద్ పాల్గొని శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాడు.

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..**

ధాన్యాన్నీ తరుగు లేకుండా మద్దతు ధర ఇస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. మంథని మార్కెట్ కమిటీ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. వరి సన్న రకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఇస్తుందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం



చేయాలన్నారు. ఒక్క గింజ కూడా తరుగు లేకుండా రైతులకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని, రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతే రాజ్యంగా , రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం బరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. అదే విదంగా ముత్తారం మండలం లో మంత్రి సోదరులు శ్రీను బాబు సైతం కేశన్ పల్లి గ్రామం లో శ్రీపాద రావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో పలువురు ఐఏఎస్‌లు బదిలీ

**అమరావతి, ఏప్రిల్13 (నినాదం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎనిమిది మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. రెవెన్యూ, భూ పరిపాలన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉన్న ఆర్‌పీ సిసోడియాను హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బదిలీ చేసింది. ఇక రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉన్న జయలక్ష్మికి అదనపు బాధ్యతలు అప్పగించింది. అయితే ప్రస్తుతం సీసీఎల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా జయలక్ష్మి విధులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే ఏపీహెచ్ఆర్‌డీ డైరెక్టర్‌గా కాటమనేని భాస్కర్‌కు అదనపు బాధ్యతలు కట్టబెట్టింది. ప్రస్తుతం ఐటీ సెక్రటరీగా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. ఇక పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న రేవు ముత్యాలరాజును.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ కమిషనర్‌గా బదిలీ చేసింది. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న మరో ఐఏఎస్ అధికారి కే. మాధవీలతను రైతుబజార్ల సీఈవోగా బదిలీ చేసింది. ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ సొసైటీ కార్యదర్శిగా గౌతమిని బదిలీ చేసింది. ఆయుష్ డైరెక్టర్‌గా దినేష్ కుమార్ నియమించింది. మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్‌గా నీలకంఠారెడ్డికి బాధ్యతలు కట్టబెట్టింది.

# టీడీపీలో వర్గవిభేదాలు..

## - మంత్రి సమక్షంలోనే ఘర్షణ

**అన్నమయ్య జిల్లా, ఏప్రిల్13 (నినాదం న్యూస్) :** అన్నమయ్య జిల్లాలోని తంబళ్లపల్లి నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల మధ్య వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సాక్షిగా ఘర్షణకు నేతలు దిగారు. తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన టీడీపీ శ్రేణుల సమావేశానికి మంత్రి జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఓవైపు మాజీ ఎమ్మెల్యే శంకర్ వర్గీయులు, మరోవైపు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్ర రెడ్డి వర్గీయులు పోటాపోటీగా నినాదాలు చేశారు. హార్సీ హిల్స్‌లో ఆదివారం నాడు జరిగిన ఈ సమావేశంలో మంత్రి జనార్దన్ రెడ్డి ఎదుటే ఇరువర్గాల నేతలు సవాళ్లు విసురుకొని ధూషించుకున్నారు. ఈ సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించుకుని మంత్రి జనార్దన్ రెడ్డి వెళ్లిపోయారు. తంబళ్లపల్లె టీడీపీలో నివురు గప్పిన నిప్పులా వర్గపోరు కొనసాగుతోంది. మంత్రి జనార్దన్ రెడ్డి ముందే ఒక్కసారిగా వర్గపోరు బయటపడింది. రెండు వర్గాలకు టీడీపీ హై కమాండ్ నచ్చజెప్పాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# విశాఖలో హీట్ ఎక్కిస్తున్న జనసేన చీలికలు..

## - జీవీఎంసీ రాజకీయాలు

**విశాఖ, ఏప్రిల్13 (నినాదం న్యూస్) :** రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ల మధ్య జరుగుతున్న చర్చలు, విభజనలు, రాజకీయ వ్యూహాలు చర్చనీయాంశంగా మారాయి. వైసీపీ, టీడీపీ వంటి పార్టీల బాటలోనే జనసేన కూడా తన రాజకీయ వ్యూహాలను రూపొందిస్తోంది. ఇటీవల, మలేషియాకు కొంతమంది జనసేన కార్పొరేటర్లు వెళ్లడం, పార్టీకి సంబంధించి అనేక చర్చలకు దారితీసింది. జనసేనలోని కీలకమైన వ్యక్తులు, ముఖ్యంగా మూర్తి యాదవ్, పార్టీ రాజకీయాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. నాదెండ్ల మనోహర్ విశాఖకు వచ్చినప్పుడు, 11 మంది కార్పొరేటర్లతో సమావేశమై, పార్టీకి సంబంధించిన అనేక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో, జనసేన క్యాంప్ రాజకీయాలకు దూరంగా ఉన్నామని, పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ ఆదేశాలను శిరసా వహిస్తామని స్పష్టం చేశారు. అయితే, పార్టీకి చెందిన ముగ్గురు కార్పొరేటర్లు, తమ రాజకీయ వ్యూహాలను మార్చుకుండా, క్యాంప్ రాజకీయాలకు దూరంగా ఉన్నామని ప్రకటించారు. వైసీపీ నుంచి జనసేనలో చేరిన కొంతమంది కార్పొరేటర్లు మాత్రం క్యాంప్ రాజకీయాలకు చేరుకుంటున్నారు. ఇది పార్టీలో విభజనలకు దారితీస్తోంది. పార్టీ హైకమాండ్ నిర్ణయాలను ఎవరూ ధిక్కరించకూడదని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో, నలుగురు జనసేన కార్పొరేటర్లు ఇప్పటికే మలేషియాకు వెళ్లారు, మిగిలిన నాలుగు కార్పొరేటర్లు కూడా త్వరలోనే వెళ్లనున్నారు. ఈ ప్రయాణాలు, పార్టీకి సంబంధించిన వ్యూహాలను మరింత బలపరచడానికి, సంబంధాలను పెంచడానికి ఉపయోగపడతాయని భావిస్తున్నారు. జనసేనలో జరుగుతున్న ఈ రాజకీయ పరిణామాలు, పార్టీ భవిష్యత్తుకు కీలకమైనవని చెప్పవచ్చు. పార్టీ నాయకత్వం, కార్యకర్తలు, ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడం, రాజకీయ వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయడం అత్యంత అవసరం. ఈ నేపథ్యంలో, జనసేన పార్టీకి చెందిన ప్రతి ఒక్కరు, తమ బాధ్యతలను అర్థం చేసుకుని, పార్టీకి మేలు చేసే దిశగా కృషి చేయాలని పార్టీ వర్గాలు కోరుతున్నాయి. ఈ రాజకీయ పరిణామాలు, విశాఖలో జనసేన పార్టీకి కొత్త మార్గాలను చూపించగలవా? లేదా ఇది మరింత విభజనలకు దారితీస్తుందా లేదా అనేది చూడాలి మరి.

# వనజీవి రామయ్య జీవితం స్ఫూర్తిదాయకం

● వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** వనజీవి రామయ్య జీవితం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి ఖమ్మం రూరల్ మండలం రెడ్డిగూడెంలో దివంగత పద్మశ్రీ వనజీవి(దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వనజీవి రామయ్య మృతి చాలా దురదృష్టకరం, బాధాకరమని అన్నారు. పద్మశ్రీ గ్రహీత వనజీవి రామయ్య మనకు కలిచివేసింతగా దూరమయ్యారని, వారు చేసిన పనులు కలకాలం గుర్తుండిపోతాయని అన్నారు. ప్రభుత్వ పక్షాన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్షాన, స్థానిక శాసనసభ్యునిగా తన పక్షాన వనజీవి రామయ్య ఆత్మ శాంతించాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మనిషి జీవించినంత కాలం చేసిన మంచి పనులే వారిని చిరస్మరణీయులని చేస్తాయని మంత్రి తెలిపారు. వనజీవి రామయ్య చేపట్టిన కార్యక్రమాలు యావత్తు దేశ ప్రజలు గౌరవించే విధంగా చేశాయన్నారు. వనజీవి రామయ్య చెట్లను పెంచే కార్యక్రమాన్ని జీవిత కాలమంతా చేశారని, ఎన్ని ఇబ్బందులు వచ్చిన, ఎన్ని కష్టాలు ఎదురైనా, ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్న, వాటన్నిటినీ అధిగమించి, కోటి మొక్కలకు పైగా నాటారని అన్నారు. వేలాది కోట్ల విత్తనాలను, వందలాది ఎకరాల్లో జీవం పోశారన్నారు. పచ్చదనాన్ని పెంచడానికి, ఆర్థిక పరిస్థితులు సహకరించకపోయినా, ఒక పూట తిన్నా, తినకపోయినా మొక్కలు పెంచాలని, మొక్కలతో వచ్చే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ, వారి గ్రామంలోనే కాకుండా చుట్టు పక్కల అటవీ భూములు, ప్రభుత్వ భూములు, ఎక్కడైతే మొక్కను నాటొచ్చో, ఆ ప్రాంతాల్లో మొక్కలు నాటి, ప్రాంతాన్ని అద్భుతంగా పచ్చదనం చేశారని, పద్మశ్రీ అవార్డు అందుకున్నారని మంత్రి తెలిపారు. వనజీవి రామయ్య చిరకాల కోరికలు ఉన్నాయని కుటుంబ సభ్యులు తెలుపగా, వాటన్నిటినీ సాధ్యాసాధ్యాలు పరిశీలించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి, వాటన్నిటిని నెరవేర్చడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర సీడ్స్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, రూరల్ తహసిల్దార్ రాం ప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఎమ్మెల్యే తండ్రి వర్ధంతి కార్యక్రమం

### పాల్గొన్న దయాకర్ రెడ్డి, దమ్మాలపాటి , మేకల



**ఖమ్మం, ఏప్రిల్13( నినాదం న్యూస్):** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రిగారైన కోరంపుల్లయ్య సంవత్సరీకం సందర్భంగా జరిగిన వర్ధంతి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి . ఖమ్మం క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను పరామర్శించారు .ఈ సందర్భంగా వారు అక్కడకు చేరుకున్న కార్యకర్తలతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు చేపట్టడం జరిగిందని, ముఖ్యంగా మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల పథకా లను అమలు చేయడం, ఇంకా సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డుల జారీ, భూభారతి పోర్టల్, ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడం, కొత్త కొత్త సాఫ్ట్ వేర్ కంపెనీ లను తెలంగాణకు రప్పించడం అలాంటి కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టిందని, తెలంగాణ రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ప్రజల యొక్క సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, ఈ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందనీ, గతంలో రాష్ట్రాన్ని లూటీ చేసిన నాయకులు దొంగే దొంగ అన్న విధముగా మాట్లాడుతూ ఉన్నారని, దీన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఫతే మహమ్మద్, కోరం సురేందర్, కోరం లక్ష్మి, సాంబమూర్తి, బత్తుల వీరబాబు, చిట్టిబాబు, భూ క్య రాంబాబు అంబటిపూడి సత్యం, డానియేలు, బానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ గుగులోతు చింటూ, జానీ,ఓర రవి మండల రాము ఆలోత్ మోహన్ ఆలోత్ శివ, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అర్చరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడి ఈగ సంజీవ్ రెడ్డి




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్) :** జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఈగ సంజీవ్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం నిజామాబాద్ నగరంలోని సంజీవరెడ్డి నగర్ కాలనీలో అర్చరీ అసోసియేషన్ ఎన్నికను ఎన్నికల అధికారి గంట ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. 2025-29 కాలానికి కార్యవర్గాన్ని ఏకగ్రవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎంవీ సుబ్బారావు, కోశాధికారిగా మంథని బాలగంగాధర్, ప్రధాన కార్యదర్శిగా కే. గంగరాజు, సంయుక్త కార్యదర్శిగా ఈగ పోతన్న, సభ్యుడిగా భదవత్ గణేశ్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర అర్చరీ అసోసియేషన్ అబ్జర్వర్‌గా పి అరవింద్ కుమార్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అబ్జర్వర్‌గా అంద్యాల లింగన్న, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అబ్జర్వర్ మీసాల ప్రశాంత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. కార్యక్రమంలో బోర్గాం సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, గాదారి సంజీవరెడ్డి,సయ్యద్‌నాభి పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు ఉచిత వేసవి శిక్షణ

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లాలోని మహిళా విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పోలీసు కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. విద్యార్థినిలు తమను తాము రక్షించుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్ (ఆత్మరక్షణ ), భవిష్యత్తు నిర్మించుకోవడానికి మోటివేషన్ ( ప్రేరణ) సమాజంలో మహిళలపై జరిగే నేరాల పట్ల పోలీస్ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ ఏప్రిల్ 25 నుండి మే 2వ తేది వరకు నిర్వహించనున్నామన్నారు. నిజామాబాద్ లోని ఆర్మూర్ రోడ్డులో గల ఆర్‌బివిఆర్‌ఆర్ స్కూల్‌లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరగుతుందన్నారు. 9,10, ఇంటర్మీడియట్ విద్యార్థినులకు ఈ శిక్షణ శిబిరానికి అర్హులన్నారు. వీరికి ఉదయం అల్పాహారం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ పేర్లను ఈ నెల 13 నుంచి 24వ తేది వరకు ఫోన్ నెంబర్ : 90009 94312కు సంప్రదించి తమపేర్లనునమోదు చేసుకోవాలన్నారు.



## వరంగల్ బార్ అసోసియేషన్ ఈసీమెంబర్ రాజుకు ఘన సన్మానం



**వరంగల్ ఏప్రిల్ 13 ( నినాదం న్యూస్ ) :** వరంగల్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఈ సీ మెంబర్ గా అత్యధిక ఓట్లతో గెలుపొందిన చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన న్యాయవాది మర్రి రాజును ఆదివారం మండల కేంద్రంలో ఎస్ ఎస్ సి 1995-96 బ్యాచ్ కి చెందిన తోటి మిత్రులు పూల మాలలు శాలువాతో ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో రాజు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ సి 1995-96 బ్యాచ్ మిత్రులు కుండే కుమారస్వామి , దొంతి మంజుల ,పిట్టల కుమారస్వామి, ముదురు రమేష్ , కలకోటి వీర భద్రయ్య , గోపు భూపాల్ రెడ్డి , బొంత రవీందర్ , కేశబోయిన నరసింహరాములు ,ఉప్పుల వీరస్వామి దొంతి సంతోష్ వరంగంటి సంతోష్ చెవ్వ రాజేంద్రప్రసాద్ ,కుసుమ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్‌లో ఫిట్నెస్ వన్ జిమ్ ప్రారంభం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఆదివారం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు విశాల్ ఖాండ్రే నిర్వహిస్తున్న ఫిట్నెస్ ఫస్ట్ యుని సెక్స్ జిమ్ ను జాతీయ ఓబీసీ కమిషన్ చైర్మన్ హంసరాజ్ అహిర్ మరియు సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ ఓబీసీ కమిషన్ అధ్యక్షులు హంసరాజ్ మాట్లాడుతూ యువత శారీరిక దృఢత్వంపై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు.సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ హనుమంతుని స్ఫూర్తితో యువత మానసిక మరియు శారీరిక ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.అనంతరం డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మాజీ జడ్పీటిసి అరిగెల నాగేశ్వర్ రావు, మాజీ ఎంపిపి అరిగెల మల్లికార్జున్, తరులు పాల్గొన్నారు.

## ఘనంగా మ్రాని కొమ్మల ఆదివారం వేడుకలు

### - విచారణ గురువులు ఫాదర్ కూరపాటి యాకోబు



**ఆళ్ళపల్లి, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని రోమన్ క్యాథలిక్ మిషన్ (ఆర్సియం),దక్షిణ ఇండియా సంఘం (సియస్ఐ) చర్చిల ఆధ్వర్యంలో క్రైస్తవ భక్తులు, విశ్వాసులు మ్రానికొమ్మల (మట్టల) ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆర్సియం చర్చి విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు తెలిపారు.బహిరంగ ప్రదర్శన ఊరేగింపు కార్యక్రమాల తదనంతరం ఫాదర్ యాకోబు మాట్లాడుతూ మార్చి 2 నుండి శ్రమల, ఉపవాస దీక్షలు ప్రారంభం అయ్యాయని, మట్టల ఆదివారం రోజున క్రీస్తు ప్రభువును దావీదు తనయుడుగా, యూదులరాజుగా హోసన్నా, హోసన్నా, జయం జయం అంటూ కొబ్బరి, ఈత మట్టలను చేత పట్టుకొని ఊరేగింపుగా పురవీధుల గుండా మేళతాలలతో క్రీస్తు ప్రభువును మెరుషలేము దేవాలయానికి ఆహ్వానించిన రోజు, మట్టల ఆదివారం వేడుకను జరుపుకుంటామని తెలిపారు. సాతానుపై క్రీస్తు ప్రభువు విజయం సాధించారని, విజయానికి సూచనగా కొబ్బరి, మట్టలతో బహిరంగంగా ఊరేగింపులు నిర్వహించడం యూదుల, క్రైస్తవుల ఆచారమన్నారు. అదే క్రమంలో ప్రపంచ వ్యాప్తంగా ఆర్సిఎం క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో మ్రాని కొమ్మల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించుకోవడం క్రైస్తవుల ఆనవాయితిగా వస్తుందన్నారు. గాడిదపిల్లపై యేరుషలేము దేవాలయానికి ఏసుప్రభు ప్రయాణించడం, ప్రేమించడం వినయానికి విధేయతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో దీనసేవ సభ సిస్టర్స్ మేరీ శాంతల్, దామరిస్, మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సంఘ నాయకులు మలిపెద్ద కన్నయ్య, చిరంజీవి, సుధాకర్, దాసు, పరమ స్వామిదాసు, యాకోబు, బాబు, రామ్మూర్తి, నాగేశ్వరరావు, రాంబాబు, శివాజీ, నవీన్, కిరణ్, జోజి, చంద్రబాబు, రత్తయ్య, మొతీర్,మహిళా నాయకులు సులోచన, మనెమ్మ, మమత, కౌసల్య, బాయమ్మ,సుజాత, మౌనిక, కిట్టి, వరమ్మా,మమ్మి, విజ్జమ్మ, లలిత, ప్రమీల, చిట్టెమ్మ సంతోషం, లక్ష్మి, రాజీ, మంగా, అన్నపూర్ణ, రుక్మిణి, జయమ్మ,లలిత పాల్గొన్నారు.

## రామేశ్వరం బండలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ






### బీఆర్ఎస్ యువ నాయకుడు మాణిక్ యాదవ్

**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోని రామేశ్వరం బండ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ యువ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ అంబేద్కర్ సేవలపై ప్రసంగించారు. విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్య ప్రదర్శనలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి. అంబేద్కర్ జీవితం, భావాలు ప్రతిబింబించే ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి. వీధి చుట్టూ అలంకరణలు, యువత ఉత్సాహంగా పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ పెద్దలు ఈ విగ్రహావిష్కరణ గ్రామానికి గౌరవాన్నిచ్చిందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మాణిక్ యాదవ్ మా ట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం ప్రతీ ఒక్కరికి స్ఫూర్తి, ఆయనను ఒక వర్గానికి పరి మితం చేయడం అన్యాయం. దేశ వ్యాప్తంగా అణ గారిన వర్గాల కోసం, హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం సార్వజనీనంగా ఉండాలి. ఆ యన రచించిన రాజ్యాంగం మనకు సమాన త్వాన్ని, స్వేచ్ఛను, సౌభ్రాతృత్వాన్ని ప్రసాదించింది. యువత అంబేద్కర్ సిద్ధాంతాలను అవలం బించి దేశ సేవలో ముందుండాలి అన్నారు. ఈ కార్యక్రమం లో రామేశ్వరం బండ మాజీ సర్పంచ్ అనంతి రెడ్డి, యువ నాయకుడు పృథ్వీరాజ్ , గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం 26, 30, 31, 32, 33వ వార్డులలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతి రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానపరచడం అంటే యావత్ మన దేశ ప్రజలను అవమానపరిచినట్లే అన్నారు. బిజెపి పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. బిజెపి అసమర్ధ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యముతో బస్తి నుండి బజారు వరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. డివిజన్ స్థాయి, మండల స్థాయి, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి,జగదీష్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, అంజాద్, లక్ష్మణ్, శ్రీనివాసరావు, యువ కిరణ్ రెడ్డి, నాగిరెడ్డి, సాయికుమార్,వర్మ,మురళి గార్లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఏప్రిల్ 13 నుండి 25 తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా ఆదివారం నిజాంపేట బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి భాజపా రాష్ట్ర కార్యదర్శి కే మాధవి ముఖ్యఅతిథిగా హాజరై నిజాంపేటలోని అంబేద్కర్ విగ్రహాన్ని మంచినీటితో, పాలతో శుద్ధి చేసి ప్రమిదలతో దీపాలను వెలిగించి పూలమాలలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కే మాధవి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని కాలరాశి, దేశంలో ఎమర్జెన్సీ విధించడమే కాకుండా వివిధ సందర్భాలలో రాజ్యాంగాన్ని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించిన కాంగ్రెస్ ఈరోజు రాజ్యాంగాన్ని కాపాడుతున్నామని చెప్పడం విడ్డూరమని పేర్కొన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాల కనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, సీనియర్ నాయకురాలు శిల్పారెడ్డి, బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, సుమన్ రావు, రచ్చ చక్రధర్ ,శ్రీనివాస్ గుప్తా, సచిన్, ప్రసాద్ కూన ,వెంకటేష్ ముదిరాజ్, ఉదయ్, సాయికిరణ్, సంతోష్ , రఘు, సురేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు జిల్లాకు ఉప ముఖ్యమంత్రి రాక



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 13(నినాదం న్యూస్) :** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం మంచిర్యాలకు రానున్నారని ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పౌరసరఫరాల, సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు కానున్నారు. జిల్లా కేంద్రంలోని బాలుర హైస్కూల్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. రాళ్ల వాగుపై నిర్మించనున్న రక్షణ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. జిల్లా కేంద్రంలో ఐబీ చౌరస్తాలో నూతన అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ తో పాటు నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని పరిశీలిస్తారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడతారు లి పర్యటన సాగుతుందిలా.. ఉప ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్ విడుదలైంది. సోమవారం ఉదయం 10 గంటలకు బేగంపేట్ విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో బయలు 11 గంటకు మంచిర్యాలకు చేరుకుంటారు. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ, సూ పర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులు పరిశీలించి ఏర్పాటు చేసిన సభలో మాట్లాడతారు. మధ్యా హ్నం 1.30 గంటలకు హెలికాప్టర్ బయలుదేరి 2.30కి బేగంపేట విమానా శ్రయానికి చేరుకుంటారు.

## కాంగ్రెస్ అంబేద్కర్‌ను అడుగడుగున అవమానించింది



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్) :** నగరంలోని పూలాంగ్ చౌరస్తాలో ఆదివారం గావ్ చలో- బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ అర్వింద్, అర్బన్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్య నారాయణ, పైడి రాకేష్ హాజరయ్యారు. ఈ సందదర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ అంబేద్కర్ ను అడుగడుగున అవమానించిందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బడుగు బలహీన వర్గాలను పావులుగా వాడుకుం టుందని ఆరోపించారు. అంబేద్కర్‌ను ఓడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ పాటు పడ్డాడన్నారు.నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు అంబేద్కర్ కి భారతరత్న ఇవ్వలేదన్నారు. బీజేపీ చొరవతోనే అంబేద్కర్‌కు భారతరత్న లభించిందన్నారు. అంబేద్కర్ పుట్టుక నుంచి మరణం వరకు వారు జీవించిన ఐదు ప్రదేశాలను పంచ తీర్థాల పేరుతో టూరిజం హాబ్ గా అభివృద్ధి చేస్తున్న ఘనత బీజేపీదే అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మృతి చెందిన రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ అధ్యక్షులు నారాయణ


### స్వగ్రామంలో నిర్వహించిన అంత్యక్రియలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి






**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ అధ్యక్షులు, వాస్తవ్యులు బి నారాయణ ఆదివారం గుండెపోటుతో అకాల మృతి చెందారు. నారాయణ అకాల మృతితో స్థానిక కాలనీవాసులు, నేతలు నారాయణ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం తెలిపారు. బస్తీ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన నారాయణ గుండె పోటు తో స్వర్గస్తులు కావడంతో కాలనీ వాసులు, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. బి నారాయణ మృతి చెందడంతో ఆయన పార్తివదేహాన్ని నారాయణ స్వగ్రామం కొడంగల్ తాలూకా యాముకి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. నారాయణ అంతేక్రియల కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై శవాన్ని దహన సంస్కారాలు పూర్తి అయ్యేవరకు అక్కడే ఉండి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి నగర్ నాయకులు, సన్నిహితులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రతి రంగంలో అప్ డేట్ కావాలి : చేవెళ్ల ఏసీపీ బంటు కిషన్




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** మారుతున్న సమాజానికి అనుగుణంగా ప్రతి రంగంలో అప్ డేట్ కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని చేవెళ్ల ఏసీపీ బంటు కిషన్ అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం అశోక్ నగర్ లోని ఓ ప్రైవేట్ హోటల్ లో స్టెప్ ఐటీ సంస్థను చేవెళ్ల ఏసీపీ బంటు కిషన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆయా రంగాల్లో రాణించేలా స్టెప్ ఐటీ సంస్థ దోహదపడుతుందని అన్నారు. విద్యకు, పరిశ్రమలకు ఈ సంస్థ అంతరాన్ని తగ్గిస్తూ మంచి అభ్యాసకులుగా మారుస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం స్టెప్ ఐటీ ఫౌండర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ ప్రతి కోర్సు వాస్తవ ప్రపంచ సంసిద్ధత, విశ్వాసం కోసం రూపొందించబడిందన్నారు. చదువుకున్న వారందరికి ఏదో ఒక రంగంలో ఉపాధి సంపాధించాలనే లక్ష్యంతో స్టెప్ ఐటీని ప్రారంభించామని చెప్పారు.

# బిఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి



**నర్సంపేట, ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సూచన మేరకు ధర్మరావు పేట, బాలు తండా, మనుబోతుల గడ్డ, బండమీదిమామిడి తండా గ్రామాల్లో గ్రామ పార్టీ సమావేశాలు ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన పార్టీ గ్రామ అధ్యక్షులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తిచేసుకునే శుభ సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా ఎల్కతుర్తి వేదికగా జరిగే పార్టీ రజతోత్సవ మహాసభను ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి సభను విజయవంతం చేయాలని అన్నారు. రాబోయే కాలంలో భవిష్యత్తు బిఆర్ఎస్ పార్టీ దేనని అన్నారు.నాటి టిఆర్ఎస్ నుండి నేటి బిఆర్ఎస్ వరకు పార్టీ ప్రజల ఆశయాల కోసమే పనిచేస్తుందన్నారు.బిఆర్ఎస్ పాలనలో నాటి నుండి నేటి వరకు సంక్షేమ పథకాలు, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారు నిలబెట్టారన్నారు. ప్రజానీకానికి మల్లొకసారి తెలియజేయాల్సిన బాధ్యత బిఆర్ఎస్ పార్టీ శ్రేణులుగా మనందరిపై ఉందని అన్నారు.నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూనే ఎక్కడికక్కడ నిర్బంధాలతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై ప్రశ్నిస్తే కేసులో పాలు చేస్తూ రాక్షస ఆనందం పొందుతుందని దీన్ని ప్రజా చైతన్యంతో తిప్పి కొట్టాలని అన్నారు.కెసిఆర్ పాలనలో సంక్షేమంతో తెలంగాణ రాష్ట్రాన్ని స్వర్ణ యుగం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో దివాలా రాష్ట్రంగా చేస్తున్నారని మండిపడ్డారు. పెద్ది సుదర్శన్ రెడ్డి హయాంలో అభివృద్ధికి అడ్రస్ గా నిలిస్తే నేడు కాంగ్రెస్ అధికార పార్టీ ఎమ్మెల్యే పాలనలో మన ప్రాంతంలో అభివృద్ధి అగోగతిపాలైందని అన్నారు.ఇలాంటి పాలన పై చమరగీతం పాడాలంటే టిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గ్రామలు, తండాల నుండి వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామాల ఇన్చార్జిలు షేక్ మస్తాన్,వల్లెపు శ్రీనివాస్, తోట రవి గ్రామ పార్టీ అధ్యక్షులు మేకల కుమారస్వామి, తేజావత్ బాలు నాయక్,బానోత్ వీరూ, అంగోతు మోతిలాల్,సొసైటీ డైరెక్టర్ అబోతు అశోక్, మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, పార్టీ నాయకులు కోరె సుధాకర్, నాగుల్ మీరా,యాకయ్య, సిద్ధి సత్యనారాయణ, వెన్ను సమ్మయ్య, పెరుమాండ్ల సత్యం, ఎర్రనాగుల మంగ్య,పోతురాజు కరుణాకర్,జినకల అశోక్,వెంకన్న, కోడిమాల సురేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సబ్ సెంటర్‌ని ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, ఏప్రిల్ 13 (నినాదం):** నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలంలోని తోపనపల్లి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ నుఆదివారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి ప్రారంభిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమన్నారు.ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల ఆరోగ్యాలను కాపాడిన గొప్ప చరిత్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదేనన్నారు. పేద ప్రజల ఆరోగ్యం సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు హెల్త్ సబ్ సెంటర్ ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాలను కాపాడుకోవాలనిఎమ్మెల్యే మాధవరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,జిల్లా వైద్యాధికారి సాంబశివరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల, హరీష్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు భక్కీ అశోక్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ చల్ల పాపిరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మాంకాల రత్నం, మండల పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, సముద్రాల కనకయ్య, ఆవుల శ్రీనివాస్, బానోత్ శ్రీధర్,రామారపు రాము,తోపనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులుగ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వర సూరయ్య, నారాయణ, వెంకటయ్య,నాగిరెడ్డి, తిరుమల, మైబు మియా,జున్ను వెంకన్న, శివ శంకర్,కుమారస్వామి, చంద్రవాసు,రమేష్, రాము, వెంకన్న, ఊడుగుల అశోక్, వ్యాసం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాద వర్ధంతి



**మహాదేవపూర్ ఏప్రిల్ 13, (నినాదం న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభాపతి దుద్దిళ్ళ శ్రీపాదరావు వర్ధంతిని ఆదివారం మహాదేవపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రీపాద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపాదరావు చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, విలాస్ రావు, మాజీ ఎంపీపీ రాణి బాయి, వామన్ రావు, వరప్రసాద్, శివరాజ్, శ్రీనివాసరెడ్డి, గుడాల శ్రీనివాస్, రామ్మోహన్, రవి చందర్, నాగరాజు, సంతోష్, తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పేదవారికి 5 కేజీల సన్నబియ్యం అందిస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం



**డోర్నకల్/మరిపెడ ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** రేషన్ బియ్యం పంపిణీలో సొమ్ము కేంద్ర ప్రభుత్వానిది అయితే రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుం టుందని .. ప్రతి వ్యక్తికి అందిస్తున్న ఆరు కిలోల సన్న బియ్యం లో కేంద్ర ప్రభుత్వం 5 కిలోలు అందిస్తుండగా.. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కిలో మాత్రమే ఇచ్చి ప్రగల్బలు పలుకుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు అన్నారు...రేషన్ షాప్ ను సందర్శించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యం అందించేది కేంద్ర బిజెపి ప్రభుత్వమని అన్నారు... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల హామీతో అధికారంలోకి వచ్చిందన్నారు... ప్రతి మండల కేంద్రంలోని బిజెపి నాయకులు రేషన్ షాపులను సందర్శించి సన్నబియ్యం అందించడంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఐదు కిలోలు అందిస్తుందని గ్రామ గ్రామాన బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రచారం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు అన్నారు...

## ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం




**చింతపల్లి, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** టీఎస్ యుటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బి.ఎన్.రెడ్డి నగర్ లో ఆదివారం ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి టి ఎస్ యు టి ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయ సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న సంఘం యూటీఎఫ్ మాత్రమేనని అన్నారు .ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యతతో పని చేస్తూ హక్కులసాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పల్లా మధుసూదన్ రెడ్డి, జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్య, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్.కమిటీ సభ్యులు గనిమల్ల శ్రీరాములు, చింతపల్లి మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ, మర్రిగూడ మండల అధ్యక్షులు నాగవరం శ్రీనివాసరావు, నాంపల్లి మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, డిండి మండల కమిటీ సభ్యులు పులిపాటి పరమేశ్వరి , దేవరకొండ డివిజన్ మండలాల కమిటీ సభ్యులు పి. కృష్ణయ్య, ఎస్ వెంకట్ కుమార్, జి. సంపత్, కె.చిన వెంకటేశ్వర్లు, ఇరిగి స్వామి, ఎన్.ఏడుకొండలు, కె.పరంగి, కె. శ్రీనయ్య, టి. క్రాంతి,కేశవులు తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### -25 ఏళ్ల తర్వాత కలిసిన స్నేహబంధం



**కోదాడ,ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** 25 ఎండ్ల తరువాత బాల్య మిత్రులు ఒక చోట కలుసుకు న్నారు. ఆనాటి జ్ఞాప కాలను నెమరు వేసు కున్నారు. వివిధ రంగాలలో స్థిరపడిన కొన్ని ఏళ్ల తర్వాత అందరూ ఒక చోట కలుసుకొని, స్నేహా నికి వయసుతో సం బంధం లేదని నిరూపించారు. ఆదివారం విజయవాడ జాతీయ రహదారిపై గల కోదాడ సాయి గార్డెన్లో పట్టణంలో గల ప్రగతి విద్యానికేతన్ లో 2000-2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలుక రించుకున్నారు.అనంతరం పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని,విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థీ వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.అనంతరం పూర్వ గురువులు కొండపల్లి వేణు అనురాధ దంపతులను, ఉపాధ్యాయులు ,అశోక్ గాయత్రీలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## ఘనంగా రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ వర్ధంతి




**నేరేడుచర్ల ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** బీసీల ఆరాధ్య దైవం,రిజర్వేషన్ పితామహుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వరి ప్రసాద్ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం రోజు నేరేడుచర్ల ప్రధాన కూడలిలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ....జనాభాలో 80% వారికి పైగా ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వర్గాల వారి అభ్యున్నతే దేశ అభ్యున్నతి అని భావించి వారికి విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో అలాగే రాజకీయ రంగంలో రిజర్వేషన్ కల్పించాలని దేశవ్యాప్తంగా పర్యటించి ఆయా జాతుల జీవన విధానాన్ని సమగ్రంగా అధ్యయనం చేసి కేంద్ర ఉద్యోగాల్లో 27% రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచన చేసి అట్టి రిజర్వేషన్ ని అమలు చేసిన ఘన చరిత్ర బిందేశ్వరి ప్రసాద్ ది అని ఆయన కొనియాడారు.ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టి స్థానిక సంస్థల్లో విద్యా ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాలని శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ తక్షణమే కేంద్ర ప్రభుత్వం అట్టి బిల్లును షెడ్యూల్ నైన్ లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలని లేని ఎడల బీసీ జేఏసీ ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నేత రాపోలు నవీన్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,ధర్మసమాజ్ పార్టీ నేత అవిరేండ్ల నాగేందర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమ్మరాజు వెంకట్,ఏసు పాదం,చిలకరాజు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వనజీవి రామయ్యకి ఘన నివాళి




**నేరేడుచర్ల ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ వనజీవి దరపల్లి రామయ్య కి ఆదివారం రోజు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జిలకర రామస్వామి,జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ...రామయ్య తన జీవితం అంతా ప్రకృతి పరిరక్షణకు అంకితమవుతూ లక్షలాది మొక్కలు నాటి మన సమాజానికి స్ఫూర్తిగా నిలిచారు అని అన్నారు.మనం కూడా ఆయన మార్గాన్ని అనుసరిస్తూ ప్రతి ఒక్కరం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని,అప్పుడు మాత్రమే కాలుష్యం తగ్గి జీవన విధానంపై మెరుగైన ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు,క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి,క్లబ్ కోశాధికారి షేక్ యూసుఫ్,యడవల్లి సత్యనారాయణ రెడ్డి,సుంకర క్రాంతి కుమార్,శ్రీనివాస్,సుబ్బారావు,జంగయ్య,జింకల భాస్కర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్ కోసం ఎదురుచూపు

- గత మూడు ఏళ్లుగా వితంతువు పింఛన్ కోసం ఎదురుచూపులు
- కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడంలే
- అధికారులు స్పందించి పెన్షన్ మంజూరయ్యేలా చూడాలి



**కోదాడ (నినాదం న్యూస్):** ప్రభుత్వం ఇచ్చే పింఛను ఎందరో అభాగ్యులకు ఆసరాగా నిలుస్తోంది. అర్హత ఉండి అందక కొందరు అవస్థలు పడుతున్నారు. నిబంధనల మేరకు అన్ని ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకున్న చాలామంది ఈ నెలలో వస్తుందేమో.. వచ్చే నెలలో ఇస్తారేమోనని, వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న ఏటువంటి స్పందన లేకపోవడంతో, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా త్వరగా పెన్షన్ మంజూరు అవుతాయని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎంపీడీవో కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. రాలేదని తెలిసి అర్హులు నిరాశగా వెనుదిరుగుతున్నారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కొండపల్లి ధనమ్మ వితంతువు పెన్షన్ కోసం గత మూడు సంవత్సరాలగా ఎదురు చూస్తుంది. ధనమ్మ భర్త 2022వ సంవత్సరంలో అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ పోషణ భారంగా కావడంతో, వితంతు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంది. దరఖాస్తు చేసే మూడు సంవత్సరాల గడుస్తున్నా నేటికీ పెన్షన్ అందలేదు. ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరిగిన ఫలితం లేదని ఆమె పేర్కొన్నారు. భర్త చనిపోవడంతో ఆసరా పెన్షన్ ఆసరాగా ఉంటిదనుకున్నాను కానీ ఏండ్లు గడుస్తున్నా పెన్షన్ మంజూరు కావటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మాత్రం భర్తకు పెన్షన్ వస్తూ మరణిస్తే భార్యకు వెంటనే పెన్షన్ మంజూరు అవుతుంది కానీ, పెన్షన్ రాని భర్త మరణిస్తే భార్యకు పెన్షన్ మంజూరు ఆలస్యం అవుతుందంటూ చెబుతున్నారని ఆమె తెలిపారు. తన భర్త చనిపోయిన సంవత్సరంలోనే దరఖాస్తు చేసుకున్న వారికి వితంతువు పెన్షన్ వచ్చింది కదా అని అధికారులను అడిగితే ఏమో మరి తెలియదు అంటూ సమాధానం దాటవేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వితంతువు పెన్షన్ మంజూరు చేసి ఆసరా అందించాలని ఆమె కోరుతున్నారు... ఇదే విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి అక్షయ తేజను వివరణ అడగగా.. కొండపల్లి ధనమ్మతోపాటు, మరి కొంతమంది దరఖాస్తు చేసి ఉన్నాం. ప్రస్తుతం ఆన్లైన్ లో పెండింగ్ చూపిస్తుంది. త్వరలోనే పెన్షన్ మంజూరు అవుతుంది.

## ఠారెత్తిస్తున్న ఎండలు... నిర్మానుష్యంగా రహదారులు

- కోదాడలో 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత
- ఎండ వేడిమితో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజానీకం
- కోదాడలో రహదారులన్ని ఖాళీ



**కోదాడ, ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** ఎన్నడూ లేని విధంగా ఉష్ణోగ్రతలు అత్యధికంగా పెరగడంతో ఉదయం 8 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎండలు తీవ్రత అధికంగా ఉండడంతో రోడ్డుపైకి ప్రజలెవరూ రాకపోవడంతో రహదారులు నిర్మానుషంగా మారాయి. పలుచోట్ల భారీ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. కోదాడలో సైతం 42.5 డిగ్రీల,మోతే లో 42.6, మునగాలలో 41.9, ఉష్ణోగ్రత నమోదు కావడంతో ప్రజలు ఎండ తీవ్రతను తట్టుకోలేకపోతున్నారు. ఏప్పుడు రద్దీగా ఉండే కోదాడ పట్టణంలో మధ్యాహ్నం సమయంలో రహదారులన్నీ ప్రజానీకం లేకుండా ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఇళ్లల్లో వేడికి ఉండలేక, బయటి ఎండలోకి చెట్టు నీడకు వెళ్లలేక ఎండ తీవ్రతకు మగ్గిపోతున్నారు. ప్రయాణికులు ఉదయం 9గంటల్లోపు, లేకుంటే సాయంత్రం 5గంటల తర్వాత ప్రయాణిస్తే బాగుంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ సమయంలో చిన్న పిల్లలు, వృద్ధులు ఎండల్లో ప్రయాణిస్తే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది. అత్యవసర ప్రయాణం తప్పదంటే గొడుగు లేక టోపి, గ్లూకోజ్, కొబ్బరి నీరు, మజ్జిగ తరచుగా తీసుకొని అక్కడక్కడ విశ్రాంతి తీసుకుని ప్రయాణించాల్సి ఉంటుంది. మరోపక్క చిన్న పిల్లలు ఈ వేడిని తట్టుకోలేక జ్వరంతో పాటు వేడి కురుపులయ్యే ప్రమాదం ఉందని ఇప్పటికే వైద్యులు కూడా సూచనలు ఇస్తున్నారు. ఇక ఏప్రిల్ లో ఎండలు ఇంత తీవ్రత ఉంటే ఇక మే నెల జూన్ నెలలో ఎలా ఉంటుందో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇక పశువులను కూడా ఉదయాన్నే మేతకు పంపించి పదిగంటల్లోపు ఇంటికి వచ్చేలా తీసుకురావడం మంచిదని పశువైద్యులు సూచిస్తున్నారు. ఎక్కువగా నీరు పెడితే ఆరోగ్యంగా ఉంటుందని పశు వైద్యులు చెబుతున్నారు.

## క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రత్నకుమార్‌కు సన్మానం



**నేరేడుచర్ల ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** కవి రచయిత నటుడు దర్శకుడు గా సుపరిచితుడై రాష్ట్ర స్థాయి కవిత ల పోటీల్లో తృతీయ బహుమతి సాధించిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నందిగామ రత్నకుమార్ కు క్రాంతినికేతన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఘనంగా సన్మానించారు.ప్రజలను చైతన్య పరిచేందుకు 300కు పైగా పాటలు రచించి తన కవితల తో, సామాజిక అంశాల నేపథ్యంలో చిన్న చిత్రాలు నిర్మిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రత్నకుమార్ ను పెంచికల్ దిన్నెలో సంస్థ అధ్యక్షులు సుంకర క్రాంతి కుమార్, న్యాయవాది సుంకర ప్రదీప్తి అరబండి సావిత్రి ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## 52 వసంతాల అపూర్వ సమ్మేళనం







**సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 13 ( నినాదం న్యూస్):** దశాబ్దాల క్రితం కలిసి చదువుకున్న కళాశాల స్నేహితులు ఎంతటి స్థాయిలో స్థిరపడిన తాము చదువుకున్న కళాశాల తీపి గుర్తులు మదిలో పదిలంగా మిగిలిపోయి అలనాటి మధుర జ్ఞాపకాలు దోబూచులాడుతూనే ఉంటాయి. ఆ రోజులు మళ్లీ తిరిగివస్తే అంతులేని ఆనందమే . అప్పటి ఆప్త మిత్రులతో కలిసి ముచ్చట్లు చెప్పుకునే అవకాశం వస్తే అంతటి ఆనందం అదృష్టం ఉండదనిపిస్తుంది. అలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాలను తలుచుకుంటూ ఆదివారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో 1971 - 1974 కళాశాల ప్రథమ బ్యాచ్ విద్యార్థులు తిరిగి కలుసుకున్నారు. తమ కళాశాల లో చదువుకున్న అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సరదాగా గడిపారు. తమ గురువు విశ్వనాథం మాస్టారును ఆత్మీయంగా సన్మానించుకొని ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేషులు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కర్నాటి కిషన్, బాల్ రెడ్డి, పిచ్చిరెడ్డి, శేఖర్ రెడ్డి, సంజీవరెడ్డి, వెంకట రంగ హరి, కృపాకర్, అమృత రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, జానకిరామ్ రెడ్డి ,లింగారెడ్డి ,శేషగిరిరావు, వెంకట రామ నరసయ్య, కళావతి రామేశ్వర రెడ్డి, సుదర్శన్ రెడ్డి ,మారం వెంకట్ రెడ్డి , రోశిరెడ్డి, పిల్లలమర్రి మల్లారెడ్డి, మదనాచారి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

**ఆనందపు మాటల్లో చెప్పలేం..... శేఖర్ రెడ్డి**

52 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఆనందంగా ఉంది. ఇన్ని సంవత్సరాల తర్వాత స్నేహితులను కలిసిన ఆనందం మాటల్లో చెప్పలేనిది. మాకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు గారిని సన్మానించుకోవడం మా అదృష్టం.

**మధురానుభూతిని కలిగించింది: బాల్ రెడ్డి**

1971 1974 డిగ్రీ పూర్తి చేసాం మాది కళాశాల మొట్టమొదటి బ్యాచ్. దూర ప్రాంతాలలో ఉన్న మిత్రులను అధ్యాపకుడిని సన్మానించుకోవడం మధురానుభూతిని కలిగించింది.

## బిఆర్ఎస్‌లో చేరిన ఎంపీటీసీ వెంకటరమణ

**గరిడేపల్లి,ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ-2 మేళ్ల చెరువు వెంకటరమణ కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు మాశెట్టి శ్రీహరి,అధికార ప్రతినిధి రామ్ సైదులు,రామచంద్రాపురం మాజీ సర్పంచ్ బొలిశెట్టి సుధీర్,నియోజకవర్గ యూత్ నాయకులు అనంతు కరుణాకర్ గౌడ్,తరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం, తెలంగాణ
14 ఏప్రిల్ 2025
www.ninadam.co.in

# అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రామేశ్వరంబండలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ





**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం రామేశ్వరంబండ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి గొప్ప నాయకుడు డాక్టర్ అంబేద్కర్ అని తెలిపారు. కార్మికులకు కనీస వేతనాలు, సమాన హక్కులు, పరిపాలన వికేంద్రీకరణ, చిన్న రాష్ట్రాలు, పరిపాలనలో మహిళలకు 50% రిజర్వేషన్లు, తదితర మహోన్నత నిర్ణయాలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆయన స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలన్న లక్ష్యంతో.. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు.. 20 లక్షల రూపాయల సొంత నిధులచే అంబేద్కర్ భవనం నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు.

ఇటీవల తాను లండన్ వెళ్లినప్పుడు అంబేద్కర్ విద్యను అభ్యసించిన కళాశాలను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు పాటు పడాలని కోరారు. యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ధరణి అంతి రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, నగేష్, శంకర్, సురేష్, ఇబ్రహీం, అర్జున్, కిరణ్, రమేష్, దానయ్య, నవీన్, సర్దార్, సాయిలు, రాములు, లోకేష్, దశరథ్, యాదమ్మ, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## పూడిక వ్యర్థాలను తెస్తే ఒప్పుకోం

- దంపింగ్ అధికారులు



**జవహర్‌నగర్, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు పూడిక తో కూడిన వ్యర్థాలు తెస్తే వాటిని అనుమతించేది లేదని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ అధికారులు తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ఉన్నది కేవలం చెత్తకు మాత్రమేనని నగరంలోని పలు ప్రాంతాల నుండి ఇక్కడికి చెత్తను తరలిస్తారని అయితే ఇంజనీరింగ్ అధికారులు ఇటీవల ఇక్కడకు నాలాల్లో తీసిన పూడిక ను తరలిస్తున్నారని దీంతో డంపింగ్ యార్డ్ అధికారులు పూడికను అనుమతించడం లేదని తెలిపారు. ఇలా ఎడాపెడా పూడిక తెస్తే కొద్ది రోజుల తర్వాత డంపింగ్ యార్డ్ లో స్థలమే ఉండదని ఈ సమస్య గురించి రెండు నెలల్లో అందుకు ప్రత్యామ్నాయకు ఏర్పాట్లు చేసుకోవాలని తేల్చి చెప్పారు.

## అందరిపై ఆంజనేయ స్వామి కటాక్షం ఉండాలి

- పన్నాల దేవేందర్ రెడ్డి



**నాచారం, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** అందరిపై ఆంజనేయస్వామి కటాక్షం ఉండాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ హనుమాన్ దేవాలయం, నెహ్రూ నగర్ బ్లాక్ టు వద్ద నిర్వహించిన వేడుకల్లో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శోభాయాత్ర ప్రారంభించారు. శోభయాత్ర కన్నుల పండుగ కొనసాగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్, నెహ్రూ నగర్ వాసులు స్థానికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాలను శుద్ధిచేసిన బిజెపి నాయకులు



**నాచారం, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** నాచారం డివిజన్‌లో రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు బీజేపీ డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతి వేడుకల ఉత్సవ కమిటీ కన్వీనర్ రాగిరి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కో కన్వీనర్ రమేష్ తో కలిసి బీజేపీ కార్యకర్తలు డివిజన్ లోని అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నాచారం లోని అంబేద్కర్ నగర్ విగ్రహం అంజి ఆధ్వర్యంలో రాఘవేంద్ర నగర్ లోని విగ్రహం రమేష్ ఆధ్వర్యంలో శుద్ధి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్ బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు కాటిపల్లి రవీందర్ రెడ్డి, మల్కా ప్రకాష్, రవికాంత్, ప్రతాప్ రెడ్డి, రమేష్, నవీన్ రెడ్డి, రాష్ట్ర బీజేవైఎం నాయకులు అభిషేక్ గౌడ్, సాయి గౌడ్, రాఘవేంద్ర రెడ్డి,అమర్నాథ్, ఉదయ్ కిరణ్ రెడ్డి, బాలు, కౌశిక్, సురేందర్, శేఖర్ గుప్తా, శ్రీమూర్తి నాగరాజు, యోగేష్, కనకరాజు పాల్గొన్నారు.


## నాలుగో విడత ఉత్తర తెలంగాణ చైతన్య బస్సుయాత్ర



**అల్వాల్, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగో విడత చైతన్య బస్ యాత్ర ఆదివారం ఉత్తర తెలంగాణ నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం కొత్తగూడెం జిల్లాలో ప్రారంభమైంది ఇట్టి యాత్ర ముఖ్య ఉద్దేశం ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పొందుపరిచిన అంశం తెలంగాణ ఉద్యమకారుల కోసం 250 గజాల ఇంటి స్థలం, 25 వేల పెన్షన్ సౌకర్యం తోపాటు తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరావం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని గౌరవ సీ.ఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటనతో ఉద్యమకారులను గుర్తిస్తూ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ ఏప్రిల్ 21 న సికింద్రాబాద్ నియోజకవర్గంలో జరగబోయే సమావేశం విజయవంతం చేయాలని ప్లీనరీ సంబంధించిన పోస్టర్ రిలీజ్ కార్యక్రమంలో భాగంగా ఈ బస్సు యాత్ర జరుగుతుందని వారు తెలిపారు. ఈ యాత్రలో రాష్ట్ర. గెటప్ కమిటీ వీర స్వామి, కొండస్వామి, గగన్ కుమార్, జ్యోతి రెడ్డి, జానకి రెడ్డి, అనిల్ కుమార్, దయానంద్, జగన్ యాదవ్, కురుమ రమేష్, శివ కుమార్ నేత, భాస్కర్, చాంద్ పాషాలి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలందించాలి

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** నాణ్యమైన వైద్య సేవలందించడంలో పోటీ పడాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ నిర్వాహకులకు సూచించారు. ఆదివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన గెలాక్సీ డెంటల్ కేర్ హాస్పిటల్ ను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక ఆరోగ్యం కోసం నోటి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దంతాలను బలంగా, ఆరోగ్యంగా ఉంచడానికి సరైన ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. సరైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల దంతాలు, చిగుళ్లకు అవసరమైన పోషకాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, విష్ణువర్ధన్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తి తీర్చడం హర్షణీయం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి,(నినాదం న్యూస్):** బాటసారుల దాహార్తిని తీర్చడం హర్షణీయమని, చలివేంద్రం అంటే కేవలం చల్లటి నీటిని అందించే ప్రదేశం మాత్రమే కాదు, అది మానవత్వానికి, దాతృత్వానికి ప్రతీక.. ఎండలో అల్లాడుతున్న వారికి చల్లటి నీటిని అందించి, వారి దాహార్తిని తీర్చడం ఒక గొప్ప సేవ అని శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం మియాపూర్ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, ఆర్ కే వై టీ అధ్యక్షులు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాటసారుల దహదీర్తి తీర్చడానికి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ డివిజన్ ముఖ్య నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు ఆలోచిస్తూ చలివేంద్రాల ఏర్పాటు చెయ్యాలన్నారు. సమాజంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరి గురించి ఆలోచించే స్ఫూర్తి ప్రతి మనిషిలో కలగాలన్నారు. అయితే, కొన్నిచోట్ల చలివేంద్రాల నిర్వహణ సరిగా ఉండటం లేదని, పరిశుభ్రత పాటించకపోవడం, తగినంత నీరు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయన్నారు. చలివేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటిని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం, శుభ్రంగా ఉంచడం కూడా చాలా ముఖ్యమని నిర్వాహకులకు తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా చలివేంద్రాల ఏర్పాటుకు సహకరించి స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు రావాలన్నారు. ఎండలో అల్లాడుతున్న బాటసారులకు చల్లటి నీటిని అందించి, వారి ముఖాల్లో చిరునవ్వును చూద్దాం.. ఇదే నిజమైన మానవ సేవ అని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగుల్ గౌడ్, లక్ష్మణ్ ముదిరాజ్, మనోహర్ గౌడ్, మాణిక్ రావు, రాజేష్ గౌడ్, శ్రీనివాస్, జితేందర్, శివరాజ్, ప్రసాద్, రాము, శ్రీనివాస యాదవ్, ముఖేష్ గౌడ్,సురేష్ ముదిరాజ్, విజయేందర్, ప్రభాకర్, చంద్రకాంత్, ప్రవీణ్, పాపయ్య, చందు, గోపి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## షాదన్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





- హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన మాజీ కోఆప్షన్ సభ్యుడు

**జవహర్‌నగర్, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యవంతమైన వాతావరణంలో సమాజం అభివృద్ధి పదంలోకి పయనిస్తుందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ నూరుద్దీన్ ఫారుక్ పిలుపునిచ్చారు. ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ మల్కారంలో షాదన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని పేద ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యవంతమైన సమాజాన్ని భావితరాలకు అందించాలని తెలిపారు. మల్కారంలో పేద ప్రజలే ఎక్కువగా నివసిస్తున్నారని షాదన్ హాస్పిటల్స్ దమ్మాయిగూడ వారు ఈ మెగా వైద్య శిబిరంలో జనరల్ చెకప్ బీపీ షుగర్లకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని రక్త పరీక్షలకు మెడిసిన్స్ కు 50 శాతం ప్రత్యేక డిస్కౌంట్ తో మందులు ఇస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. హాస్పిటల్స్ వారు ప్రతి సోమవారం గర్భిణీ స్త్రీలకు ఫ్రీ కన్సల్టేషన్ సౌకర్యాన్ని కల్పించారని ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్లచే పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్కారం డివిజన్ ప్రజలు నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరండి

- కేటీఆర్ పిలుపు



**అల్వాల్, ఏప్రిల్13 (నినాదం న్యూస్):** ఈనెల 27న వరంగల్ ఎలుకతుర్తిలో జరగనున్న బి.అర్.ఎస్. పార్టీ రాజతోత్సవ మహాసభను విజయవంతం చేయడంలో భాగంగా మల్కాజిగిరి నియోజకవర్గం లక్ష్మి సాయి గార్డెన్స్ లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బి.జె.పి పార్టీల నాయకులు బి.ఆర్.ఎస్ లో చేరారు. మల్కాజిగిరి డివిజన్ నుండి హేమంత్ పటేల్, మరియు మిత్రబృందం గోపాల్ సింగ్,కాంగ్రెస్ బంటి మరియు మిత్రబృందం బీజేపీఅల్వాల్ డివిజన్ నుండి అరవింద్ మిత్రబృందం కాంగ్రెస్ మౌలాలి డివిజన్ నుండి సునంద రావు, కాంగ్రెస్ వినాయక్ నగర్ డివిజన్ నుండి రాము బిజెపి గౌతమ్ నగర్ డివిజన్ నుండి సీతా శంకర్ యాదవ్ కాంగ్రెస్ తదితరులను కండువా కప్పి టిఆర్ఎస్ ఎస్. పార్టీలోకి ఆహ్వానించినా కే.టి.ఆర్. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచితమైన స్థానం కలిపిస్తామని, కె. టి.ఆర్ అన్నారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ15 నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని, అబ్బద్దాల పునాధుల మీద నిర్మించిన కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో కుప్ప కూలిపోతుందని ప్రజలు మరో సారి మోసపోవద్దని పిలుపునిచ్చారు.అదే విధంగా మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి మంచి మనసున్న నాయకుడని, ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడని కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న, చిన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైతే, ఎమ్మెల్యే తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా ఏకంగా డ్రైనేజ్ కాలువలో కూర్చొని ధర్నా చేసి సమస్యను పరిష్కరించారని, అదే విధంగా మచ్చ బొల్లారం హిందూ స్మశానవాటికలో అక్రమంగా చెత్త డంపింగ్ యార్డు నిర్వహిస్తున్న సంఘటనలో ప్రజలతో కలిసి చెత్తలోనే అయిదు గంటలు కూర్చుని ధర్నా చేసి సమస్యను రాష్ట్ర వ్యాప్తంగా తెలియజేసి, చివరికి అక్రమ నిర్మాణాలను నిలిపివేసే విధంగా పోరాటం చేసిన గొప్ప నాయకుడని అన్నారు.నియోజకవర్గ సమస్యల పై తనదైన శైలిలో పోరాటం చేస్తూ శాసనసభలో కూడా స్థానిక సమస్యల పై గళం వినిపిస్తున్న దమ్మున్న నాయకుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా తన బాధ్యతలను కంకణబద్ధుడై నిర్వహిస్తున్నాడని అన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కలిపిస్తానని, పార్టీలో చేరడమే కాదు, పార్టీ ప్రతిష్టను మరింత పెంచేలా సమిష్టిగా కృషి చేయాలని,గత పదిహేను నెలలుగా నియోజకవర్గంలోని ప్రతి సమస్య పై పూర్తి అవగాహనతో పరిష్కారానికి కృషి చేస్తున్నానని, ప్రభుత్వ భూములను కబ్జా నుండి కాపాడగలిగామని అన్నారు. ముఖ్యంగా డిఫెన్స్ మరియు రైల్వే చక్ర బంధంలో ఉన్న మల్కాజిగిరి నియోజకవర్గానికి ట్రాఫిక్ సమస్య నుండి శాశ్వత విముక్తి కలిగిస్తానని, వాజపేయి నగర్ రైల్వే క్రాసింగ్ వద్ద పద్మావ్యూహం లాంటి ట్రాఫిక్ సమస్య త్వరలో తీరుతుందని, ఆర్. యు. బి. నిర్మాణానికి రైల్వే శాఖ నుండి అధికారిక ఆమోదం లభించిందని, ఆర్. కె. పురం ఫ్లైఓవర్‌పై అదనంగా నాలుగు లైన్ల పని త్వరలోనే ప్రారంభం అవుతుందని, మిగతా అన్ని రైల్వే సంబంధిత పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శాంబీపూర్ రాజు, మాజీ యం బి సి చైర్మన్ నందికంటి శ్రీధర్, రాగిడి లక్ష్మా రెడ్డి, కార్పొరేటర్లు సునీత రాము యాదవ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, కరంచంద్,మంజుల గౌడ్,మాజీ చైర్మన్ సూర్య నారాయణ రెడ్డి,సీనియర్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురామ్ రెడ్డి, జె. ఏసి వెంకన్న, మురుగేశ్ అమీనుద్దీన్ రాము యాదవ్, ఖలీల్, చిన్న యాదవ్, ఉపేందర్, బైరు అనిల్, డిల్లీ పరమేష్, జాము మహేందర్, భాగ్యానంద్, సత్తయ్య, రఫీక్, వీరేశం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా రాజు, కార్యదర్శిగా అక్బర్



**కొడంగల్, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ వికారాబాద్ జిల్లా నూతన కమిటీ ని ఆసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ కిరణ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా 6వ మహాసభలు వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. అనంతరం 13 మంది సభ్యులతో జిల్లా నూతన కమిటీనీ ఎన్నుకొనగా,జిల్లా అధ్యక్షుడు గా రాజు, ప్రధాన కార్యదర్శి గా అక్బర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులు గా తేజ ,నిరూప, రాకేష్ ,అనిల్ ,కార్తీక్, అభిషేక్, రెహాన్, సిద్దు ,నరేష్ ,నాగేష్ మందితో ఎన్నుకున్నారు.

## ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటా..

- ఎంపీ ఈటెల రాజేందర్



**అల్వాల్, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** ఎలాంటి అభివృద్ధి పనులకైనా తాను ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.నేరేడ్మెట్ డివిజన్‌లోని అమ్ముగూడ శ్మశాన వాటికలో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్. కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు.స్మశాన వాటికీ సంబంధించిన ఎలాంటి అభివృద్ధి అయినా తప్పకుండ తన మద్దతు ఉంటుందని ఎంపీ ఈటెల రాజేందర్ హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సునీత యాదవ్, శ్రవణ్, ఆర్.కె. శ్రీను, కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, పరమేష్, ఆదిత్య, సత్యనారాయణ, శ్యామ్, సుధాకర్, గోపు రమణ రెడ్డి,అకారం సాయి, పరాస్ జైన్, దినేష్, ప్రసన్న, ధన లక్ష్మి, సుదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## చలో మల్కాజిగిరి



**అల్వాల్, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** చలో వరంగల్ రజతోత్సవ సభ సన్నహాక సమావేశం మల్కాజిగిరి లక్ష్మీ సాయి గార్డెన్ కు బి ఆర్ ఎస్ కార్యకర్తలతో బయలుదేరిన అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి సభకు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్న తరుణంలో అల్వాల్ సర్కిల్ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, యాదగిరి గౌడ్ ,చంద్రశేఖర్, ప్రేమ్ కుమార్, డోలి సుధీర్, సంతోష్ ,సాజిద్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరకత శ్రీలక్ష్మి గణపతి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** కామాజిగూడ డైరీ ఫార్మ్ రోడ్లో వెలసిన శ్రీ మరకత శ్రీ లక్ష్మి గణపతి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు 16 నుండి 18 వరకు మూడు రోజులు జరుపుటకు సకల ఏర్పాట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని దేవ స్థానంలో అంగరంగ వైభవంగా సభక్తి పూర్వకంగా జరిగే నవమ వార్షిక బ్రహ్మోత్సవాల కు విచ్చేయు భక్తులకు ఆహ్వానం పలుకుతున్నామని ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. ఈ మూడు రోజుల బ్రహ్మోత్సవాలలో అనేక రకమైన హోమాలు నిర్వహిస్తారని ఈ మూడు రోజులు పాల్గొనే భక్తులు 18000 ముందుగానే చెల్లించి గోత్రనామాలతో ఆలయంలో సంప్రదించాలని ఆయన భక్తులను కోరారు. వారికి మరకత గణపతి లాకెట్టు సిల్వర్ డాలర్ మహా ప్రసాదంగా ఉచితంగా ఇస్తారని అన్నారు. శుభ ఆదివారం స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## ఉచిత వైద్య శిబిరం.. పేదలకు వరం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్, లలిత ఆసుపత్రి వారు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం కు విశేషమైన స్పందన లభించిందని, ఈ శిబిరం పేదలకు ఎంతో దోహద పడిందని శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం125 డివిజన్ లెనిన్ నగర్ లో మహేష్ గౌడ్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంతో పేదలకు కావలసిన వైద్య సదుపాయం లభించిందన్నారు. ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన పేషంట్లకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం వైద్య శిబిరానికి హాజరైన పేషెంట్లు మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజానీకానికి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కావలసిన పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిరెడ్డి , శ్యామ్, లాల్ మహమ్మద్, దండే రాజు , మరలింగ, పవన్ , శ్రీనివాస్ గౌడ్,ఆస్టాక్ ఇంటీరియర్ ఎండి వెంకట సాయి , మనోజ్ ,రోహిత్, సాయి , స్వరూప్ ,వంశీ, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# విద్యార్థులకు చదువే ఆయుధం: కలెక్టర్ పమేలా సత్పతి

- హక్కుల సాధనతో పాటు బాధ్యతలు నెరవేర్చాలి
- మానవ మేధస్సుకు పదును పెట్టాలి




**కరీంనగర్, ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** హక్కుల సాధనతో పాటు దేశ పౌరులుగా బాధ్యతను కూడా నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా శాతవాహన యూనివర్సిటీలో సమగ్రాభివృద్ధికి సంక్షేమ పథకాలు అనే అంశం పై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. అందుకు చదువు అననే ఆయుధాన్ని స్వీకరించాలని తెలిపారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయులంతా ఉన్నత విద్య అభ్యసించిన వారేనని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి హక్కులు గుర్తుంటాయని, ఆ హక్కుల సాధనకు పోరాడుతారని తెలిపారు. అదే విధంగా దేశ పౌరుడుగా ప్రతి ఒక్కరూ తన బాధ్యతను కూడా నెరవేర్చాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబాపూలే ఉన్నత చదువులు అభ్యసించి దేశ అభివృద్ధికి పునాదులు వేశారని తెలిపారు. దేశంలో నాటుకు పోయిన తరతరాల మూఢాచా రాలను తొలగించారని అన్నారు. యువత వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెక్నాలజీని వినియోగించుకుంటూనే మానవమేధస్సుకు పదును పెట్టాలని సూచించారు. సమాజ సేవలో నేటి యువత తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. నిత్యం పుస్తక పఠనం చేస్తూనే, వివిధ రంగాలలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు.

శాతవాహన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులంతా మహనీయుల చరిత్రను తప్పక తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు మార్గాలను భవిష్యత్తు తరాలు అనుసరిస్తాయని విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు.ఈ సెమినార్ లో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ జాస్తి, ఓ.ఎస్.డి డా. హరికాంత్, కన్వీనర్ డా.మనోహర్, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, మైనారిటీ సెల్ సంచాలకులు డా.ఉమేరా తస్లీమ్, బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ సరసిజా, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సూరేపల్లి సుజాత, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. జయంతి, పరీక్షల నియంత్రణ అధికారి అబ్రరూల్ బకి, ఆచార్య వరప్రసాద్, డా. రంగప్రసాద్, డా. శ్రీవాణి, డా. మునావర్, అధ్యాపకులు డా. జోసఫ్ డా. తిరుపతి, డా. విజయకుమార్, డా. రవికుమార్, డా. రాజు, డా. యశ్వంతరావు, డా. ప్రసాద్, హరికృష్ణ, నరసింహ చారి పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**జమ్మికుంట, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలో గల గాంధీ చౌరస్తాలో నిత్య యోగ సాధన సెంటర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం చలి వేంద్రాన్ని యోగా గురువు మచ్చ గిరి నరహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణానికి నిత్యం వివిధ మండలాల నుండి గ్రామాల నుండి ప్రజలు క్రయవిక్రయాల కోసం జమ్మికుంటకు వస్తారని మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు చల్లటి నీటిని అందించాలని ఒక సంకల్పంతో నిత్య యోగ సాధన సెంటర్ వారి సౌజన్యంతో చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని స్వచ్ఛమైన మినరల్ వాటర్ ను అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు నరహరి తో పాటు యోగ సాధకులు పట్టణ వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## టీవీ9 సీనియర్ కరస్పాండెంట్ గాండ్ల సంపత్‌కు ఉగాది పురస్కారం



**కరీంనగర్, ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతీ ఏటా ఇచ్చే ఉత్తమ జర్నలిస్ట్ ఉగాది పురస్కారానికి టీవీ9 కరీంనగర్ సీనియర్ కరస్పాం డెంట్ జి. సంపత్ కుమార్ ఎంపికయ్యారు. నిరంతరం అలర్ట్‌గా ఉంటూ, పారదర్శకమైన వార్తా ప్రవంతితో ప్రజల కు, ప్రభుత్వానికీ మధ్య వారధిగా ఉంటూ కచ్చితమైన సమాచారాన్నందిస్తున్న సంపత్ కుమార్ గత 18 ఏళ్లుగా చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం ప్రకటించారు. 2024-25 సంవత్సరానికిగాను ఉత్తమ జర్నలిస్టుగా విజయవాడ వేదికగా పురస్కారాన్నీ సంపత్ కుమార్‌కు ప్రకటించారు. శ్రేయోభిలాషులు, వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ సందర్భంగా సంపత్‌కు అభినందనలు తెలిపారు.

## నేషనల్ పోలీస్ మీట్‌కు ఎంపికైన ఆకుల స్వప్న



**జమ్మికుంట, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** కేరళలోని కొచ్చి పట్టణంలో జరుగుతున్న ఆల్ ఇండియా పోలీస్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌కు జమ్మికుంట పట్టణం మోత్కుల గూడానికి చెందిన ఆకుల స్వప్న ఎంపికైంది. ఈనెల 11 నుండి 15 వరకు జరుగుతున్న ఈ పోటీలలో టేబుల్ టెన్నిస్ విభాగంలో తెలంగాణ రాష్ట్రం తరఫున వెళ్తున్న క్రీడాబృంద సభ్యురాలిగా పాల్గొంటున్నది. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో మహిళా పోలీ స్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఆకుల స్వప్న గతంలో రాష్ట్రస్థాయిలో జరిగిన పోలీస్ క్రీడల్లో పథకాలు సాధించి జాతీయ పోటీలకు ఎంపికైంది. ఆకుల స్వప్న ఎంపిక పట్ల పలువురు మోత్కూల గూడెం గ్రామస్తులు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు ఇల్లందకుంటకు ఈటెల రాక



**జమ్మికుంట, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి బిజెపి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు రానున్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించే పెద్ద రథోత్సవాన్ని ఈటెల రాజేందర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారని ఆయన కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈటల రాజేందర్ రాక కోసం బిజెపి శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. చాలా రోజుల తర్వాత ఈటెల రాజేందర్ రానుండడంతో బిజెపి కార్యకర్తలు నూతన ఉత్సాహం కనబడుతుంది. ఈటెల రాజేందర్ స్వామి వారి దర్శనం అనంతరం ఇల్లంతకుంటలో గల తన కార్యాలయంలో అందుబాటులో ఉంటారని స్థానికనేతలు ఒక ప్రకటనలో తెలిపారు. అందుబాటులో ఉన్న కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

## అపార్ట్‌మెంట్‌లో లిఫ్టు ప్రమాదం ఒకరు మృతి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ శ్రీ సాయి మణికంఠ రెసిడెన్సిలో ప్రమాదవశాత్తు లిఫ్టు మీదపడి డాక్టర్ అక్బర్ పాటిల్ వయసు (39) అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పిల్లలు ఆడుతూ బంతి లిఫ్ట్ గోతిలో పడడంతో అక్బర్ పటేల్ బంతిని తీయడానికి వెళ్ళాడు.అదే సమయంలో లిఫ్ట్ వెయిట్ తలపై పడడంతో అక్బర్ పటేల్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి సూరారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు దర్యాప్తు చేపట్టారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమం



**కీసర ప్రతినిధి, ఏప్రిల్ 13, నినాదం న్యూస్** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, రాంపల్లిలో జరిగినటువంటి స్వచ్ఛభారత్ కార్యక్రమం భాగంగా రాంపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేస్తూ, పరిసరాలు శుభ్రం చేస్తూ స్వచ్ఛభారత్ చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులుడు నాగమల్లేశ్వరరావు, మాజీ నాగారం చైర్మన్ చంద్ర రెడ్డి, వాసిరెడ్డి, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# కేటిఆర్ నీ అహంకార మాటలు మానుకో

- చేసింది చాలక ఇంకా కాళేశ్వరం ప్రాజెక్టును సమర్థించుకుంటారా
- ప్రజాపాలన చూసి ఓర్వలేక బురుదజల్లే ప్రయత్నం
- కేటిఆర్ పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటిఆర్ అహంకార పూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ సన్నాహక సమావేశాల పేరుతో కాంగ్రెస్ పార్టీ పై మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మా పిసిసి అధ్యక్షుడి పై అహంకారంగా మాట్లాడుతున్న కేటిఆర్ కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్పతనాన్ని చూసి నేర్చుకోవాలని హితవు పలికారు.ఏఐసిసి అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే ను ఓటు ద్వారా ఎన్నుకున్నామని పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించు కున్నామని బిఆర్ఎస్‌లో అధ్యక్షుడు కార్యనిర్వాహక అధ్యక్షుడు తండ్రి కొడుకులే అని నిన్న మీడియా సమావేశంలో ఒకవైపు కొప్పుల ఈశ్వర్ ఇంకొక వైపు గంగుల కమలాకర్ కూర్చున్నారని వారిలో ఒక్కరికైనా అధ్యక్ష లేదా కార్యనిర్వాక అధ్యక్ష పదవి ఇవ్వచ్చుగదా అని నరేందర్ రెడ్డి అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక్క పిల్లర్ కు చిన్న పర్రె మాత్రమే వచ్చిందని సమర్థించు కోవడానికి సిగ్గనిపిస్తాలేదా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.అది ఏ విధంగా క్రుంగింది ఎన్ని పిల్లర్లు పగిలినయో ప్రజలందరికీ తెలుసన్నారు.మూసి రివర్ ను పదకొండు వందల కోట్లతో శుద్ధి చేయొచ్చు అని అని అనడం విడ్డూరంగా ఉందన్నారు.కేటిఆర్ అహంకార మాటలు మానుకోకపోతే బుద్ధి చెప్పే రోజు వస్తుందని నరేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో శ్రవణ్ నాయక్, దన్న సింగ్,రవీందర్ గౌడ్,కుర్ర పోచయ్య, తమ్మడి ఎజ్రా,మాసుం ఖాన్, మహమ్మద్ భారీ,అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# ఇల్లందకుంట అపర భద్రాద్రిలో చంద్ర రథోత్సవం

- శ్రీ సీతారాముల దర్శనానికి భారీగా హాజరుకానున్న భక్తులు
- ఏర్పాట్లను పరిశీలించిన ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు



**ఇల్లందకుంట,ఏప్రిల్ 13( నినాదం న్యూస్):** అపర భద్రాద్రిగా పేరు పొందిన ఇళ్ళందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి 11 గంటలకు చంద్ర రథోత్సవం (పెద్ద రథం) పైన శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువుదీరనున్నారని ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఆదివారం రాత్రి 11 గంటల తర్వాత మేళతాళాలతో వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారిని చంద్ర రక్తం పైకి తీసుకువస్తారని అన్నారు. ఆదివారం రాత్రి నుండి సోమవారం సాయంత్రం 5 గంటల వరకు తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి భక్తులు సుమారు స్వామి వారిని 70 వేల మంది దర్శించుకోనున్నారు. భక్తులకు కోసం హనుమకొండ, జమ్మికుంట, పరకాల, పెద్దపెల్లి లాంటి పట్టణాల నుండి ఆలయం వరకు బస్సు సౌకర్యం ఉంటుం దన్నారు. స్వామివారిని దర్శించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ మార్గాన్ని, చలువ పందిర్లు, వైట్ టెంట్ పాండాలు, తాగునీరు, వైద్య సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.. సోమవారం సాయంత్రం 5గంటలకు తిరుమడవీధులలో పెద్ద రతాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి అనంతరం స్వామివారిని ప్రధాన దేవాలయంలోకి తీసుకెళ్తారన్నారు. అనంతరం సాయంత్రం8 గంటలకు మహా పూర్ణాహుతి కార్యక్రమం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారని భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ కర్తలు పరమేష్, చిరంజీవి, రామ్ రెడ్డి, రాజేందర్,నారాయణ రెడ్డి, నాగరాజు రాజు, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ శాసనసభ స్పీకర్ శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు



**కరీంనగర్, ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** దివంగత మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని శ్రీపాదరావు విగ్రహం వద్ద ఘనంగా జరిగినాయి. మొదట జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి నగరంలోని శ్రీపాద రావు విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు కటకం మృత్యుంజయం నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ మాజీ శాసన సభ్యులు ఆరెపల్లి మోహన్‌తో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి పలువురు నాయకులు, మాట్లాడుతూ , అజాతశత్రువుగా పేరుపొందిన శ్రీపాదరావు మన నుండి దూరమైనటువంటి రోజు ఆదివారం రోజున శ్రీపాదరావు చరిత్ర నేటి యువతకు ఆదర్శమని అన్నారు ఎంత ఎదిగిన అంతా ఒదిగి ఉండాలనే అటువంటి గొప్ప లక్షణాలు పుణికి పుచ్చుకున్నటువంటి వ్యక్తి శ్రీపాద రావు శ్రీపాద రావు మరణంతో మొదటిసారిగా తప్పు చేశామని భావన మావోయిస్టులలో కలిగించిందని , శ్రీపాద రావు సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి శాసనసభ స్పీకర్ గా పలు పదవులు చేపట్టి పదవులకు వన్నెతెచ్చినారని, వారి మరణానంతరం తనయుడైన దుద్దిల్ల శ్రీధర్ బాబు వారి అడుగుజాడల్లో నడుస్తూ పలువురి మన్నలను పొందుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమాలలో నాయకులు ఎండి తాజ్, బానోతు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి ,మల్లికార్జున రాజేందర్, ఆకుల నరసయ్య, కోడూరి రవీందర్ గౌడ్, ముల్కల ప్రవీణ్, కామ్రెడ్డి రాంరెడ్డి, కర్ర రాజశేఖర్, కమరుద్దీన్, దన్నా సింగ్, బషీరుద్దీన్, మాసూమ్, కుర్ర పోచయ్య, హస్తపురం తిరుమల,సుదర్శన్, హస్త పురం రమేష్, బత్తుల రాజకుమార్, వంగల విద్యాసాగర్,నాగుల సతీష్, కల్వల రామ చందర్, లాయిక్, మాదాసు శ్రీనివాస్,చింతల కిషన్,మూల జయపాల్, దండి రవీందర్, అబ్దుల్ బారి,గాలి అనిల్, జ్యోతి రెడ్డి, ములకల కవిత యెునా,నెల్లి నరేష్, షబానా మహమ్మద్ , జీడి రమేష్, రాచర్ల పద్మ, సికిందర్, యనమల మంజుల, గంగుల దిలీప్, పెద్ది గారి తిరుపతి, కుంభాల రాజకుమార్, కోడూరి రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

# పోస్టల్ యూనియన్ల నూతన కార్యవర్గం ఎన్నిక

- ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం
- బిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్



**కరీంనగర్, ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గ్రూప్ సి, పోస్ట్‌మాన్ , ఎమ్టిఎస్ విభాగాలకు సంబంధించిన భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ యూనియన్ల నూతన కార్యవర్గాన్ని కరీంనగర్ ప్రధాన పోస్టాఫీస్‌లో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్ మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి బిఎంఎస్ విశ్వసనీయ వేదికగా నిలుస్తుందన్నారు. ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా, నిరంతరం అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని తెలిపారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రతి ఉద్యోగి తన పనిని నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోస్టల్ సూపర్వైజర్ అసోసియేషన్ ఆర్ఆర్ కార్యదర్శి కె.వి. పవన్ కుమార్ మాట్లాడుతూ, బీఎంఎస్‌లో చేరడం ఉద్యోగుల భవిష్యత్‌కు దోహదపడుతుందని, సంఘ బలమే హక్కుల సాధనకు మార్గమన్నారు. ఉద్యోగులు ఐక్యంగా నిలబడితే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని ఆయన పేర్కొన్నారు. భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గ్రూప్ సి డివిజన్ అధ్యక్షునిగా పంగ అంజయ్య, ఉపాధ్యక్షునిగా బైరి ప్రదీప్, కార్యనిర్వాహక అధ్యక్షునిగా సకినాల అనిల్ కుమార్, కార్యదర్శిగా నాగుల ఆంజనేయులు, సహాయ కార్యదర్శులుగా పి రమేష్, రాజమల్లు ,సంఘటనకార్యదర్శిగాజంపాల సాయి క్రిష్ణలను, భారతీయ పోస్టల్ ఎంప్లా యీస్ అసోసియేషన్ పోస్ట్ మాన్ , ఎమ్ టి ఎస్ కరీంనగర్ డివిజన్ అధ్యక్షునిగా దాడి మల్లేశం, కార్యనిర్వాహక అధ్యక్షునిగా మిట్ట పల్లి సదయ్య, కార్యదర్శిగా ఓరుగంటి విష్ణు వర్ధన్, సహాయ కార్యదర్శిగా చౌహాన్ లఖన్, కోశాధికారిగా రేగుల రాజ్ కుమార్‌లని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని బి ఎం ఎస్ జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము



**జమ్మికుంట, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేల్పూరి రాము ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో రాము మాట్లాడుతూ రైతులు కోతలు ప్రారంభించి 15 రోజులు కావస్తున్న ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన రైతులు వ్యవసాయ మార్కెట్‌కు తీసుకువస్తే ఇక్కడ కనీస మౌలిక వసతులు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని పండించిన పంట ఊర్లలో స్థలాలు లేకపోవడం వలన దళారులు కొనుగోలు చేయడం వలన రైతులు నష్టపోవడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి కొనుగోలు సెంటర్లలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన త్రాగునీరు, టెంట్లు ఏర్పాటు చెయ్యాలి మరియు వర్షాలు పడే అవకాశాలు ఉంటాయి కనుక ముందు జాగ్రత్తగా రైతులకు తార్ పిన్ పరదాలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని అలాగే ప్రభుత్వం రైతాంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సన్న వడ్లకు, దొడ్డు వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో చలో హైద్రాబాద్

### జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్



**కరీంనగర్, ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** చలో హైద్రాబాద్ ట్యాంక్ బండ్ వక్ఫ్ సవరణ బిల్ ఆమెన్ మెంట్ బిల్ బీజేపీ సెంట్రల్ గవర్నమెంట్ లోక్ సభ రాజ్యసభ లో పాస్ చేయడానికి నిరసనగా ఆదివారం రోజున జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో ముందుగా 5 కార్‌లలో తర్వాత 4 కార్స్‌లలో మిత్తం 70 మంది కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు మధ్యాన్నం 12 గంటలకు ముక్రం పుర ఇందిర చౌక్ నుండి ర్యాలీ గా హైదరాబాద్ వెళ్లడం జరిగింది. హైదరాబాద్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి మిలీనియం మార్చ్ కార్యక్రమం పాల్గొనడం జరుగుతుందని ఈ కార్యమానికి వెళ్లినా వారిలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ పెద్దపల్లి జిల్లా చైర్మన్ ఎస్కె అక్బర్ అలీ జగిత్యాల జిల్లా చైర్మన్ ఎండీ మన్సూర్ మైనారిటీ కాంగ్రెస్ నాయకులు నేహాల్ అహ్మద్ లేయీక్ ఖాద్రీ ఖమరోద్దీన్ అజీం కె రాజ్ కుమార్ ఎండీ జమీలోద్దీన్ ఎండీ బషీర్ అబ్దుల్ బారీ మహమ్మద్ మహేబూబ్ ఉర్ రహేమాన్ మొహమ్మద్ ఆసిఫోద్దీన్ సలీం తదితరులు ఉన్నారు.

## రోడ్లపై ధాన్యం వాహనదారులకు శాపం

### జమ్మికుంట కరీంనగర్ రహదారిపై ధాన్యం ఆరబోత



**జమ్మికుంట, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్) :** వడ్లు ఆరబోసేందుకు రైతన్నలు కల్లాలను కాకుండా రోడ్డుపైనే ఆరబోస్తున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పెద్దంపల్లి గ్రామ శివారులో రోడ్డుకు ఒకవైపు పూర్తిగా ముల్లకంపలతో రాకపోకలు లేకుండా మూసివేసి ధాన్యం గింజలను రోడ్డుపైనే ఆరపోశారు. గతంలో ఇదే మార్గంలో ప్రమాదం జరిగి ఓ వ్యక్తి చనిపోగా అధికారులు రోడ్లపై ఆరపోస్తే చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ ప్రధాన రహదారిపై వడ్లను ఆరబోసి రోడ్లు మూసివేయడం పట్ల పలువురు వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ మార్గాన్ని క్లియర్ చేయాలని కోరుతున్నారు. జమ్మికుంట కరీంనగర్ ప్రధాన రహదారి కావడంతో ప్రతినిత్యం మందల సంఖ్యల్లో వాహనాలు ఈ మార్గం గుండా వెళ్తుంటాయి. చీకటి సమయంలో వాహనదారులు రైతులు పెట్టినటువంటి బండలను గుర్తించలేక ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన ఘటనలో ఉన్నాయి అలాగే అంగవైకల్యం పొందిన ఘటనలు కూడా గతంలో చాలా జరిగాయి. ఒకవైపు పోలీస్ ఉన్నతాధికారులు రైతులకు అవగాహన కల్పించి రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టొద్దని తెలిపినప్పటికీ రైతుల లో మార్పు రావడం లేదు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన తర్వాత బాధపడే కన్నా ముందే జాగ్రత్త పడితే కొన్ని ప్రాణాలను కాపాడవచ్చునని ప్రజలు కోరుతున్నారు. కష్టం విలువ తెలిసిన రైతు ప్రాణములో కూడా తెలుసుకొని ధాన్యాన్ని ఆరబెట్టకుండా చూడాలని అధికారులు కూడా స్పందించి రైతులకు మరొకసారి అవగాహన కల్పించాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఎంసి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న



**జమ్మికుంట, ఏప్రిల్ 13 ( నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ మూగల పరశురాములు పద్మ దంపతుల కూతురు ప్రియాంక వివాహం శ్రీకాంత్ తో ఆదివారం మడిపల్లి గ్రామంలో జరగగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం నూతన వధూవరులను నిండు మనసుతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏగ్గేటి సదానందం లను మడిపల్లి యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ల్యాదల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా సన్మానించారు.మడిపల్లి గ్రామం జమ్మికుంట మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అని మడిపల్లి గ్రామా అభివృద్ధికి కోసం వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి నిధులు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.వారు సానుకూలంగా స్పందించ మడిపల్లి గ్రామ అభివృద్ధితో పాటు మడిపల్లి గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చెన్నవేన రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు ఎగ్గేటి కుమారస్వామి తొర్నె సంతోష్ మాసాడి కిషన్ రావు వడ్లూరి రాములు ల్యాదల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మటన్‌ను ఎంత మోతాదులో తింటే మంచిది

### ఈ లిమిట్ దాటితే కష్టమే..!



సాధారణంగా చాలా మంది నాన్ వెజ్ ప్రియులకు మటన్ అంటే ఎంతో ఇష్టంగా ఉంటుంది. చికెన్ కన్నా మటన్ ను తినాలంటేనే చాలా మంది ఆసక్తిని చూపిస్తుంటారు. ఈ క్రమంలోనే తరచూ కాకపోయినా అప్పుడప్పుడు మటన్ తెచ్చుకుని తింటుంటారు. స్థోమత కలిగిన వారు నిరంతరం మటన్‌ను తింటూనే ఉంటారు. అయితే మటన్‌ను తినడం వల్ల ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలిగే మాట వాస్తవమే అయినప్పటికీ, ఏ ఆహారాన్ని కూడా అతిగా తినకూడదు అన్న చందంగా.. మటన్‌ను కూడా మరీ అతిగా తినకూడదు. తింటే లేని పోని అనారోగ్య సమస్యలు వస్తాయి. మటన్‌ను అసలు ఎవరైనా వారానికి ఎంతో మోతాదులో తినాలి..? ఎంత మేర మటన్‌ను తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు..? అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**వారానికి ఎంతంటే..**

మటన్‌లో కొవ్వులు అధికంగా ఉంటాయి. కాబట్టి దీన్ని మోతాదులోనే తినాలి. ఆరోగ్యవంతమైన వ్యక్తులు వారానికి సుమారుగా 300 గ్రాముల వరకు మటన్‌ను తినవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అదే శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం చేసేవారు అయితే వారానికి 500 గ్రాముల మేర మటన్‌ను తినాలని వారు సూచి స్తున్నారు. ఇక గుండె జబ్బులు, డయాబెటిస్, కొలెస్ట్రాల్ వంటివి ఉన్నవారు వారంలో 100 గ్రాములకు మించి మటన్ ను తినకూడదని వారు అంటున్నారు. మటన్‌ను బాగా ఉడికించి తినాలని వారు సూచిస్తున్నారు. దీంతో సులభంగా జీర్ణం అవుతుంది. అందులో ఉండే పోషకాలను మన శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. అలాగే వ్యాధులు రాకుండా ఉంటాయి. మటన్‌ను ఉడికించకుండా తింటే ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశాలు ఉంటాయి. కొందరికి అజీర్తి ఏర్పడి విరేచనాలు సంభవించే ప్రమాదం ఉంటుంది. కనుక మటన్‌ను ఉడికించే విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

**విటమిన్ బి12 కోసం..**

ఇక మటన్‌ను తినడం వల్ల మన శరీరానికి అనేక పోషకాలు లభిస్తాయి. ముఖ్యంగా మటన్ లో విటమిన్ బి12 అధికంగా ఉంటుంది. అయితే విటమిన్ బి12ను పొందాలని చూసేవారు మటన్ లివర్, బోటి, తలకాయ వంటివి తినాలి. మటన్ కన్నా వీటిల్లోనే విటమిన్ బి12 అధికంగా ఉంటుంది. విటమిన్ బి12 మన శరీరంలో ఎర్ర రక్త కణాల తయారీకి ఉపయోగపడుతుంది. అలాగే నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మెడ, భుజాల నొప్పి ఉన్నవారు తరచూ మటన్‌ను తింటే మేలు జరుగుతుంది. మటన్‌లో ఐరన్ కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. శరీరంలో హిమోగ్లోబిన్ లెవల్స్ పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు.

**పురుషుల ఆరోగ్యానికి..**

మటన్‌లో ఉండే జింక్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. శిరోజాలు, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. జుట్టు చివర్లు లేదా గోర్లు చిట్లిపోతున్న వారు మటన్‌ను తింటుంటే మేలు జరుగుతుంది. అలాగే చర్మం కూడా సురక్షితంగా ఉంటుంది. మటన్‌లో ఉండే జింక్ పురుషుల్లో లైంగిక సామర్థ్యాన్ని పెంచుతుంది. మటన్‌ను తింటే మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు పనితీరు మెరుగు పడి చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కణాలు రక్షించబడతాయి. మటన్‌ను తింటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి కండరాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. శారీరక శ్రమ చేసేవారు లేదా వ్యాయామం చేసేవారు మటన్‌ను తింటే కండరాల దృఢత్వం పెరుగుతుంది. కండరాలు నిర్మాణం అవుతాయి. ఇలా మటన్‌ను వారం వారం మోతాదులో తింటుంటే లాభాలను పొందవచ్చు.



నినాదం అవని 10

# మామిడి పండ్లతో కలిగే లాభాలెన్నో

**- తెలిస్తే విడిచిపెట్టకుండా తింటారు..!**

**సీజనల్‌గా మనకు అనేక రకాల పండ్లు లభిస్తుంటాయి. వేసవి కాలంలోనూ మనకు పలు రకాల పండ్లు అందుబాటులో ఉంటాయి. వాటిల్లో మామిడి పండ్లు చాలా ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. ఈ పండ్లు సీజన్‌లో విరివిగా అందుబాటులో ఉంటాయి. జూలై నెల వరకు మామిడి పండ్లను ప్రజలు తింటూనే ఉంటారు. మామిడి పండ్లలో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. మామిడి పండ్లలో అనేక రకాల వెరైటీలు ఉంటాయి. కొందరు రసాలు అంటే ఇష్టపడతారు. కొందరికి కోత మామిడి పండ్లు ఇష్టం. ఆలా భిన్న రకాల రుచులను కలిగి ఉంటారు. మామిడి పండ్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది.**



ఇది రోగ నిరోధక శక్తిని పెంచడమే కాదు చర్మాన్ని సంరక్షిస్తుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. కంటి సమస్యలు ఉన్నవారు మామిడి పండ్లను తింటే మేలు జరుగుతుంది.

**క్యాన్సర్ రాకుండా..**

మామిడి పండ్లలో విటమిన్ సి కూడా అధికంగానే ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో వ్యాధులు, ఇన్‌ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. అలాగే విటమిన్ సి వల్ల మన శరీరం కొల్లాజెన్‌ను ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోయి చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. మామిడి పండ్లను తరచూ తింటే వాటిల్లో ఉండే ఫినోలిక్ సమ్మేళనాలు పేగులు, రొమ్ము, ప్రోస్టేట్, ల్యుకేమియా వంటి క్యాన్సర్‌లు రాకుండా చూస్తాయి.

**పోషకాలు అధికం..**

100 గ్రాముల మామిడి పండ్లను తింటే సుమారుగా 70 క్యాలరీల శక్తి లభిస్తుంది. 17 గ్రాముల పిండి పదార్థాలు, 445 మైక్రో గ్రాముల బీటా కెరోటిన్, 765 మైక్రో గ్రాముల విటమిన్ ఎ, 1.12 మైక్రో గ్రాముల విటమిన్ ఇ, 4.2 మైక్రో గ్రాముల విటమిన్ కె, 156 మిల్లీగ్రాముల పొటాషియం, 0.5 గ్రాముల ప్రోటీన్లు, 27.7 మిల్లీగ్రాముల విటమిన్ సి, 1.8 గ్రాముల పీచు లభిస్తాయి. మామిడి పండ్లలో ఫైటో కెమికల్స్ పాలిఫినాల్స్, 17 రకాల అమైనో ఆమ్లాలు ఉంటాయి. మామిడి పండ్లలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీ తగ్గేలా చేస్తుంది. హైబీపీ ఉన్నవారు మామిడి పండ్లను తింటే మేలు జరుగుతుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది.

**పురుషులకు మేలు..**

మామిడి పండ్లను తింటే పురుషుల్లో వీర్యం అధికంగా ఉత్పత్తి అవుతుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. మామిడి పండ్లను పాలతో కలిపి తీసుకుంట శరీరానికి బలం కలుగుతుంది. సన్నగా ఉన్నవారు బరువు పెరుగుతారు. మామిడి పండ్లలో ఉంటే యాంటీ ఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులను తొలగిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. మామిడి పండ్లతో ఫేస్ ప్యాక్‌లను తయారు చేసి ఉపయోగించవచ్చు. దీంతో ముఖం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. ముఖంపై ఉండే ముడతలు, ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. మచ్చలు పోతాయి. అయితే మామిడి పండ్లతో లాభాలు ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ ఈ పండ్లను అతిగా తినకూడదు. తింటే విరేచనాలు అయ్యి శరీరంలో వేడి పెరిగే అవకాశం ఉంటుంది. కనుక ఈ పండ్లను మోతాదులోనే తినాలి.

## నినాదం మార్కెట్ NINADAM MARKET

# ప్రతి నెల లక్ష రూపాయలు సంపాదించే వ్యాపారం..




గత కొన్ని సంవత్సరాలుగా పాత కార్లకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. మీడియా నివేదికల ప్రకారం, 2019లో భారతీయ యూజ్డ్ కార్ల పరిశ్రమ విలువ దాదాపు రూ.1.98 లక్షల కోట్లు. 2020-2025 మధ్య ఇది  మీరు కూడా వ్యాపారం ప్రారంభించాలని చూస్తున్నారా? మంచి బిజినెస్ ఐడియా గురించి తెలుసుకుందాం. దీని ద్వారా మీరు పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించవచ్చు. మనం సెకండ్ హ్యాండ్ కార్ల వ్యాపారం (యూజ్డ్ కార్ల కొనుగోలు, అమ్మకాల వ్యాపారం) గురించి తెలుసుకుందాం. ఈ రోజుల్లో భారతదేశంలో వాహనాలకు డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. ప్రతి ఒక్కరూ సొంత కారు కొనాలని కోరుకుంటారు. ఎవరి దగ్గరైనా పెద్దగా డబ్బు లేకపోతే పాత కారు కొనడానికి ప్రయత్నిస్తారు. ఇది కారు కొన్న వ్యక్తి వ్యాపారానికి కమీషన్ చెల్లించే వ్యాపారం, కారు అమ్మిన వ్యక్తి నుండి కమీషన్ కూడా పొందే వ్యాపారం. ఇలాంటి డీల్స్ కోసం చాలా మంది ఇక్కడికి వస్తారు. కారు కొనాలనుకునే లేదా అమ్మాలనుకునే వారు. ఇది ఒక చిన్న బడ్జెట్ వ్యాపారం. మీరు ఇంట్లో కూర్చొని సులభంగా ప్రారంభించవచ్చు. ఏమైనా, రుణం తీసుకొని కూడా కొత్త కారు కొనడం అంత సులభం కాదు. దీనికి కారణం ఏమిటంటే అధిక ఆసక్తిని చూసిన తర్వాత కస్టమర్లు కొత్త కారు కొనాలనే ఆలోచనను వదులుకుంటారు. అటువంటి పరిస్థితిలో సెకండ్ హ్యాండ్ లేదా పాత కార్లు వినియోగదారులకు మంచి ఎంపికగా మారాయి.

**సెకండ్ హ్యాండ్ కార్ల వ్యాపారం ఖర్చు**

మీరు ఈ వ్యాపారాన్ని పెద్ద ఎత్తున ప్రారంభిస్తే, మీకు రూ. 2 లక్షల వరకు అవసరం కావచ్చు. అదే సమయంలో మీరు ఈ వ్యాపారాన్ని చిన్న స్థాయిలో ప్రారంభిస్తే, మీరు దానిని 5,000 రూపాయలకు ప్రారంభించవచ్చు. మీరు ఎంత ఎక్కువ డబ్బు పెట్టుబడి పెడితే అంత ఎక్కువ సంపాదిస్తారు. ఈ వ్యాపారాన్ని ప్రారంభించడానికి మీకు ఒక దుకాణం అవసరం. మీరు అద్దెకు కూడా తీసుకోవచ్చు. మీకు మీ స్వంత స్థలం ఉంటే ఇంకా బాగుంటుంది. మీ ఆదాయం పెరిగేకొద్దీ, మీరు ఉపయోగించిన కార్లను కొనుగోలు చేయడం ద్వారా మీ స్టాక్‌ను పెంచుకోవచ్చు. మీరు పెద్ద నగరాల నుండి పాత కార్లను చౌక ధరలకు కొనుగోలు చేయవచ్చు, చిన్న నగరాల్లో మంచి ధరకు అమ్మవచ్చు. గత కొన్ని సంవత్సరాలుగా పాత కార్లకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. మీడియా నివేదికల ప్రకారం, 2019లో భారతీయ యూజ్డ్ కార్ల పరిశ్రమ విలువ దాదాపు రూ.1.98 లక్షల కోట్లు. 2020-2025 మధ్య ఇది 15.12 శాతం వృద్ధి రేటుతో పెరుగుతుందని అంచనా. మీ వ్యాపారాన్ని ప్రారంభించే ముందు మార్కెట్, కస్టమర్లపై పరిశోధన చేయండి.


# ఫ్లిప్‌కార్ట్‌కు షాకిచ్చిన ఐఆర్‌డీఏఐ

**- రూ.1.06 కోట్ల జరిమానా.. కారణం ఏంటంటే!**




ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రసిద్ధ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా బీమాను కొనుగోలు చేసే సమయంలో వినియోగదారుల ఇబ్బందులను హైలైట్ చేస్తుంది. చాలా మంది వినియోగదారులు తాము ఇతర కంపెనీలకు దారి మళ్లించబడుతున్నారని తెలియక, అమ్మకాల తర్వాత సేవలు, క్లెయిమ్‌ల ప్రాసెసింగ్‌కు జవాబుదారీతనం.. బీమా అమ్మకాల పద్ధతులకు సంబంధించిన ఎక్కువగా ఉల్లంఘనల కారణంగా ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ రూ. 1.06 కోట్ల జరిమానా విధించింది. ప్రధానంగా వినియోగదారులను నేరుగా బీమా సంస్థ సైట్‌కు బదులుగా బీమా మధ్యవర్తి సైట్‌కు దారి మళ్లిస్తున్నట్లు గుర్తించింది. ఇది బీమా స్వీయ-నెట్‌వర్క్ ప్లాట్‌ఫామ్ నిబంధనలను ఉల్లంఘిస్తుందని ఎకనామిక్ టైమ్స్ నివేదించింది. ఈ దారి మళ్లింపు తప్పుడు అమ్మకాలకు దారితీయవచ్చు. అలాగే జవాబుదారీతనం తగ్గుతుంది. బీమా మధ్యవర్తి మధ్య ప్రకటన ఒప్పందం మార్చి 2024లో ముగిసింది. అయితే రాబోయే బీమా కస్టమర్ల దారి మళ్లింపు ఆగస్టు 2024 వరకు కొనసాగింది. ఇది ప్రకటన ఒప్పందానికే పరిమితం కాకుండా కొనసాగుతున్న పద్ధతి అని సూచిస్తుంది. దీనిని నిలిపివేసింది. ఇది స్వచ్ఛంద సమ్మతి లేకపోవడాన్ని సూచిస్తుందని ఐఆర్‌డీఏఐ తెలిపింది. అయితే ఫ్లిప్‌కార్ట్ కార్పొరేట్ ఏజెంట్‌గా, (ఇన్సూరెన్స్ సెల్ఫ్-నెట్‌వర్క్ ప్లాట్‌ఫామ్)గా వ్యవహరిస్తోంది. కానీ అది తన వెబ్‌సైట్ నుండి కస్టమర్లను అక్కడ ప్రకటనలు చేస్తున్న బీమా మధ్యవర్తి సైట్‌కు దారి మళ్లించింది. నిబంధనల ప్రకారం.. ప్లాట్‌ఫారమ్‌లు బీమా సంస్థలతో మాత్రమే కనెక్ట్ అవ్వగలవు. ఏ ఏజెంట్ లేదా మధ్యవర్తితో కాదు. ఈ నియమాన్ని ఉల్లంఘించిన కారణంగా ఫ్లిప్‌కార్ట్‌పై ఈ చర్యలు తీసకుంది. ఇలా చేయడం వల్ల కస్టమర్లు మోసపోయే అవకాశం ఉందని, వారికి సరైన సమాచారం అందదని విశ్వసిస్తుంది. తన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ గడువు ముగిసిన తర్వాత కూడా బీమా పాలసీలను అభ్యర్థించడం, సేకరించడం కొనసాగించినప్పుడు మరిన్ని సమస్యలు తలెత్తాయి.

# పసిడి దూకుడు



పెరుగుట విరుగుట కొరకే. కానీ బంగారం దూకుడు చూశాక కూడా ఈ మాట అనగలమా. రెండ్రోజులు కాస్త తగ్గిందో లేదో ఇంకేముందీ త్వరలోనే యాభైకో యాభై ఐదు వేలకో వచ్చేస్తుందనుకుంటే.. పదిగ్రాముల ప్యూర్ గోల్డ్ రేటు రేపోమాపో లకారానికి చేరేలా ఉంది. ట్రంప్ పుణ్యమా అని పసిడి మార్కెట్ ఎగిరెగిరి పడుతోంది. సామాన్యులకు అందనంతగా, అందుబాటులో లేనంతగా రెక్కలొచ్చి పైపైకి ఎగిరిపోతోంది. ప్రస్తుతం ఊపు చూస్తుంటే గోల్డ్ లక్ష టచ్ చేసేలాగే ఉంది. ఈ వారంలో మొదటి రెండు రోజుల్లో కాస్త తగ్గిన బంగారం ధర మళ్లీ పైపైకి ఎగబాకుతోంది. శనివారం నాటికి 24 క్యారెట్ల బంగారం ధర 96వేల 880కి చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర 89వేల730కి చేరుకుంది. దేశంలో బంగారం ధరలు రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఈ అంచనాలే నిజమైతే పదిగ్రాముల మేలిమి బంగారం ధర ఎనీటైమ్ లక్షని టచ్ చేసేలా ఉంది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపిస్తున్నాయి. రెండు దేశాలు పోటీలుపడి పరస్పరం సుంకాలు విధించుకోవడంతో స్పాట్ గోల్డ్ శుక్రవారం యూఎస్‌డీ 3,200 డాలర్ల స్థాయిని దాటింది. అమెరికా డాలర్ ఇండెక్స్ ప్రస్తుతం కనిష్ట స్థాయిలో 99.78 ఉండటం కూడా బంగారం ధరల పెరుగుదలకు మద్దతిస్తోంది. జ్యుయెల్లర్స్, రిటైలర్స్ నుంచి డిమాండ్, ఆర్థిక, వాణిజ్య పరిణామాలు, మదుపరుల పెట్టుబడులు పసిడి ధరల హైక్‌కి కారణమయ్యాయి. దీంతో ఇంకాస్త తగ్గితే కొందామనుకున్న ప్రజలు పెరుగుతున్న రేట్లతో బెంబేలెత్తుతున్నారు. అమెరికా-చైనా మధ్య ట్రేడ్ వార్ ఉగ్రరూపం దాలుస్తుండటంతో ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లు స్టాక్, బాండ్ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను సురక్షిత మదుపుగా భావించే పసిడివైపు మళ్లిస్తున్నారని, ఇది కూడా గ్లోబల్ మార్కెట్‌లో పసిడి ధరల పెరుగుదలకు కారణమవుతోందని మార్కెట్ నిపుణులు ఈ ట్రెండ్‌ని విశ్లేషిస్తున్నారు. కొనుగోలుదారులు, పరిశ్రమ వర్గాల నుంచి డిమాండ్ పెరుగుతుండటం వల్లే రేట్లు పెరుగుతున్నాయంటున్నారు బులియన్ ట్రేడర్లు. గ్లోబల్ మార్కెట్‌లో 3,254 డాలర్ల దగ్గర ట్రేడ్ అవుతోంది ఔన్స్ బంగారం. నెల రోజుల్లో పసిడి ధర ఇప్పటికే 7 శాతం పెరిగింది. టారిఫ్ భయాలతో స్టాక్ మార్కెట్లలో అనిశ్చితి పెరిగింది. ఈక్విటీ మార్కెట్లతో పోలిస్తే సురక్షిత పెట్టుబడి సాధనమైన బంగారంలో పెట్టుబడులు సేఫ్ అని భావిస్తున్నారు ఇన్వెస్టర్లు. అందుకే ట్రంప్ వచ్చాక పడిపోతుందనుకున్న బంగారం కొత్త రెక్కలు తొడుగుతోంది. ఈ ఏడాది అమెరికా ఫెడరల్ రిజర్వ్ మరో రెండు సార్లు రేట్ల కోత చేపట్టవచ్చనే అంచనాలున్నాయి. దీంతో ఈ ఏడాది భారత మార్కెట్లో బంగారం ధర లక్ష మార్క్‌ని దాటే అవకాశం ఉందంటున్నారు.



# ఆపిల్ అభిమానులకు శుభవార్త..

**- ఐఫోన్లపై ట్రంప్ కీలక నిర్ణయం..!**

సెమీకండక్టర్ తయారీ యంత్రాలను కూడా కొత్త సుంకాల నుండి మినహాయించారు. ఇది చిప్ పరిశ్రమకు మరో శుభవార్త. ఇది అమెరికాలో పెట్టుబడులు పెడుతున్న తైవాన్ సెమీకండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ కో వంటి పెద్ద కంపెనీలకు ప్రయోజనం చేకూరుస్తుంది. అలాగే ఇతర చిప్ తయారీదారులకు ఉపశమనం కలిగిస్తుంది.. ఆపిల్ అభిమానులకు శుభవార్త. మీకు ఇష్టమైన ఐఫోన్‌లు ఇప్పుడు ఖరీదైనవి కావు. గత కొన్ని వారాలుగా అమెరికా ప్రభుత్వం చైనా నుండి వచ్చే ఉత్పత్తులపై కొత్త పన్నులు విధిస్తుందని భయపడుతున్నారు (యుఎస్ చైనా ట్రేడ్ వార్). దీనివల్ల ఐఫోన్లు, ఇతర గాడ్జెట్ల ధరలు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఇదే జరిగి ఉంటే, ఆపిల్ ఈ ఉత్పత్తులపై 145% వరకు భారీ పన్ను చెల్లించాల్సి ఉండేది. కస్టమర్ల నుండి ఈ అదనపు ఖర్చును తిరిగి పొందడానికి ఆపిల్ ఉత్పత్తుల ధరలను పెంచవచ్చని ఊహాగానాలు ఉన్నాయి. కానీ ఉపశమనం ఏమిటంటే ఇది జరగడం లేదు.

**టెక్ పరిశ్రమకు ట్రంప్ పెద్ద రాయితీ:**

బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. డోనాల్డ్ ట్రంప్ పరిపాలన స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, కొన్ని ఇతర సాంకేతిక ఉత్పత్తులను పరస్పర సుంకాల నుండి మినహాయించాలని నిర్ణయించింది. దీని అర్థం ప్రస్తుతానికి వారిపై ఎటువంటి అదనపు ఛార్జీలు విధించడం లేదు. ఈ వస్తువులు భారీ 125 చైనా సుంకం లేదా ఇతర దేశాలపై విధించే సాధారణ 10 ప్రపంచ సుంకంలో చేర్చడం లేదని కస్టమ్స్, సరిహద్దు రక్షణ శుక్రవారం రాత్రి ప్రకటించింది. ఇది ఆపిల్ సంస్థకే కాదు, ప్రపంచవ్యాప్తంగా తమ గాడ్జెట్ల పట్ల మక్కువ ఉన్నవారికి కూడా ఒక ఉపశమన వార్త. ఈ పరికరాలు ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ భాగాలు, మెమరీ చిప్‌లు వంటివి. సాధారణంగా యునైటెడ్ స్టేట్స్‌లో తయారు కావు. అక్కడ వారి కర్మాగారాలు నిర్మించడానికి సంవత్సరాలు పట్టవచ్చు. అందుకే ఈ పన్నులు అమలు చేయబడితే, అది కంపెనీలు, కస్టమర్లు ఇద్దరినీ ప్రభావితం చేస్తుంది.

**సెమీకండక్టర్ పరిశ్రమకు కూడా ఉపశమనం:**

సెమీకండక్టర్ తయారీ యంత్రాలను కూడా కొత్త సుంకాల నుండి మినహాయించారు. ఇది చిప్ పరిశ్రమకు మరో శుభవార్త. ఇది అమెరికాలో పెట్టుబడులు పెడుతున్న తైవాన్ సెమీకండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్ కో వంటి పెద్ద కంపెనీలకు ప్రయోజనం చేకూరుస్తుంది. అలాగే ఇతర చిప్ తయారీదారులకు ఉపశమనం కలిగిస్తుంది. అయితే, టెక్ పరిశ్రమకు ఈ మార్గం పూర్తిగా సులభం కాదు. భవిష్యత్తులో కొన్ని సాంకేతిక ఉత్పత్తులకు ప్రభుత్వం వేర్వేరు సుంకాలను ప్రవేశపెట్టవచ్చనే చర్చ జరుగుతోంది. కానీ ప్రస్తుతానికి ఎలక్ట్రానిక్స్‌పై 10% సుంకాన్ని కొనసాగించాలనే నిర్ణయం ఆపిల్, దాని వినియోగదారులకు పెద్ద ఉపశమనం.

# కనీస మద్దతు ధరతో ధాన్యం కొనుగోల్లు

- సన్నవడ్లకు బోనస్‌తో రైతుల్లో సంబరం
- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మంథని ఏప్రిల్ 13( నినాదం న్యూస్):** కనీస మద్దతు ధరతో చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజుగా చూసేందుకు తమ ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ లాంటి తదితర పథకాలను అమలు చేసి రైతుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడా లేని విధంగా సన్నవడ్లకు రూ.500బోనస్ చెల్లించడంతో రైతుల్లో సంబురం నెలకొందని వారన్నారు.ఖరీఫ్ సీజన్ లో రైతులకు బోనస్ చెల్లింపు పూర్తి చేశామని, ఈ సారికూడ కూడా యధావిధిగా రైతులకు సన్న వడ్లకు బోనస్ అందిస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతుకు ఏ విధంగా భరోసా ఇచ్చామో పదేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా అదే భరోసాను రైతులకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాళ్ కు 4కిలోల కోత విధించిందని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యంలో గింజ కటింగ్ లేకుండా ధాన్యం డబ్బులు చెల్లింపు చేసి న్యాయం చేయడం జరిగిందని అన్నారు. రైతులకు ధాన్యం అమ్ముకోవడంలో ఇబ్బంది కలగకుండా ఎక్కడ అవసరమైతే అక్కడ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షపాతి ప్రభుత్వమని అన్నారు. గత ఖరీఫ్ సీజన్ లో తమ సహకార సంఘం ద్వారా3,69,823.60క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 4812 మంది రైతుల నుంచి సేకరించిన 3,42,396. 40క్వింటాళ్ల సన్న ధాన్యానికి రూ.17కోట్ల 11 లక్షల98వేల 200 రైతుల బ్యాంక్ ఖాతాల్లో బోనస్ రూపేణా జమ చేయడం జరిగిందని తెలిపారు. ముందుగా మంత్రి శ్రీధర్ బాబుకు కండువా వేసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**శ్రీపాదరావుకు ఘన నివాళులర్పించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా మంథనిలోని శ్రీపాదచౌక్ లో గల ఆయన విగ్రహానికి సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించినారు. శ్రీపాదరావు ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకొని ప్రజానాయకునిగా ఎదిగారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల కోసం పనిచేసి ప్రజాభిమానాన్ని చురగొన్న గొప్పనాయకుడు శ్రీపాదరావు అని కొనియాడారు. శ్రీపాదరావు సర్పంచ్ గా, మహదేవపూర్ సమితి అధ్యక్షునిగా, ఎల్ఎంబి చైర్మన్ గా, ఎమ్మెల్యేగా, శాసన సభ స్పీకర్ పదవులను అధిష్టించారని అన్నారు.

## సామాజిక న్యాయం కోసం సిఐటియు బైక్ ర్యాలీ



**సుల్తానాబాద్, ఎప్రిల్ 13(నినాదం న్యూస్):** సామాజిక న్యాయసాధన క్యాంపెయిన్లో భాగంగా ఆదివారం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యం లో రైస్ మిల్లు ఓనర్ అసోసియేషన్ కెనాల్ వద్ద నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనం తరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసినివాళులర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యం రావు మాట్లాడుతూ, ఏప్రిల్ 6 నుండి 14 వరకు సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ సిఐటి యు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుందని,అందులో భాగంగా బైక్ ర్యాలీనిర్వహించామని అన్నారు. దే శంలో కులవివక్ష, అంటరానితనం, సామాజిక అ ని వేత కు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు.కార్మిక వర్గ రాజ్య స్థాపన కావాలంటే దే శంలో నేడున్నకులఅంతరాలుపోయి, కు ల నిర్మూలన జరిగి, మనుషులంతా సమానమనే చైతన్యాన్ని కార్మిక వర్గంలో కల్పించడం కోసం ఈ క్యాంపెయిన్ నిర్వహించామని చెప్పారు.ఈ బైక్ ర్యాలీలో మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, రై స్ మిల్ గుమస్తాల యూనియన్ అధ్యక్షులు మాతంగి రాజమల్లు, మున్సిపల్ యూనియన్ నాయ కులు మహంకాళి మల్లేష్,లక్ష్మణ్, సురేష్, రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం ఉపాధ్యక్షులు,కిరణ్. బండా రి స్వామి, కొల్లూరి రాజు, శీను, భరత్, బండారి తి రుపతి, అజీజ్, మహేష్,రాజు, సతీష్, వసంత్, సం తు, మల్లేష్,సాగర్,శివ ప్రసాద్,రాజయ్య,రాజమౌ ళి, వెంకటస్వామి, ఇమ్రాన్, బండి ఓదెలు, లక్ష్మణ్, మల్లేష్, ఆరేపల్లిసురేష్, సది, గుమస్తాల సంపత్, అనిల్, అజయ్, వెంకటేష్, సత్యం, రమేష్, ప్రశాం త్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆప్తుడు... సామాజిక సేవే ఆయన మార్గం

**-క్యాన్సర్...కన్నీటిమయం..కథనానికి స్పందించిన,**

**యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్‌కుమార్**

**-క్యాన్సర్ తో మహేష్ కుటుంబానికి ఆర్థిక సహా యం అందజేత**



**సుల్తానాబాద్, ఎప్రిల్ 13 (నినాదం న్యూస్):** ఎక్కడ ఆపద ఉంటే అక్కడ తుమ్మ ....ఆపదలో ఆప్తుడు.. సామాజిక సేవే ఆయన మార్గం... సహా యానికి మారుపేరు తుమ్మ రాజ్ కుమార్ అని అ నడం తప్పు కాదేమో అనిపిస్తుంది. ఎవరైనా కష్టా ల్లో ఉన్నారని తెలియడమే ఆలస్యం క్షణం ఆలో చించకుండా సహాయం చేస్తారు. తుమ్మ వాలకం చూస్తుంటే సహాయం చేయడానికి పుట్టాడేమో అ నిపిస్తుంది.. ఎవరైనా కష్టాల్లో ఉన్నారని తెలిస్తే చాలుఅ క్కున అక్కడకి చేరుకొని సహాయం చేస్తా రు. రోజురోజుకు మానవత విలువలు, బంధాలు బంధుత్వాలు కనుమరవుతున్న తరుణంలో, ఆప ద ఉన్నవారికి ఆదుకోవడం, సహాయం అందించ దంలోఆయనముందుంటాడు.సుల్తానాబాద్ మం డల కేంద్రంలోని గాంధీనగర్ లో నివాసం ఉంటున్న తుమ్మ రాజ్ కు మార్ పుట్టినరోజు పురస్కరిం చు కొని క్యాన్సర్ తో మరణించిన బత్తిని మహేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుట్టినరోజు సందర్భంగా ఎలాంటి హంగు ఆర్భాటాల జోలికి వెళ్లకుండా ఎదుటి వారికి సహాయం చేయాలని ఆయన కోరారు, నిరుపేద కుటుంబమైన బత్తిని మహేష్ కుటుంబానికి దాతలు సహకరించాలని, ఇద్దరు అమ్మాయిలతో వారి కుటుంబం ఊరు బ యట నివసించడం బాధాకరమని,మనసున్న మహారాజు లు మహేష్ కుటుంబాన్ని ఆడుకునేందు కు ముందుకు రావాలని పిలు పునిచ్చారు. మహేష్ కుటుంబానికి సహాయం చేయాలనుకునే వారు ద యచేసి ఫోన్ పే చేయాల్సిన నెంబర్ 9177131678 . తన పుట్టినరోజు సందర్భంగా ఎవరైనా త న మిత్రులు కేకు శాలువాలు తీసుకురాకుండా వా టి స్థానంలో ఓ వ్యక్తికి కడుపు నిండా అన్నం పెట్టిం చాలని కోరుతున్నట్లు తెలిపారు. తనకు మొదటి నుండి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒ క్కరికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తు మ్మ నిశాంత్ సభ్యులు,ఎలగందుల మల్లేశం , చా తల శివ,రమాకాంత్,రాజేందర్, వారి కుటుంబ స భ్యులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ధర్మారం, ఏప్రిల్ 13 (నినాదం న్యూస్) :** మండలంలోని నంది మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పదవ తరగతి చదివిన విద్యార్థులు 1994-1995 సంవత్సరం పదవ తరగతి పూర్తయిన 30 సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు చదివిన బడి పరిసరాలను చూసి భాగోద్వేగానికి గురయ్యారు నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదవు తో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపి రెడ్డి , నర్సింగం, పాల్గొని పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు . ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆకారి రాజేశం, బోయిని తిరుపతి, దంపెటి శ్రీనివాస్,బందెల వంశీధర్, పొన్నవేని కొమరయ్య, ఏంపల్లి శ్రీప్రవీణ్, బద్దం తిరుమలరెడ్డి, పి.యతీశ్వర్ రెడ్డి, పి.లింగమూర్తి, తోకల వంశి, గుమ్ముల నర్సయ్య , వి.సుదర్శన్ నూనె రవి, బి.గోపి కిషన్, సిహెచ్ సత్యనారాయణ, కాంపల్లి శేఖర్, ఆర్. వంశీప్రియ, బి.సుజాత, ఏ.పద్మజ, మంజుల, ప్రసన్న కుమారి, టి.విజయ, జి. మంగ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటేను ప్రోత్సహిస్తున్న ఐపీఎస్ అధినేతలను అభినందించిన గ్రౌండ్ మాస్టర్ వసంత్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** చదువుతోపాటు కరాటే, మార్షల్ ఆర్ట్స్ క్రీడలను ప్రోత్సహిస్తున్న ఐపీఎస్ అధినేతలు కృష్ణప్రియ, సం జీవ్ కుమార్ లను గ్రౌండ్ మాస్టర్ వసంత్ అభినం దించారు.శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో ఒకి నవ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ని ర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్ చీఫ్ ఎగ్జామినర్,బ్లాక్ బెల్ట్ వారు హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ కే వసంత్ కుమార్ మాట్లాడుతూ,చదువుతోపాటు కరాటే, మార్షల్ ఆర్ట్స్ క్రీడలను ప్రోత్సహిస్తున్న ఇండియన్ పబ్లిక్ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని అన్నారు. చిన్న వయసులోనే కరా టే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల మెంటల్ గా స్టామినా కూడా పెరుగుతుందని,రోగాలను దూరం చేస్తుందని,తల్లిదండ్రులు చిన్నారులను ప్రోత్సహిం చాలని అన్నారు. అనంతరం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు బెల్ట్ లను సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశారు.ఈ కార్యక్ర మంలో కరాటే కోచ్ కనకేష్, పీఈటీలు సత్యం,ఇక్బాల్,సతీష్, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థు లు పాల్గొన్నారు.

## బిట్టుపల్లి గ్రామంలో ఘనంగా మట్టల ఆదివారం



**మంథని ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో మట్టల ఆదివారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివారం సీయోను ప్రార్ధన మందిరం ఆధ్వర్యంలో మట్టల ఆదివారం పురస్కరించుకొని గ్రామంలో మట్టలు పట్టుకొని ర్యాలీ నిర్వహిస్తూ యేసుక్రీస్తు గీతాలు ఆలపిస్తూ మట్టల ఆదివారం ప్రాముఖ్యతను స్థానిక సీయోను చర్చి పాస్టర్ గద్దల రాజేష్ బోధించారు. సేవకురాలు రేఖ, సంఘ పెద్దలు మంథని సదానందం, మంథని శంకర్, మంథని వెంకటేష్ విశ్వాసులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుల స్నేహం కల్మషం లేనిది.. కలకాలం కలిసి ఉండేది స్నేహితులే

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్, ఎప్రిల్ 13(నినాదం న్యూస్):** బాల్య మిత్రుల స్నేహం కల్మషం లేనిది.. కలకాలం కలిసి ఉండేది స్నేహితులే అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు కొనియాడా రు.సుల్తానాబాద్ మండలం నరసయ్యపల్లి ఫంక్ష న్ హాల్ లో ఆదివారం 1980-81 ఎస్ ఎస్ సి బ్యా చ్ సుల్తానాబాద్ జూనియర్ కాలేజ్ పూర్వ విద్యా ర్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅ తి థిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎలాంటి కల్మషం లేని వారంటే బా ల్య స్నేహితులెనని అన్నారు. దైనందిన జీవితం లో స్నేహితులు కలుస్తుంటారు. వెళుతుంటారు కానీ కలకాలం నిలిచేది బాల్య స్నేహమేనని చె ప్పారు. బాల్య మిత్రుల మధుర జ్ఞాపకాలను గు ర్తుకు తెస్తూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఎంతో ముదా వాహమని ఎమ్మెల్యే కొనియాడారు. గురువులను సన్మానించడం మన సంస్కృతిలో ఒక భాగమన్నారు. తమకు విద్యా బుద్ధులు చెప్పిన గురువులను సత్కరించడం అభినందనీ యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అ న్నయ్య గౌడ్, పూర్వ విద్యార్థుల సమ్మేళనం ని ర్వాహకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ప్రముఖ వ్యాపారవేత్తలు నగునూరి అశోక్,కొల్లూరి అశోక్, కొలిపాక రవీందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మానవతావాదానికి డా.బిఆర్ అంబేద్కర్ నిలువెత్తు నిదర్శనం



**పెద్దపల్లి,ఏప్రిల్13(నినాదం):** ప్రత్యక్ష ఎన్నికల్లో రెండుసార్లు అంబేద్కరును ఓడించి కుటిలనీతిని చాటిన ఘనతను కాంగ్రెస్ పార్టీ మూటగట్టుకుందని,ఆ పాపమే ప్రస్తుతం కాంగ్రెసు పార్టీని వెంటాడుతోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతకుమార్ అన్నారు.పార్టీ పిలుపుమేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ,మానవతావాదానికి నిలువెత్తు నిదర్శనం అంబేద్కరని కొనియాడారు.స్వామివివేకానంద స్ఫూర్తితో ఆయన సమాజానికి చూపిన మార్గం సదా అనుసరణీయమన్నారు. అంబేద్కరును ఎన్నికల్లో ఓడించడమే కాకుండా,భారతరత్న ఇవ్వడానికి కూడా నిరాకరించి అనేక అవమానాలకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీ పట్ల దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లాలోని 122 విగ్రహాలను శుద్ధి చేసినట్లు తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యమని,రాజ్యాంగం పరిరక్షణ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెసు పార్టీకి లేదని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి నిర్వహణ కమిటీ సభ్యులు పల్లె సదానందం ఆధ్వర్యంలో పట్టణ పలు కూడలిలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి మంచినీటితో కడిగి శుద్ధిచేసి దీపాలు వెలిగించారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన ఉత్సవ కన్వీనర్లు మల్లారపు అరుణ్,మిట్టపల్లి సతీష్,జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి,పల్లె సదానందం,ఠాకూర్ రాంసింగ్,వెల్లంపల్లి శ్రీనివాసరావు, బెజ్జంకి దిలీప్ కుమార్,శివంగారి సతీష్, జంగ చక్రధర్ రెడ్డి,గనెబోయిన రాజేందర్, కొమిరిశెట్టి రమేష్, మౌఠం నర్సింగం, మంథని క్రిష్ణ, పుట్టరవి, కుక్క వంశీ, మేరుగు రవీందర్, మిట్టపల్లి వెంకటేషం, తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ కలయిక.. అద్వితీయ వేడుక



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్13 (నినాదం న్యూస్):** వారంతా ఒకే చోట చదువుకున్న మిత్రులు. పదో తరగతి పూర్తయ్యాక వివిధ కోర్సుల్లో చదివి ఉన్నత స్థానంలో ఎదిగారు. పాఠశాల జ్ఞాపకాలు ఎప్పటికీ మర్చిపోలేనివి. జీవితంలో చెరగని ముద్ర వేస్తాయి. ఆ మధురమైన క్షణాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 2001బి02 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఘనంగా జరిగింది. ఇక్కడెక్కడో స్థిరపడిన వాళ్లంతా మళ్లీ చదువులమ్మ ఒడిలో కలుసుకున్నారు. ఆత్మీయ పలకరింపులు నాటి చిలిపి అల్లరి చేష్టలు, మదర స్మృతులను నెమరు వేసుకున్నారు. వారు చదువుకున్న తరగతి గదిలో కూర్చొని ఒకసారి పాత జ్ఞాపకాలు గుర్తు తెచ్చుకున్నారు. రోజంతా ఉల్లాసంగా గడిపారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందించారు. మిత్రులందరు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ తమ చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, భీరయ్య, కన్నయ్య, సత్యనారాయణ, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అ'పూర్వ' సమ్మేళనం



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** వారంత ఒకే చోట చదువుకున్న మిత్రులు. పదో తరగతి పూర్తయ్యాక వివిధ కోర్సుల్లో చదువు పూర్తి చేసి ప్రస్తుతం పలు హోదాల్లో వున్నారు. ఎక్కడెక్కడో స్థిర పడిన వారంత ఆదివారం చదువులమ్మ ఒడిలో కలుసుకున్నారు. నస్పూర్ పట్టణంలోని కృష్ణా కాలనీలో సరస్వతి శిశు మందిర్ 1998 నుండి 2009 వరకు చదువుకున్న విద్యార్థుల మహా ఆత్మీ య సమ్మేళనం నస్పూర్ సిసిసిలోని సింగరేణి ఆఫీసర్ క్లబ్ లో వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ప్రధానాచార్యులు, ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అశోక్ రావు, సురేందర్రావు, శ్రీరామ్ చంద్రమూర్తి, ప్రసాద్ ఆచారిలు, పూర్వ అధ్యాపకులు మాట్లాడుతూ అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. 27 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జిల్లా అధ్యక్షునిగా మాదూరి వినోద్‌కుమార్

**మంథని ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జిల్లా అధ్యక్షునిగా మాదూరి వినోద్ కుమార్ ఎన్నికయ్యారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జిల్లా ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, ట్రెజరర్ పదవులకు ఆదివారం ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో అధ్యక్ష పదవీకి ఎల్. బిక్షపతి, ఎం. వినోద్ కుమార్ పోటీ పడగా, వినోద్ కుమార్కు 346 ఓట్లు, బిక్షపతికి 166 ఓట్లు వచ్చాయి. దీంతో అధ్యక్షునిగా మాదూరి వినోద్ కుమార్ ఎన్నికయ్యారు.

## సిడి ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని ఏప్రిల్ 13 (నినాదం న్యూస్):** మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన ప్రజా కవి రచయిత గాయకులు, అంతర్జాతీయ స్థాయి కళాకారుడు కళా రత్న అవార్డు గ్రహీత, స్వయంగా రచించి గానం చేసిన లోగో సీడీ పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. దివంగనేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు విద్యార్థి దశ నుండి రాజకీయ నాయకునిగా ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేస్తూ చరిత్ర రూపం లో మంథని ప్రాంతం కు చెందిన కళాకారుడు కాశిపేట సంతోష్ రచించడం ఎంతో హర్ష నియమని ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీపాద రావు అభిమానులు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండేళ్లకు దొరికిన వ్యక్తి ఆచూకి

**ధర్మారం ఏప్రిల్ 13 (నినాదం న్యూస్) :** గత రెండు సంవత్సరాల క్రితం తప్పిపోయిన వ్యక్తి చెరువులో అస్తిపంజరంతో లభించడంతో మండలంలో చర్చించడం మారింది ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, తేదీ 26-5-2023 రోజున తండా(కె )గ్రామానికి చెందిన లావుడ్య శ్రీను నాయక్ , (68 సం ) వ్యక్తికి మతిస్థిమితం లేకుండా ఉండడం వల్ల అతను వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్తున్న అని చెప్పి ఎటో వెళ్ళిపోయాడు. అతని గురించి వెతుకగా ఆచూకీ దొరకలేదు అని అతని కొడుకు అయిన లావుడ్య తిరుపతి ధర్మారం పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పుడు కేసు నమోదు చేశారు. అదే క్రమంలో ఈ రోజు ఉదయం 7 గంటల ప్రాంతంలో తిరుపతి నాయక్ కి కటీ కెనపల్లి గ్రామ శివారులోని ఊర చెరువులో ఒక ఎముకల గూడు ఉంది అని తెలువగా , వెంటనే అతను అతని కుటుంబ సభ్యులతో వెళ్లి చూడగా అట్టి ఎముకల గూడు పైన ఉన్న బట్టల ద్వారా అది తన తండ్రి అయిన శ్రీను నాయక్ దే అని గుర్తు పట్టారు.తిరుపతి నాయక్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, ఎస్సై ఎస్ లక్ష్మణ్ తెలిపాడు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయుత




**ధర్మారం ఏప్రిల్ 13 (నినాదం న్యూస్) :** ధర్మారం మండల కేంద్రంలో 2005. 06, సంవత్సరంలో పదో తరగతి చదివిన మిత్రుడై న మేడి సంతోష్ భార్య ఇటీవల చనిపోగా తమ వంతు సహాయంగా క్లాస్మేట్స్ 20 వేల రూపాయలను ఈరోజు వారి కుటుంబానికి అందజేసి ఆర్థిక భరోసాను కల్పించారు.

## 4 లేబర్ కోడ్‌లపై పోరాడుదాం

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 13(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి అమలుపరిచే విధానాన్ని వ్యతిరేకిస్తూ మే 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహా రావు, రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం శ్రీరాంపూర్ ఏరియాలోని సిఐటియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ఆలంబి స్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే కార్మిక లోకం మేలుకోవాలని, కార్మికులందరూ ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోవడానికి వీలవుతుందన్నారు.

## బంధం గురించి ఉపాసన ఏమన్నారంటే



వివాహం పూలపాన్పు కాదంటున్నారు రామ్‌చరణ్ భార్య ఉపాసన కొణిదెల ఇద్దరి మధ్య సరైన అవగాహన, భావ వ్యక్తీకరణ ఉన్నప్పుడే బంధం నిలబడుతుందని, తనకూ చరణ్‌కూ మధ్య అది చక్కగా పనిచేస్తుందని చెప్పారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె బంధం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక బిజినెస్ చేసేటప్పుడు ఏ విధంగా అయితే రివ్యూ చేసుకుంటామో అలాగే బంధం విషయంలోనూ సమీక్ష తప్పనిసరి అని ఆమె అన్నారు. ఆమె ఉన్నతంగా మార్చుకోవడానికి ఉన్న చిట్కా ఏంటని సోషల్‌మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ మసూమ్ మినావాలా అడగ్గా, "మేమిద్దరం సమస్థాయి నుంచి వచ్చాం. మా పెళ్లి ముందే మాకు అవగాహన ఉంది. మనిషి విలువ, నమ్మకం, ఆరోగ్యకరమైన బంధం కొనసాగించడం, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను స్థిరంగా ఎదుర్కొగలిగ క్షణం చరణ్‌లో ఉంది. తండ్రి నుంచి అవి వచ్చాయి. అలాంటి వ్యక్తులు మహిళలు ఉన్నత స్థానానికి ఎదగడానికి ఎంతో సహకరిస్తారు. తను నాతో అలాగే ఉన్నాడు. ప్రతి దశలోనూ నాకు తోడుగా నిలిచాడు. అలాంటి వ్యక్తితో కలిసి ఉండటమే నా విజయ రహస్యం. మా కుటుంబం మొత్తం మా చుట్టూ ఉంటుంది. ఎప్పుడూ ఒకరికొకరు మద్దతుగా నిలుస్తూ ఉంటాం. అది నా వైపు నుంచైనా, ఆయన వైపైనా. మాకెన్ని షెడ్యూల్స్ ఉన్నా, వాటిని సమన్వయం చేసుకుంటూ మాకంటూ ఒక ప్రత్యేక సమయాన్ని కేటాయించుకుంటాం. వారంలో ఒకరోజైనా 'డేట్‌నైట్' ఉండాలని మా అమ్మ చెబుతూ ఉంటారు వీలైనన్నిసార్లు అది సాకారం అయ్యేలా ప్రయత్నిస్తాం.

## నిర్మాత మాటల్ని తప్పుపడుతున్న నెటిజన్స్



బాలీవుడ్‌లో కథానాయిక శ్రద్ధాకపూర్ ఇటీవల 'స్త్రీ 2'తో హిట్ అందుకున్నారు. ఈ సినిమాలో ఆమెను కథానాయికగా ఎంచుకోవడంపై దర్శకుడు అమర్ కౌశిక్ స్పందించారు. 'స్త్రీ'2 సినిమా ప్లాన్ చేశాక కథానాయికగా ఎవరిని తీసుకుంటే బాగుంటుందా? అని మేము ఎంతగానో ఆలోచించాం. అలాంటి సమయంలో శ్రద్ధా కపూర్ పేరును ప్రతిపాదించారు నిర్మాత దినేశ్ విజయ్. కాబట్టి ఆ క్రెడిట్ పూర్తిగా ఆయనకే దక్కుతుంది. ఆ పాత్ర కోసం ఆమెను ఎంచుకోవడానికి గల కారణాన్ని కూడా నాతో చెప్పారు. ఓసారి శ్రద్ధాకపూర్, దినేశ్ ఒకే ఫ్లైట్‌లో ప్రయాణించారు. చాలా సేపు సరదాగా మాట్లాడుకున్నారట. ఆమె అచ్చం దెయ్యంలా నవ్వుతుందని.. అందువల్ల ఈ పాత్రకు తను అయితే పూర్తి న్యాయం చేయగలదని ఆయన నాతో చెప్పారు" అని అమర్ కౌశిక్ అన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. నిర్మాత తీరును శ్రద్ధా కపూర్ అభిమానులు తప్పుపడుతున్నారు. ఆమెను హీరోయిన్‌గా పెట్టి మీరు డబ్బులు సంపాదించుకుని ఈ విధంగా మాట్లాడటం ఏమీ బాగోలేదని కామెంట్స్ చేస్తున్నారు.

## ఎంజాయ్ చేస్తున్న అక్కినేని కోడలు

### - చైతన్య ఎక్కడంటూ నెటిజన్ల కామెంట్స్



అక్కినేని కోడలు, స్టార్ హీరోయిన్ శోభిత ధూళిపాళ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ భామ తెలుగు అమ్మాయే అయినప్పటికీ బాలీవుడ్‌లో బాగా ఫేమ్ తెచ్చుకుంది. అక్కడ వరుస సినిమాలు చేస్తూ స్టార్ డమ్ అందుకుంది. తెలుగులో కూడా కొన్ని చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక భామ పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే.. అక్కినేని హీరో నాగ చైతన్య సమంతతో విడాకులు తీసుకున్న తర్వాత అతనితో ప్రేమలో పడింది. అంతేకాకుండా గతేడేది ఎండింగ్‌లో వీరిద్దరు మ్యారేజ్ చేసుకుని భార్యా భర్తలు అయ్యారు. ఇక అప్పటినుంచి అక్కినేని కోడలు స్టేటస్‌తో పాటు భర్తతో ఎంజాయ్ చేస్తుంది శోభిత. అలాగే నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా శోభిత తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ స్టోరీ పెట్టింది. అయితే ప్రజెంట్ ఈ బ్యూటీ న్యూ యార్క్ దేశంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఈ పోస్ట్‌లో శోభిత.. బాత్ టవల్‌తో ఉన్న ఫొటోను షేర్ చేస్తూ.. 'నా బంగారు సీసా కోసం వస్తున్నాను' అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ స్టోరీ కాస్త నెట్టింట వైరల్‌గా మారింది. ఇక దీన్ని చూసిన నెటిజన్లు హనీ మూన్‌కి వెళ్లారా.. అయితే నాగచైతన్య ఎక్కడ అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

## వరుస ఫెయిల్యూర్స్‌తో కావ్య థాపర్ సైలెంట్



గత ఏడాది బాగా హడావుడి చేసిన బ్యూటీ కావ్య థాపర్ ఈ ఏడాది సైలెంట్ అయ్యింది. ఫ్లాప్స్ ఆమె కెరీర్ పై గట్టి దెబ్బే వేశాయి. స్టార్ హీరోలతో జోడీ కట్టినప్పటికీ ఇప్పుడు ఛాన్సుల కోసం వెయిట్ చేస్తోంది. ఈ మాయ ప్రేమేమిటోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కావ్య బేబీ ఈ ఏడేళ్లలో పది సినిమాలు కూడా చేయలేకపోయింది. కోలీవుడ్, బాలీవుడ్‌లోకి స్టెప్ ఇన్ అయినా పెద్దగా కలిసి వచ్చిందీ ఏమీ లేదు. ఏక్ మిని కథ, పిచ్చైకారన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామెన్స్ చూపించడంతో టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించే ఛాన్సులు కొల్లగొట్టింది కావ్య. అప్పటి వరకు ఏడాదికి ఒక్క మూవీ చేసుకుంటూ వచ్చిన భామ లాస్ట్ ఇయర్ నాలుగు సినిమాలతో పలకరించింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవకోన, రామ్ డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ విశ్వమ్‌లో గ్లామరస్ రోల్‌లో కనిపించింది కానీ ఊరు పేరు భైరవ కోన మినహా మిగిలివన్నీ డిజాస్టర్లు. ఈ హ్యాట్రిక్ ఫ్లాప్స్ ఆమె కెరీర్‌పై గట్టి దెబ్బేశాయి. పేలవమైన స్క్రిప్ట్స్ కావ్యను ఫేడవుటుకు దగ్గర చేశాయి. విశ్వం తర్వాత కాస్త గ్యాప్ తీసుకునేందుకు వెకేషన్స్‌కు వెళ్లిన కావ్య థాపర్ మళ్లీ కెరియర్ పై ఫోకస్ చేస్తోంది. ఓ సినిమాకు కమి-టైనట్లు- టాక్. ధమాకా దర్శకుడు త్రినాథ రావు నక్కిన అప్ కమింగ్ ప్రాజెక్టులో ఓకే అయినట్లు టీఎఫ్ఐలో బజ్ నడుస్తోంది.

## ఆ ట్రోఫీల కంటే అతనిచ్చిన బహుమతి గొప్పది



బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఎమర్జెన్సీ' ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మిశ్రమ స్పందనకే పరిమితమైంది. వసూళ్ల గురించి కాకుండా సినిమాకు ప్రశంసలు దక్కాయని కంగనా తరచూ చెబుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఆమె తమ చిత్రాన్ని ప్రశంసిస్తూ ఒక వ్యక్తి రాసిన లేఖను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జీవితాన్ని ఆధారంగా చేసుకొని రూపొందిన చిత్రం 'ఎమర్జెన్సీ'. ఎమర్జెన్సీ నాటి పరిస్థితులను కళ్లకు కట్టినట్లు చూపించారు. ఎన్నో వివాదాలు ఎదుర్కొని ఎట్టకేలకు జనవరి 17న ఇది థియేటర్లలో విడుదలైంది. ఈ సినిమాపై పలువురు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఓటీటీ వేదికగా అందుబాటులో ఉన్న ఈ చిత్రంపై నిత్యానందం అనే వ్యక్తి ప్రశంసలు వర్షం కురిపించాడు. ఇలాంటి పవర్‌ఫుల్ సబ్జెక్ట్‌ను ఎలాంటి బెరుకు లేకుండా రూపొందించిన కంగనను మెచ్చుకున్నాడు. ఆమెకు బహుమతిగా ఒక కాంచీవరం చీరను పంపినట్లు పేర్కొన్నాడు. అతడు రాసిన లేఖను ఇన్‌స్టా వేదికగా షేర్ చేసిన కంగన.. ఆ బహుమతి తనకు ఎంతో విలువైందని పేర్కొన్నారు. "ఎమర్జెన్సీ'ని రూపొందించినందుకు నేనొక అద్భుతమైన చీరను పొందాను. పనికిమాలిన ఆ ట్రోఫీల కంటే ఈ చీర ఎంతో ఉత్తమమైనది" అని రాసుకొచ్చారు.

## ఇలా చేసినోడు ఈ పాటికే సచ్చిపోయి ఉండాలి



టాలీవుడ్ హీరోయిన్ మాధవీలత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అప్పట్లో కొన్ని సినిమాల్లో నటించి మెప్పించింది. కానీ అనుకున్నంతగా విజయం సాధించలేదు. దీంతో ఇండస్ట్రీకి గుడ్ బై చెప్పేసి ప్రస్తుతం రాజకీయాల్లో స్థిరపడింది. అలాగే నిత్యం సోషల్ మీడియాలో ఏదో ఒక పోస్ట్ పెడుతూ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా మాధవీలత ఎక్స్ వేదికగా ఓ వీడియో షేర్ చేసింది. అందులో ఆమె మాట్లాడుతూ.. 'అంటే అన్నామంటారు.. అదే అనకపోతే ఇలాంటివి చేస్తారు. ఇప్పుడు చూడండి ఏం చేస్తున్నారో' అని ఓ వీడియో యాడ్ చేసింది. ఇక ఆ వీడియోలో ఒకతను వీడియో తీస్తుండగా.. మరో వ్యక్తి.. ఫస్ట్ బసవన్నకు నీళ్లతో అభిషేకం చేశాడు. ఆ తర్వాత ఆ విగ్రహం మీద ఎక్కి కాళ్లు కడుక్కున్నాడు. అంతటితో ఆగకుండా దానిమీద టాయిలెట్ కూడా చేశాడు. ఇక ఇదంతా వీడియో తీస్తున్న వ్యక్తి నవ్వడం గమనార్హం. అయితే ఈ వీడియో పై స్పందిస్తూ మాధవీలత సంచలన కామెంట్స్ చేసింది. ' మన బసవన్న పై కాళ్లు కడుకుంటున్నారు, అలాగే ఉచ్చ కూడా పోశారు. పైగా వీడియో తీసిన వాడు కిక్కిక్కి అని నవ్వుతున్నాడు. ఏం పర్లేదు ఏదో ఒకరోజు రోడ్డు మీద పోతుంటే ఎద్దు వచ్చి కడుపులో పొడిచేస్తది.. అంతే కర్మ అనుభవించాలి.. లేదా ఏ యాక్సిడెంట్‌లోనో నీ కాళ్లు పోతాయి. అయ్యో భగవంతుడా.. అయ్యో ప్రభువా..అంటూ వాళ్ల దేవుణ్ణి తలుచుకుంటూ నేను ఏం పాపం చేశాను అని అనుకుంటే ఆ రోజు నువ్వు చేసిన పాపం నీకు గుర్తుకు వస్తుంది. ఒకవేళ నీకు తెలియకపోతే నీ పిల్లలకు కూడా తరతరాలుగా కర్మ ఫలితం వెంటాడుతుంది. కర్మ సిద్ధాంతం ప్రకారం తాతలు చేసిన పాపాలు తండ్రులు వాళ్ళ పిల్లలు, పిల్లలకు కూడా వస్తాయి. కాబట్టి రేపు నీకు పుట్టే పిల్లలు ఏ కాలు లేకుండానో పుట్టవచ్చు, లేదంటే వాళ్లు కష్టాలు అనుభవించవచ్చు. కానీ పక్కాగా వీటిల్లో ఏదో ఒకటి అనుభవించక తప్పదు. మనసుంది, నువ్వు చేసే పాపాలకి లెక్క కూడా ఉంటుంది.

## అలా చేసినందుకు కోట్లలో నష్టపోయా..

### - సమంత సంచలన కామెంట్స్



ప్రముఖ హీరోయిన్ సమంత సంచలన కామెంట్స్ చేశారు. తాను బ్రాండ్ ఎండార్స్ మెంట్స్ తీసుకోవడంలో తన బాధ్యతల గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. ఆయా బ్రాండ్స్ తో తన విలువలు అమరిక గురించి తాను మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తుందో చెప్పుకొచ్చింది. ఇతరుల జీవితాలపై సానుకూల ప్రభావం చూసే సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పింది. అందులో భాగంగానే గత ఏడాది 15 బ్రాండ్స్ కు తాను నో చెప్పినట్లు వెల్లడించింది. అయితే దీని వల్ల తాను కోట్లలో నష్టపోయినట్లు పేర్కొంది. నేను నా 20 ఏళ్లలో ఈ పరిశ్రమలోకి ప్రవేశించాను. అప్పుడు మన చేతిలో ఎన్ని ప్రాజెక్టులు ఉన్నాయి. ఎన్ని బ్రాండ్స్ ఆమోదించారు. ఎన్ని బ్రాండ్స్ వారి ఉత్పత్తులపై మీ ముఖాన్ని కోరుకుంటున్నారు అనేదానిపై విజయం ఆధారపడి ఉండేదని సమం తెలిపారు. కానీ నేడు నేను ఇంతకంటే తప్పుగా ఉండలేనని గ్రహించాను. నా ఎంపికలపై ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన సమయం వచ్చింది. అయితే సరైన మార్గాన్ని అనుసరించాలని నేను అనుకున్నాను. అర్థం లేని పనులు చేసినందుకు ఇప్పుడున్న సమంతకు, పాత సమంతకు క్షమాపణ చెప్పాలని నేను భావిస్తున్నాను. అందుకే నా యంగ్ ఫాలోవర్స్ కు 20లలోనే తాము అజేయులని అనుకోవద్దని విజ్ఞప్తి చేయాలనుకుంటున్నాను . అది కాదని నేను నేర్చుకున్నాను. ఆ ఎండార్స్ మెంట్స్ చాలా క్రితం జరిగాయి. నేను గత ఏడాది 15 బ్రాండ్స్ ను వదలుకున్నా. రూ. కోట్ల డబ్బులు కూడా వదులుకున్నా. ఇప్పుడు ఎండార్స్ మెంట్ వచ్చిన ప్రతిసారీ నేను దానిని ఆమోదించేందుకు అంగీకరించే ముందు ముగ్గురు వైద్యులతో ఆ బ్రాండ్స్ ను చెక్ చేస్తాని అని సమంత తెలిపారు. కాగా 2022లో సమంతకు మైయెసిటిస్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. ఇది ఆటో ఇమ్యూన్ డిజార్డర్. దీంతో కొన్నాళ్లపాటు పూర్తిగా విశ్రాంతి తీసుకున్నారు. ఆ తర్వాత విజయ్ దేవరకొండతో కలిసి కుషి మూవీలో నటించారు. అనంతరం వరుణ్ ధావన్ తో కలిసి సిటాడెల్ హన్నీ బన్నీలో కనిపించారు. ఇంటి బంగారం అనే ప్రాజెక్టుల షూటింగ్ లో బిజీగా ఉన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741